ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-10-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 251 పేజీలు : 10+4 వెల : 6.50


15 నుంచి కాంగ్రెస్ బస్సు యాత్ర 2లో

ఆరోగ్య కమిషనరేట్‌ను ముట్టడించిన ఆశావర్కర్లు 3లో

## దేశంలో కులగణనకు సిడబ్ల్యుసి ఏకగ్రీవ మద్దతు

-కాంగ్రెస్ అగ్రనేత రాహుల్



న్యూఢిల్లీలో సోమవారం జరిగిన సిడబ్ల్యుసి సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, యుపిఎ చైర్‌పర్సన్ సోనియా, రాహుల్ 5లో

# మోగిన నగారా

## తెలంగాణలో నవంబర్ 30న పోలింగ్



సోమవారం న్యూఢిల్లీలో మీడియాతో సిఇసి రాజీవ్‌కుమార్

మరో నాలుగు రాష్ట్రాల షెడ్యూలు విడుదల చేసిన సిఇసి రాజీవ్ కుమార్

ఛత్తీస్‌గఢ్‌లో రెండు దశలు, మిగిలిన నాలుగు రాష్ట్రాలలో ఒకే విడతలో పోలింగ్

ఐదు రాష్ట్రాల్లోను డిసెంబర్ 3న కౌంటింగ్

రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 3,17,17,389

**తెలంగాణలో ఎన్నికల షెడ్యూల్ వివరాలు**

| | |
|---|---|
| నోటిఫికేషన్ | నవంబర్ 3 |
| నామినేషన్లకు ఆఖరు | నవంబర్ 10 |
| నామినేషన్ల పరిశీలన | నవంబర్ 13 |
| ఉపసంహరణకు గడువు | నవంబర్ 15 |
| పోలింగ్ తేదీ | నవంబర్ 30 |
| ఓట్ల లెక్కింపు | డిసెంబర్ 3 |

**నాలుగు రాష్ట్రాల్లో పోలింగ్ షెడ్యూల్**

| | |
|---|---|
| మిజోరం | నవంబర్ 7 |
| మధ్యప్రదేశ్ | నవంబర్ 17 |
| ఛత్తీస్‌గఢ్ | నవంబర్ 7, 17 |
| రాజస్థాన్ | నవంబర్ 23 |
| ఓట్ల లెక్కింపు | డిసెంబరు 3 |

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్9:** 2024 సార్వత్రిక సమరానికి ముందు కీలకమైన ఐదు రాష్ట్రాల ఎన్నికలకు నగారా మోగింది. తెలంగాణతో పాటు రాజస్తాన్, మిజోరాం, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం సోమవారంనాడు ఢిల్లీలో షెడ్యూల్ ప్రకటించింది. మధ్య ప్రదేశ్,రాజస్తాన్,తెలంగాణ,మిజోరం రాష్ట్రాలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ వెల్లడించింది. రాజస్తాన్‌లో నవంబర్ 23న,మధ్యప్రదేశ్‌లో నవంబర్ 17న ఎన్నికలు జరగనున్నాయి. చత్తీస్‌గఢ్‌లో రెండు విడతల్లో పోలింగ్ జరపనున్నట్లు ఈసీ తెలిపింది. నవంబర్ 7,17వ తేదీల్లో ≫2

### 'కోడ్' కూసింది..

ఆగిపోయిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

నగదు లావాదేవీలు, మద్యం సరఫరాపై పూర్తి పర్యవేక్షణ

నిబంధనలు వివరించిన సిఇఒ వికాస్ రాజ్ 2లో





### హమాస్‌తో ఆఖరి యుద్ధానికి ఇజ్రాయెల్ రెడీ

రంగంలోకి లక్ష మంది సైనికులు.. గాజా కథ ముగిసినట్టేనా? 5లో

## 15న బిఆర్ఎస్ మేనిఫెస్టో

నవంబర్ 9న కెసిఆర్ నామినేషన్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్9:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం నగరా మోగించడంతో... అధికార బిఆర్ఎస్ పార్టీ వేగంగా వ్యూహాలు రచిస్తోంది. ఈ మేరకు తమ పార్టీ ప్రచార షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈనెల అక్టోబర్ 15వ తేదీన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులతో తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు భేటీ కానున్నారు. అదే రోజు బీఫామ్స్‌ను అభ్యర్థులకు అందజేయడంతో పాటు మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. అభ్యర్థులకు బిఫామ్‌లు అందజేసి నామినేషన్‌లు వేసే సమయంలో జాగ్రత్తలు, ఎన్నికల నియామవళి,ప్రచార వ్యూహాలను వివరించనున్నారు. మేనిఫెస్టోలో ఆసరా పింఛన్లు,రైతుబంధు సాయం పెంపు వంటి రైతు,మహిళ,బీసీ,మైనారిటీలు, యువతను అకర్షించేలా పలు హామీలు ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆ తర్వాత సుమారు వంద నియోజకవర్గాల్లో పర్యటించేలా ప్రణాళికను సిద్ధం చేసుకున్న కెసిఆర్ ఈనెల 15నే నియోజకవర్గాల్లో బహిరంగ సభలకు శ్రీకారం చుట్టనున్నారు. గత ఎన్నికల మాదిరిగానే హుస్నాబాద్ నుంచే ఈసారి ≫2

## అర్థశాస్త్రంలో క్లాడియా గోల్డిన్‌కు నోబెల్

**స్టాక్‌హోం, అక్టోబరు 9:** 2023 సంవత్సరానికిగాను ఆర్థిక శాస్త్రంలో అమెరికాకు చెందిన క్లాడియా గోల్డిన్‌కు నోబెల్ పురస్కారం లభించింది. మహిళల లేబర్ మార్కెట్ ఫలితాలపై విశేష కృషి చేసినందుకుగాను ఆమెకు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ ఈ బహుమతిని కేటాయించింది. క్లాడియా గోల్డిన్ అమెరికాకు చెందిన ప్రముఖ లేబర్ ఎకనమిస్ట్.హార్వర్డ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. మహిళా శ్రామికశక్తి, సంపాదనలో లింగ వ్యత్యాసం, ఆదాయ అసమానత, సాంకేతిక మార్పు, విద్య, వలసలతో సహా అనేక రకాల అంశాలపై ఆమె పరిశోధన చేశారు. 1990ల్లోనే హార్వర్డ్‌విశ్వవిద్యాలయంలో ఆర్థిక విభాగంలో పనిచేసిన ఏకైక మహిళ ≫2

## హైకోర్టులో చంద్రబాబుకు షాక్

మూడు కేసుల్లో పిటిషన్లు కొట్టివేత 7లో

ముందస్తు బెయిల్ అభ్యర్థనకు తిరస్కృతి

## కృష్ణా జలాలపై న్యాయపోరాటం చేద్దాం

కేంద్రం నోటిఫికేషన్‌ను వ్యతిరేకిద్దాం: ఏపి సిఎం జగన్



సోమవారం ఇరిగేషన్ శాఖ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష చేసిన ఎపి సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జలాలపై పునః సమీక్షను చేసేందుకు కేంద్రం ప్రభుత్వం కొన్ని విధి,విధానాలను మార్పుస్తూ జారీ చేసిన నోటిఫికేషన్ అంశంపై తీవ్రంగా స్పందించాలని ఏపీ ప్రభుత్వం అభిప్రాయపడుతుంది.ఈ క్రమంలో కేంద్రం నీటి జలాల కేటాయంపు అంశాలపై జారీ చేసిన మార్గదర్శకాల అభ్యంతరం తెలుపుతూ ప్రధాని నరేంద్రమోడీ,కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలకు మరో పర్యాయం లేఖ రాయాలని నిర్ణయించారు.కృష్ణానది జలాల పంపిణీపై రాష్ట్ర ప్రయోజానికి సంబంధించి ఏ మాత్రం రాజీ పడొద్దని అధికారులకు సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు.జలవనరుల శాఖ అధికారులతో తన మజిలీ కార్యాలయంలో సీఎం జగన్ సోమవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాలపై కేంద్రం తాజా విధివిధానాలు జారీ చేసిన దృష్ట్యా వీటిపై సమావేశంలో చర్చించారు.మంత్రి అంబటి రాంబాబు, జలవనరుల శాఖ ముఖ్య కార్యదరి శ శశిభూషణ్ కుమార్‌తో ఇతర ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.కృష్ణా జలాల పునః సమీష ద్వారా రాష్టానికి జరిగే నష్టంపై సీఎం జగన్ సమీక్షా సమావేశంలో అధికారులు వివరించారు.సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపైన సమగ్రంగా చర్చించారు.కృష్ణా జలాల పంపిణీపై గతంలో ఇచ్చిన కేటాయింపులపై సమగ్రంగా చర్చించారు. కెడబ్ల్యుడిటి-2 తీర్పు ద్వారా మిగులు జలాల కేటాయింపుల్లోను నష్టం జరుగుతోందని అధికారులు సీఎం జగన్ దృష్టికి తెచ్చారు. కేంద్రం ఇచ్చిన మార్గదర్శకాలతో రాష్టానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని చెప్పారు. కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్ రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టాన్ని ఉల్లంఘించేలా ఉందన్నారు.ఇప్పటికే సుప్రీం కోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉండగా,గెజిట్ విడుదల చేసారని వివరించారు.,అంతర్ రాష్ట్ర నదీ జలాల వివాదాల చట్టంలోని క్లాజ్-4ను సైతం ఉల్లంఘించి ఈ విధి విధానాలు జారీ చేసారన్నారు ట్రైబ్యునల్ కేటాయింపులు, పంపకాలను పునఃపరిశీలంచరాదని చట్టం చెబుతున్నా,, దానిరి విరుద ్ధంగా కేంద్రం విధివిధానాలను చేసిందని సీఎం జగన్ దృష్టికి తీసుకునివెళ్ళారు.అదే తెలంగాణా 214 టీఎంసీలు తరలిస్తున్నా, ఆ మేరకు ఏపీ వాటాలపై మౌనం వహించడంపైనా సమావేశంలో చర్చించారు.ఈ అంశంలో న్యాయపోరాటంతో పాటు కేంద్రంపై తీవ్ర వత్తిడి తేవాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

## సమగ్ర, సమతుల్య అభివృద్ధి సాధించాం

ఇతర రాష్ట్రాల కన్నా మెరుగ్గా సమీకృత భవనాలు

ఐటి ఎగుమతులు, వ్యవసాయ ఉత్పత్తుల వృద్ధిలో అగ్రస్థానం

సమీకృత జిల్లా కలెక్టరేట్, జిల్లా పోలీస్ భవనాలను ప్రారంభించిన మంత్రి కెటిఆర్



భూపాలపల్లిలో సోమవారం కొత్త కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించి కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి కెటిఆర్

**భూపాలపల్లి, అక్టోబర్09, ప్రభాతవార్త:** గత తొమ్మిదిన్నర ఏళ్లలో తెలంగాణ రాష్ట్రం సమగ్ర, సమీకృత, సమీలిత, సమతుల్య అభివృద్ధి సాధించిందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 59 కోట్ల 45 లక్షల వ్యయంతో నిర్మించిన సమీకృత జిల్లా అధికారుల సముదాయ భవనంను, జిల్లా పోలీస్ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా, స్థానిక ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డితో కలసి ప్రారంభించారు. సమీకృత జిల్లా అధికారుల సముదాయ భవనంను రిబ్బన్ కట్ చేసి కేటిఆర్ ప్రారంభించిన అనంతరం కలెక్టర్ చాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌ను చాంబర్‌లో కుర్చిలో కూర్చోబెట్టి సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కేటిఆర్ మాట్లాడుతూ జీవిత కాలం మొత్తం తెలంగాణ గురించి తపించిన మహానీయుడు ఆచార్య జయశంకర్ గారి పేరు మీద ఏర్పాటు చేయబడిన జిల్లా కలెక్టరేట్‌ను ప్రారంభించటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు ప్రకటించారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ కోసం తన జీవితం వెచ్చించారని, ఆయన చేసిన సేవలు శాశ్వతంగా నిలిచిపేయే విధంగా భూపాలపల్లి జిల్లాకు, వ్యవసాయ విశ్వవిద్యాలయంకు జయశంకర్ పేరు పెట్టామన్నారు. మన రాష్ట్రంలో ఇతర ప్రాంతాల ప్రజలు పర్యటించిన సమయంలో మన జిల్లా కలెక్టరేట్‌ను పరిశీలించి ఆశ్యర్యపోతున్నారని, ఇతర రాష్ట్రాల్లో ఉన్న సచివాలయాలు, డిజీపీ కార్యాలయాల కన్నా మెరుగ్గా మన జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనాలను, ఎస్పీ కార్యాలయాలను నిర్మించుకున్నామన్నారు. ప్రజలకు , ఉద్యోగులకు సౌకర్యవంతంగా అవసరమైన అన్ని రకాల వసతులతో కలెక్టరేట్ భవనం ఉందన్నారు. తెలంగాణ సాధించిన ప్రగతి గురించి చెప్పాలంటే దేశంలోనే రాష్ట్రాలు ఒక రంగంలో అభివృద్ధి సాధిస్తే, సీఎం కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో సమతుల్య అభివృద్ధి సాధించిందని, బౌగోళికంగా 11వ స్థానంలో, 12వ స్థానంలో ఉన్న తెలంగాణ దేశ ఆర్థిక వ్యవస్థకు వాటా చెల్లించటంలో నాలుగవ స్థానంలో ఉందన్నారు. 2014లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడే సమయంలో తలసరి ఆదాయంలో తెలంగాణ మొదటి పది స్థానంలో కూడా లేదని, ప్రస్తుతం మొదటి స్థానంలో నిలిచిందని వెల్లడించారు. ఐటీ ఎగుమతుల వృద్ధిరేటులో, వ్యవసాయా ఉత్పత్తుల వృద్ధి రేటులో తెలంగాణ అగ్రగామిగా ఎదిగిందని, నాడు 68 లక్షల మెట్రిక్ టన్నులు ఉన్న ధాన్యం ఉత్పత్తి నేడు 3.5 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి పెరిగిందని, 2.5 శాతం జనాబా ఉన్న తెలంగాణ రాష్ట్రం జాతీయ పంచాయతి అవార్డులలో 30 శాతంకు పైగా అవార్డులను గెలుస్తుందని, అదే సమయంలో పట్టణాలు సైతం గణనీయంగా అభివృద్ధి సాధించాయని మంత్రి కేటిఆర్ ప్రకటించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పండుగ వాతావరణంలో నూతన కలెక్టరేట్ భవనంను ప్రారంభించుకోవటం సంతోషకరంగా ఉందన్నారు. గతంలో జిల్లా హెడ్ క్వార్టర్‌కు చేరుకోవాలంటే నాలుగు నుండి ఐదు గంటల సమయం పట్టేదని, అవసరాల కోసం వరంగల్ వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని అన్నారు. నేడు ఎక్కడినుంచైనా 45 నిమిషాల నుండి గంట వ్యవదిలో చేరుకోవచ్చని, వైద్య కళాశాల ఏర్పాటు చేసి అన్ని రకాల వైద్య చికిత్సలు అందించటం జరుగుతుందన్నారు. సమీకృత కలెక్టరేట్ నిర్మాణం వలన ఒకే చోట 35 శాఖలకు పైగా అధికారులు పనిచేస్తారని పారదర్శకత పెరుగుతుందని, మరింత సేవలు పెరుగుతాయని అన్నారు. అనంతరం మంత్రి కేటిఆర్ 400 గదుల ఇండ్లు, సర్వాయి పాపన్న విగ్రహంను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, ఎంఎల్‌సి సిరికొండ మదుసూదనాచారి, శాసనమండలి డిప్యూటి స్పీకర్ బండ ప్రకాష్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, రాష్ట్ర దివ్యాంగుల సంస్థ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, గండ్ర జ్యోతి, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 37 ఎకరాల స్థలంలో రూ. 25 కోట్ల 90 లక్షలతో నిర్మించిన అధునాతన జిల్లా పోలీస్ కార్యాలయంను డీజీపీ అంజన్‌కుమార్‌తో కలసి మంత్రి కేటిఆర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, వరంగల్ సీపీ ఏవి రంగనాథ్, భూపాలపల్లి, ములుగు జిల్లాల ఎస్పీలు పుల్ల కరుణాకర్, గౌస్ అలం, జిల్లా అదనపు ఎస్పీ శ్రీనివాస్, భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు రాములు, రాంమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు పట్టిన పీడ నవంబర్ 30న విరగడ

అవినీతి సొమ్ముతో గెలుపొందాలని కెసిఆర్ కుట్ర

ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చడానికి బిజెపి కుట్ర

మీడియాతో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 6లో

## 'సుప్రీం'లో చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారంలో సీఐడీ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని ఏపీ శాసనసభలో విపక్షనేత నారా చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సోమవారం జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం విచారించింది.కేసు తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.నేటి విచారణలో చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు హరీష్ సాల్వే,అభిషేక్ మను సింఘ్వీ, సిద్దార్ధ లూథ్రా సుదీర్ఘవాదనలు వినిపించారు.17-ఏ ప్రకారం చంద్రబాబును గవర్నర్ అనుమతిలేకుండా అరెస్ట్ చేయకూడదని వాదించారు ఈ కేసులో మంగళవారం ఉదయం వాదనలు వినిపించేందుకు అనుమతిని ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం తరపున ముకుల్ రోహత్గీ కోరారు..దీంతో రోహత్గీ అభ్యర్ధనకు సుప్రీం కోర్టు అనుమతినిచ్చింది..ఇందుకు చంద్రబాబు న్యాయవాదులు అభ్యంతరం చెప్పగా కేసులో ఒక వైపు వాదనలతో ఏలా ఏకీభవిస్తామని ధర్మాసనం వ్యాఖ్యానించింది.
విచారణ నేడు కొనసాగాలని ధర్మాసనాన్ని అభ్యర్ధించారు,దాంతో ధర్మాసనం రెండో వైపు వాదనలు వినాలిగా,ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సమయాన్ని పరిగణనలోకి తీసుకుంటే 17-ఏ వర్తించదనే వాదనను పరిశీలించాలిగా ?,మీరు ఎందుకు 17-ఏ వివరించారు,ఇందులో ముఖ్య ఉద్దేశం చూడాలి కదా అని అభిప్రాయపడింది.చట్టం అనేది అవినీతి నిరోధానికి ఉండాలే తప్ప,అవినీతిని కాపాడేందుకు కాదు కదా? అవినీతి నిరోధించడంలో నష్టం జరుగకూడదనే బాధ్యతను మనం గుర్తించాలి కదా అని వ్యాఖ్యానించింది.ఈ రోజు ధర్మాసనం ఎదుట దాదాపు మూడుగంటల పాటు వాదప్రతివాదనలను నిందితుని పక్ష న్యాయవాదు,సీఐడీ పక్ష న్యాయవాదులు విన్పించారు.నేటికి కోర్డు వ్యవధి ముగుస్తుండటంతోను,సిఐడీ తరపు న్యాయవాదుల అభ్యర్దన మేరకు విచారణను రేపటికి వాయిదా వేసింది.

# ‘కోడ్’ కూసింది..

## ఆగిపోయిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

## నగదు లావాదేవీలు, మద్యం సరఫరాపై పూర్తి పర్యవేక్షణ

## నిబంధనలు వివరించిన సిఇఒ వికాస్ రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్9:** తెలంగాణతో పాటు మరో నాలుగు రాష్ట్రాలకు(రాజస్థాన్, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మిజోరం) కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. నవంబర్ 30న తెలంగాణలో ఒకే విడతలో ఎన్నికలు జరుగుతాయని సీఈసీ సోమవారం మధ్యాహ్నం ప్రకటించింది. డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో మధ్యాహ్నం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు ఆగిపోయాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే షెడ్యూల్ చేసుకున్న కార్యక్రమాలకు కూడా బ్రేక్ పడింది. సోమవారం ట్రైబల్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్, రాంజీగోండు స్మారక ట్రైబల్ మ్యూజియం శంకుస్థాపనకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అయితే ఎన్నికల కోడ్ రావడంతో ఆ కార్యక్రమాలు నిలిచిపోయాయి. కోడ్ నేపథ్యంలో ప్రభుత్వాల పరంగా ఎలాంటి అధికారిక ప్రకటనలు,జీవోలు జారీ చేసేందుకు వీలు ఉండదు. తెలంగాణలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) వికాస్ రాజ్ వెల్లడించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో మీడియా సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు కీలక విషయాలను వెల్లడించారు. ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్లలో రాజకీయ నాయకుల ఫోటోలు తొలగించాలని అధికారులకు సూచించారు. అక్టోబర్ 31 వరకు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. చిరునామా మార్పు దరఖాస్తులు సోమవారం నుంచి వాయిదా వేస్తున్నామన్నారు. ఓటరు గుర్తింపు కార్డుకు ప్రత్యామ్నాయంగా 12 కార్డులు వినియోగించుకోవచ్చునని తెలిపారు. ప్రత్యేక ఓటర్లకు ప్రత్యేక సౌకర్యాలు,రవాణా సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో బ్రెయిలీ బ్యాలెట్ పత్రాలు ఉంటాయి. అఫిడవిట్‌లో అన్ని కాలమ్స్‌ను అభ్యర్థులు కచ్చితంగా నింపాలని,లేదంటే తిరస్కరణకు గురవుతుందన్నారు. నమూనా, మహిళలు,యువత కోసం ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లకు అనుమతి లేదు. ఫిర్యాదుల కోసం 1950ను సంప్రదించాలని, సీ విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి అని తెలియజేశారు. బ్యాలెట్ పత్రాలపై గుర్తులతో పాటు అభ్యర్థుల ఫోటోలు కూడా ఉంటాయని వివరించారు. నగదు ఉంటే వాటికి సంబంధించిన పత్రాలు,వివరాలు ఉండాలని, సమస్యాత్మక,సున్నితమైన పోలింగ్ కేంద్రాల గుర్తింపు కసరత్తు జరుగుతోందన్నారు. నగదు లావాదేవీలు,మద్యం సరఫరాకు సంబంధించి పూర్తి పర్యవేక్షణ ఉంటుందని వికాస్‌రాజ్ వెల్లడించారు. అఫిడవిట్‌లో అభ్యర్థులు అన్ని కాలమ్స్‌లు కచ్చితంగా నింపాలని, వివరాలు తెలపకపోతే నామినేషన్ తిరస్కరణకు గురవుతుంతని స్పష్టం చేశారు.




సోమవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న సిఇసి రాజీవ్‌కుమార్. చిత్రంలో ఇతర ఇసి అధికారులు

# మోగిన నగారా

≫ పోలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొంది. మిజోరంలో నవంబర్ 7న... చివరగా నవంబర్ 30న తెలంగాణలో పోలింగ్ నిర్వహించనున్నారు. అన్ని రాష్ట్రాల ఎన్నికల కౌంటింగ్ డిసెంబర్ 3న జరగనుంది. కౌంటింగ్ పూర్తయిన వెంటనే అదే రోజు ఫలితాలు విడుదల చేయనున్నట్లు ఈసీ ప్రకటించింది. తెలంగాణలో మొత్తం 119 స్థానాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా... మధ్యప్రదేశ్‌లో 230,రాజస్తాన్‌లో 200,చత్తీస్‌గఢ్‌లో 90,మిజోరాంలో 40 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. షెడ్యూల్ విడుదలతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చింది. ఐదు రాష్ట్రాల్లో మొత్తం ఓటర్లు 16 కోట్లు, పురుష ఓటర్లు 8.2 కోట్లు, మహిళా ఓటర్లు 7.8 కోట్లు, తొలిసారి ఓటు వేసేవారు 60.2లక్షలు ఉన్నారు. మొత్తం పోలింగ్ స్టేషన్లు 1.77 లక్షలు ఏర్పాటు చేయనున్నారు. రాజస్తాన్‌లో అక్టోబర్ 30న నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల స్వీకరణకు తుది గడువు నవంబర్ 6న, నామినేషన్ల పరిశీలన నవంబర్ 7న, నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 9న ఉండనుంది. ఇక్కడ మొత్తం ఓటర్లు 5కోట్ల 25లక్షల మంది ఉన్నారు. మధ్యప్రదేశ్‌లో అక్టోబర్ 21న నోటిఫికేషన్ విడుదల కానుంది. ఇక్కడ మొత్తం ఓటర్లు ఐదు కోట్ల 60లక్షల మంది ఉన్నారు. చత్తీస్‌గఢ్‌లో అక్టోబర్ 13న తొలి విడత నోటిఫికేషన్, అక్టోబర్ 21న రెండో విడుత నోటిఫికేషన్ విడుదల కానుంది. ఇక్కడ మొత్తం ఓటర్లు 2 కోట్ల 30 లక్షల మంది ఉన్నారు. మిజోరంలో అక్టోబర్ 13న నోటిఫికేషన్ విడుదల కానుంది. మొత్తం ఓటర్లు 8లక్షల 52వేల మంది ఉన్నారు. ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాలలో నాలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు వచ్చే ఏడాది జనవరిలో గడువు ముగియనుంది. మిజోరం ప్రభుత్వానికి డిసెంబర్ 17 వరకు గడువు ఉంది. ఈ నేపథ్యంలో ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికలకు ఒకేసారి షెడ్యూల్ విడుదల చేసింది.

రాష్ట్రంలో మొత్తం 119 నియోజకవర్గాలు ఉండగా... అందులో 88 జనవర్,19 ఎస్సీ, 12 ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3.17,17,389 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో పురుషులు 1.58 కోట్లు,మహిళలు1.58 కోట్లు,వందేళ్లు దాటిన వారు 7,689 మంది,80 ఏళ్లు పైబడిన ఓటర్లు 4.43 లక్షల మంది,దివ్యాంగులు 5.06 లక్షలు తొలిసారి ఓటు హక్కు పొందిన వారు 8.11 లక్షల మంది ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 35,356 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు సీఈసీ రాజీవ్‌కుమార్ వెల్లడించారు. వెబ్ క్యాస్టింగ్ కేంద్రాలు 27,798,బ్యాలెట్ యూనిట్లు 72వేలు,57వేల కంట్రోల్ యూనిట్లు, 56వేల వీవీ ప్యాట్ యంత్రాలను అందుబాటులో ఉంచనున్నట్లు వివరించారు. 597 మహిళా పోలింగ్ కేంద్రాలు,644 మోడల్ పోలింగ్ కేంద్రాలు, 120 దివ్యాంగ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మొత్తం 148 చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

రాష్ట్రంలో స్త్రీ,పురుష ఓటర్లు దాదాపు సమానంగా ఉండటం శుభ పరిణామమని సీఈసీ రాజీవ్‌కుమార్ పేర్కొన్నారు. తెలంగాణలో తొలిసారిగా 80 ఏళ్లు దాటిన వృద్దులకు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. గడిచిన రెండేళ్లలో 22 లక్షలకు పైగా ఓట్లను తొలగించినట్లు తెలిపారు. వీటిని ఏకపక్షంగా తొలగించలేదని... ఫామ్ అందిన తర్వాతే తొలిగించినట్లు చెప్పారు. ఇదే సమయంలో యువ ఓటర్ల సంఖ్య 8 లక్షలు దాటడం ప్రశంసనీయమని రాజీవ్‌కుమార్ అన్నారు. 18-19 ఏళ్ల మధ్య ఉన్న యువ మహిళా ఓటర్ల సంఖ్య 3.45 లక్షలుగా ఉందని... రాష్ట్ర వ్యాప్తంగా 66 నియోజకవర్గాల్లో పురుషుల కంటే స్త్రీ కంటే ఓటర్లే ఎక్కువ సంఖ్యలో ఉన్నారని తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా,స్వేచ్ఛగా జరిపేందుకు చిత్తశుద్ధితో ఉన్నామన్నారు. మద్యం, డబ్బు పంపిణీ,కానుకల ప్రభావంపై స్పెషల్ రాడార్ ఉంటుందని రాజీవ్‌కుమార్ స్పష్టం చేశారు.

# వారం - వర్జ్యం

తేది : 10-10-2023, మంగళవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
ఏకాదశి మ.3.08, ఆశ్లేష ఉ.9.02,
వ.రా.7.14-9.02
దు.ఉ.8.21-9.09
2) రా.10.41-11.30
శుభసమయం - లేదు, హస్త కార్తె
రాహుకాలం - మ.3.00-4.30 వరకు

# వార్తాఫలం

**మేషం :** సంస్థను విస్తృత పరచడానికి మీరు తీసుకునే చర్యలు లాభిస్తాయి. ఇంటర్వ్యూలలో విజయాన్ని సాధిస్తారు.

**వృషభం :** వివాదాలలోకి మిమ్మల్ని లాగబడే యత్నాలు సాగుతాయి. ఆశించిన ఋణాలు మంజూరవుతాయి.

**మిథునం :** వృత్తి వ్యాపారాలలో నిష్కర్షగా వ్యవహరిస్తారు. టెండర్స్, ఎగుమతి ఆర్డర్లు అనుకూలిస్తాయి.

**కర్కాటకం :** ఆంతరంగిక చర్చలు జరిగేచోట కొత్త వారికి ప్రవేశం కల్పించకండి.

**సింహం :** వ్యాపారస్తులు మెలకువతో వ్యవహరించడం మంచిది. ఆర్థిక విషయాలలో జాగ్రత్తలు అవసరం.

**కన్య :** ఆశ్చర్యకరమైన సంఘటనలు చోటు చేసుకుంటాయి.వ్యాపారస్తులకు లాభాలు కలిసి వస్తాయి.

**తుల :** సంతాన విషయం పట్ల అధిక శ్రద్ధను కనబరుస్తారు. దైవ సందర్శనం చేసుకుంటారు.

**వృశ్చికం :** జాయింట్ ఖాతాలను ప్రారంభిస్తారు. జీవితభాగస్వామి సహకారాలను అందుకుంటారు.

**ధనుస్సు :** మీ అంచనాలు చాలా వరకు నిజమవుతాయి. మీ మంచితనమే మీకు శ్రీరామ రక్ష.

**మకరం :** పెట్టుబడులు వాయిదా వేయడం మంచిది. మంచిరోజులు వచ్చినట్లుగా తోస్తుంది.

**కుంభం :** మీరు చెప్పిన పనికి ఎదుటి వారి నుండి ప్రతిస్పందన బాగుంటుంది.

**మీనం :** పొదుపు పాటిస్తారు. సాంకేతిక విద్యను ఆధారంగా చేసే ఉద్యోగయత్నాలు అనుకూలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 15 నుంచి కాంగ్రెస్ బస్సుయాత్ర

## యాత్రికులుగా రాహుల్, ప్రియాంక, ఖర్గే

## అలంపూర్‌లో ప్రియాంక వాద్రా చే ప్రారంభం

**హైదరాబాద్, అక్టోబర్9,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో గెలిచేందుకు బస్సుయాత్రకు సిద్దమవుతుంది. బస్సు యాత్రలో కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్, ప్రియాంక వాద్రా, మల్లికార్జున ఖర్గే పాల్గొనే అవకాశాలు ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాలు చర్చించు కుంటున్నాయి. బస్సుయాత్ర అక్టోబర్ 15 నుంచి ప్రారంభం అవుతుంది. కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక కోసం ఢిల్లీలో స్క్రీనింగ్ కమిటీ మల్లాగుల్లాలు పడుతూనే మరోవైపు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి అనే విన్యాసాలు వేయడానికి వ్యూహ రచన చేస్తున్నారు. కాంగ్రెస్ అందులో భాగంగానే బస్సుయాత్ర చేపట్టాలని నిర్ణయించినది. బస్సుయాత్ర సుమారు తొమ్మిది నుంచి పది రోజల పాటు చేయడానికి రూట్ మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నారు.

ఒక్కొరోజు గరిష్టంగా ఆరు నియోజకవర్గాలను సందిర్శించాలనే లక్ష్యం పెట్టుకొన్నారు. మంగళవానం రాజకీయ వ్యవహారాలకమిటి రూట్ మ్యాప్ ఖరారుచేసే అవకాశం వుంది. అలంపూర్ నుంచి బస్సుయాత్ర ప్రారంభం చేస్తారు. బస్సుయాత్ర ప్రారంభమైన తొలిరెండు రోజులు అక్టోబర్ 15,16 ప్రియాంకవాద్రా పాల్గొంటారు. రాహుల్‌గాంధీ 18,19 తేదిల్లో బస్సుయాత్రికుడవుతాడు. 20,21న మల్లికార్జున ఖర్గే పాల్గొంటారు. మూడు రకాల బస్సుయాత్ర రూట్ మ్యాప్ ఇప్పటి వరకు ప్రతిపాదనలు చేశారు. ఈ మూడు రకాలలో ఏదీ ఎంపిక చేస్తారనేది మంగళవారం రాజకీయ వ్యవహారాల కమిటి మంగళవారం నాటి సమావేశం నిర్ణయిస్తుంది.

బస్సుయాత్రవివరాలు బయటకు రాకుండా పిసిసి జాగ్రత్తగా వ్యవహరిస్తున్నది. బస్సుయాత్ర వివరాలు బయటపడితే ఇబ్బంది వుంటదని గోప్యత పాటిస్తున్నారు. ఈ బస్సుయాత్రలో స్ట్రీట్ కార్నర్ సమావేశాలు నిర్వహిస్తారు. అవి ఎక్కడెక్కడ చేయాలో ముందుగానే కార్యచరణ ప్రణాళిక రూపొందించుకుంటున్నారు. జనసమీకరణ చేసే విషయంలో వ్యూహాలు కూడా చర్చించనున్నట్లు తెలిసింది. ప్రజల్లో పట్టు వుండే నాయకులకు నియోజకవర్గ బాధ్యతలు ఇస్తారు. జిల్లా అధ్యక్షులు కూడా మానిటరింగ్ చేయాల్సి వుంటుంది. ఓటర్లను ఆకట్టుకోవడం మరోవైపు రాష్ట్రప్రభుత్వ వైఫల్యం ప్రజలకు చేరవేయడం ఈ బస్సుయాత్ర ఉద్దేశ్యం.

```
SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:09/10/23

DAY - SINGAM SERIES  Dr No:208
1st Prize Rs.100000/- 348714
2nd Prize Rs.7000/- 69878
3rd Prize Rs.3500/-
07226 07561 10950 13966 23007
26559 30261 47030 49780 68887
4th Prize Rs.200/-
0825 1585 2433 2710 4022 5466 6088
6970 7981 9037
5th Prize Rs.100/-
0247 0629 2271 2573 4322 4572 6544
7268 8329 9449
6th Prize Rs.50/-
0008 1235 2306 4105 6006 7504 8934
0018 1362 2521 4181 6190 7632 9026
0034 1402 2529 4243 6604 7725 9416
0108 1476 2769 4415 6665 7882 9470
0270 1500 2771 4511 6700 8101 9544
0352 1525 2787 4519 6753 8133 9670
0359 1698 2795 4601 6779 8157 9716
0523 1791 2986 4716 6876 8163 9787
0623 1866 3167 4990 7112 8375 9796
0738 1961 3175 5041 7128 8540 9880
0785 2004 3246 5043 7237 8602
0812 2032 3570 5086 7321 8715
0826 2042 3652 5187 7359 8717
1080 2045 3851 5421 7375 8721
1191 2289 3862 5847 7398 8874

DAY - KUIL SERIES  Dr No:208
1st Prize Rs.100000/- 485206
2nd Prize Rs.7000/- 87500
3rd Prize Rs.3500/-
18249 29333 34056 36349 44214
51184 52999 79429 88766 97904
4th Prize Rs.200/-
0286 0402 1145 1312 2005 4720 5057
5856 7181 7735
5th Prize Rs.100/-
0641 3026 3442 3454 3460 3760 7514
7762 8817 9757
6th Prize Rs.50/-
0108 1754 3356 4652 6500 7487 8857
0309 1891 3375 4813 6584 7572 8988
0353 2212 3401 4843 6635 7740 9027
0557 2246 3446 4871 6704 7819 9479
0805 2278 3500 4888 6937 7865 9560
1051 2344 3531 4930 6970 7876 9573
1092 2744 3688 5008 7080 8198 9603
1094 2805 3748 5045 7127 8243 9858
1126 2889 3799 5185 7229 8326 9881
1134 3082 3837 5405 7308 8392 9895
1187 3133 3874 5658 7394 8406
1457 3180 3959 5853 7409 8471
1503 3200 3966 6242 7412 8476
1557 3267 4110 6260 7450 8601
1598 3319 4169 6493 7485 8706

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:09/10/23

DAY - ROSA SERIES  Dr No:208
1st Prize Rs.100000/- 132150
2nd Prize Rs.7000/- 79758
3rd Prize Rs.3500/-
03310 09734 19885 20048 21747
33086 41763 74406 87449 95209
4th Prize Rs.200/-
2996 3569 4141 5976 6640 8250 8654
8963 9880 9994
5th Prize Rs.100/-
0376 0460 4205 4611 4800 6139 6223
6321 8339 9630
6th Prize Rs.50/-
0012 1272 2761 4427 6271 7866 9268
0018 1287 2773 4442 6365 7923 9365
0020 1299 3154 4617 6418 7936 9443
0082 1311 3396 4645 6505 8177 9457
0247 1421 3537 4648 6584 8321 9508
0336 1641 3656 4676 6637 8334 9641
0431 1776 3716 4945 6964 8521 9705
0458 1889 3865 5456 6996 8669 9813
0485 1897 4015 5486 7026 8718 9926
0487 2003 4029 5508 7239 8799 9954
0664 2077 4128 5580 7450 8860
0680 2100 4156 5585 7513 8895
1074 2301 4193 6030 7559 8927
1092 2658 4218 6179 7603 9049
1257 2662 4332 6209 7682 9194

DAY - DEAR SERIES  Dr No:208
1st Prize Rs.100000/- 966372
2nd Prize Rs.7000/- 77053
3rd Prize Rs.3500/-
06145 16848 24974 29255 31814
38191 72282 75540 76309 97082
4th Prize Rs.200/-
0913 1007 1872 3729 5285 5368 6104
7865 8450 9512
5th Prize Rs.100/-
0403 1432 1823 3800 7376 8381 8781
9621 9689 9979
6th Prize Rs.50/-
0035 1939 3286 4480 6166 7670 9095
0110 1986 3464 4668 6263 7682 9163
0182 1998 3524 4710 6295 7778 9327
0246 2105 3701 4759 6493 7784 9335
0549 2144 3703 4795 6548 8031 9411
0661 2145 3799 5043 6626 8036 9417
0766 2313 3867 5248 6672 8284 9509
0840 2393 3968 5533 6968 8517 9568
0898 2407 4019 5739 7001 8528 9725
1403 2540 4166 5761 7049 8678 9974
1444 2603 4214 5787 7129 8693
1574 2642 4264 5805 7403 8793
1628 2703 4333 5882 7405 8915
1630 3009 4374 5975 7544 8941
1668 3128 4451 5979 7623 9046

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:09/10/23

DAY - THANGAM SERIES  Dr No:208
1st Prize Rs.100000/- 759438
2nd Prize Rs.7000/- 08527
3rd Prize Rs.3500/-
10917 12929 13906 21709 32627
60930 62760 70087 76446 86605
4th Prize Rs.200/-
0164 0266 0497 1230 2993 4039 6294
6563 7518 9777
5th Prize Rs.100/-
0036 0426 1932 4008 4354 4394 7073
7377 7701 7722
6th Prize Rs.50/-
0028 1767 3346 4722 6263 7058 8932
0375 1811 3392 4840 6310 7539 9051
0399 1901 3403 4845 6354 7564 9199
0408 2078 3642 4923 6407 7712 9229
0457 2379 3678 4996 6415 7763 9259
0652 2505 3832 5055 6553 7890 9620
0721 2583 3873 5187 6565 7984 9815
0767 2594 3932 5236 6580 8015 9817
0819 2642 3961 5301 6682 8272 9835
0908 2667 4207 5311 6694 8519 9982
1096 2753 4363 5328 6834 8536
1380 2905 4367 5547 6904 8548
1514 2952 4399 5826 6922 8561
1537 2978 4411 5995 6971 8597
1712 2989 4611 6110 7029 8912

DAY - VAIRAM SERIES  Dr No:67
1st Prize Rs.50000/- 479797
2nd Prize Rs.7000/- 76991
3rd Prize Rs.3500/-
06620 08769 22980 40237 40397
55704 60587 61165 74565 75764
4th Prize Rs.200/-
2802 3447 3531 4109 5099 6286 6462
6494 6579 7625
5th Prize Rs.100/-
0014 0110 0677 2076 2216 2689 6311
7843 8209 8695
6th Prize Rs.50/-
0045 1365 2862 4810 6191 7598 8902
0173 1398 3198 4838 6386 7635 8922
0318 1454 3262 4920 6449 7716 9025
0356 1510 3305 4971 6468 7718 9182
0400 1565 3348 5182 6563 7732 9583
0463 1667 3529 5258 6676 7752 9590
0606 1932 3664 5326 6804 7857 9718
0692 2093 4058 5511 7063 7862 9854
0837 2372 4340 5559 7118 7993 9884
0854 2438 4454 5631 7159 8042 9984
0905 2468 4599 5659 7162 8190
1013 2611 4635 5830 7197 8251
1055 2658 4655 5838 7329 8313
1104 2745 4657 5943 7399 8757
1305 2842 4700 6001 7487 8814

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:09/10/23

DAY - NALLANERAM SERIES  Dr No:208
1st Prize Rs.50000/- 963204
2nd Prize Rs.7000/- 52599
3rd Prize Rs.3500/-
23870 29633 37199 38428 53848
53896 89613 91313 96104 99303
4th Prize Rs.200/-
0133 0844 1798 2866 3837 5912 5919
9346 9550 9685
5th Prize Rs.100/-
1512 1772 2099 3764 4652 4894 5733
7088 9345 9839
6th Prize Rs.50/-
0034 1675 2807 4297 5915 7493 8570
0130 1734 2896 4342 5927 7507 8617
0279 2003 2905 4354 6050 7593 8729
0294 2024 3202 4370 6273 7699 8793
0383 2049 3291 4637 6277 7856 8870
0578 2094 3427 4742 6429 7919 9319
0911 2257 3432 4829 6609 8023 9433
1008 2318 3461 5011 6616 8035 9646
1088 2362 3823 5177 6633 8172 9736
1206 2521 3835 5279 6729 8175 9845
1230 2610 3839 5589 6841 8328
1305 2659 3841 5666 6955 8386
1370 2686 4105 5710 7136 8390
1552 2722 4194 5746 7156 8406
1611 2776 4229 5749 7301 8521

DAY - MANI SERIES  Dr No:67
1st Prize Rs.50000/- 187736
2nd Prize Rs.7000/- 67989
3rd Prize Rs.3500/-
02752 03386 21524 31679 36773
39191 56986 72353 75311 82936
4th Prize Rs.200/-
0686 1337 2175 2944 4880 6219 8416
8811 9312 9586
5th Prize Rs.100/-
1864 3537 4892 4987 6085 6319 6403
6665 6839 7669
6th Prize Rs.50/-
0153 1564 3175 4355 5925 7376 8714
0320 1721 3242 4391 5967 7384 8837
0381 1729 3293 4463 6448 7415 8892
0485 1851 3321 4588 6547 7464 9160
0488 1856 3352 4600 6674 7493 9201
0602 1888 3544 4941 6747 7533 9421
0930 1905 3615 5135 6857 7778 9536
0959 2216 3654 5323 6927 7837 9656
0971 2516 3684 5354 6959 7864 9918
0988 2585 3731 5542 7005 7930 9955
1110 2702 3751 5561 7040 7936
1215 2834 3794 5700 7124 8173
1266 2949 3795 5764 7276 8259
1277 3145 3803 5814 7280 8309
1366 3163 3863 5842 7355 8706

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:09/10/23


DAY - KUMARAN SERIES  Dr No:208
1st Prize Rs.50000/- 638544
2nd Prize Rs.7000/- 35300
3rd Prize Rs.3500/-
01237 04563 12483 19126 22977
67593 74021 82588 90991 93670
4th Prize Rs.200/-
0443 1575 1783 3263 4358 7202 7970
8956 9457 9521
5th Prize Rs.100/-
2471 2857 4444 5134 5154 5590 5981
6877 7101 8833
6th Prize Rs.50/-
0053 2360 3139 4476 6212 7495 8959
0144 2382 3210 4557 6230 7510 8973
0167 2562 3226 4819 6243 7560 9159
0188 2631 3517 4834 6265 7568 9264
0402 2642 3555 5114 6330 7586 9281
0587 2644 3724 5395 6611 7598 9398
0772 2727 3734 5442 6663 7671 9435
0907 2767 3884 5521 6688 7872 9584
0959 2841 3937 5603 6715 7974 9836
1560 2842 3948 5682 6716 8280 9924
1860 2921 4027 5721 6931 8287
2036 2988 4066 5835 6935 8372
2273 3009 4248 5859 7216 8678
2301 3047 4376 5880 7300 8820
2345 3091 4449 6069 7355 8936

DAY - VISHNU SERIES  Dr No:208
1st Prize Rs.50000/- 347105
2nd Prize Rs.7000/- 75901
3rd Prize Rs.3500/-
16839 31278 34648 35778 37213
37583 58406 62903 79942 97910
4th Prize Rs.200/-
0584 1145 1206 1583 1902 3296 4884
5756 8921 9821
5th Prize Rs.100/-
0825 2219 2652 4781 5819 6565 7048
7336 9096 9749
6th Prize Rs.50/-
0029 1623 3670 5731 7277 8498 9285
0078 1678 3744 5736 7346 8573 9302
0120 1965 3897 5755 7547 8627 9357
0177 2233 4147 5783 7588 8670 9360
0192 2530 4155 5925 7889 8696 9486
0199 2606 4182 6002 7891 8736 9642
0342 2675 4356 6191 7896 8763 9713
0357 2812 4517 6416 8031 8810 9720
0528 2908 5331 6633 8189 8837 9777
0632 2963 5369 6958 8259 8874 9826
0648 3249 5373 7038 8268 9055
0743 3550 5380 7043 8390 9064
1238 3630 5514 7079 8410 9111
1317 3633 5519 7161 8447 9187
1529 3668 5665 7250 8470 9227

SWARNALAXMI LION  PEARL MONDAY
DrawDate on:09/10/23

DAY - SWARNALAXMI SERIES  Dr No:208
1st Prize Rs.50000/- 436792
2nd Prize Rs.7000/- 25517
3rd Prize Rs.3500/-
14587 36248 47266 47409 58387
58578 58744 82882 93334 93560
4th Prize Rs.200/-
0169 1020 2029 3391 5355 5424 5924
6390 7569 9342
5th Prize Rs.100/-
0154 0711 0725 1988 2143 6366 8339
9258 9514 9823
6th Prize Rs.50/-
0211 0966 3201 4444 5312 7020 8614
0249 1502 3208 4458 5506 7074 8665
0287 1503 3260 4463 5616 7075 8832
0488 1586 3351 4502 5737 7308 8963
0646 1703 3400 4562 5996 7406 8974
0662 1755 3504 4623 6020 7542 8999
0718 1813 3551 4625 6085 7580 9408
0741 2137 3599 4656 6207 7638 9635
0806 2209 3640 4731 6377 7747 9653
0843 2323 3878 4749 6403 7750 9939
0908 2374 4002 4757 6494 7890
0917 2408 4045 4834 6531 8211
0940 2499 4123 5143 6590 8243
0953 2759 4391 5202 6690 8320
0965 2979 4396 5310 6874 8356

DAY - LION SERIES  Dr No:67
1st Prize Rs.50000/- 135985
2nd Prize Rs.7000/- 92525
3rd Prize Rs.3500/-
13269 13477 24641 35532 46254
46773 57585 68389 79253 81475
4th Prize Rs.200/-
1200 2274 2602 4781 5322 6698 6729
7581 9629 9703
5th Prize Rs.100/-
3940 4904 5347 5374 7133 7948 8457
8672 8762 9638
6th Prize Rs.50/-
0033 1516 3178 5072 6456 8234 9071
0109 1623 3179 5129 6538 8280 9136
0183 1651 3180 5147 6581 8306 9227
0465 1707 3209 5176 6747 8358 9287
0501 1709 3257 5301 6784 8414 9383
0595 1723 3313 5448 6859 8426 9407
0645 1756 3415 5752 6897 8428 9510
0780 2122 3666 5822 6983 8557 9590
0830 2403 4058 5864 7481 8635 9761
0881 2417 4113 5957 7564 8708 9886
0946 2436 4530 5986 7711 8756
1225 2445 4669 6051 7797 8819
1277 2826 4751 6065 7807 8841
1404 2880 4955 6098 8046 8860
1499 3156 5043 6442 8137 8921
```



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో సమావేశమైన టాంజానియా ప్రెసిడెంట్ సామియా సుల్హు హాసన్

# రానున్నది నిశ్శబ్ద విప్లవం

## ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాం

### తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

### ప్రజలు కోరుకునే మార్పు.. బిజెపి ద్వారానే సాధ్యం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి జెండా ఎగురవేస్తామని రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌తో కలిసి మాట్లాడారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రాంతానికి చెందిన ఢిల్లీ వసంత్, కొత్తగూడెం జిల్లా ఇల్లందు ప్రాంతానికి చెందిన కొందరు నేతలు కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హనుమ ఫలమే, బిజెపి విజయఫలమే అని కిషన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ విడుదల చేయాడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. తాము ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామన్నారు.

తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడానికి అన్ని శక్తిసామర్థ్యాలను వినియోగిస్తామన్నారు. ప్రజల విశ్వాసాన్ని చూరగొంటామన్నారు. బిజెపి జెండా ఎగురవేస్తామన్నారు. ప్రజలు కోరుకునే మార్పు బిజెపి ద్వారానే సాధ్యం అన్నారు. కెసిఆర్ అవినీతి ప్రభుత్వం పోవాలని, తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. మోడి నాయకత్వం పట్ల ప్రజల్లో ఎన్నో ఆశలు ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 30,40 రోజులుమేమంతా కష్టపడి పనిచేస్తామన్నారు. 2,3వ స్థానం కోసం బిఆర్ఎస్, కాంగ్రెస్ పోటీ పడాలన్నారు. తెలంగాణలో నిశ్శబ్ద విప్లవం వస్తుందన్నారు.. ఉద్యమకారుల ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీ గౌరవించలేదన్నారు. డబ్బు, మద్యం ప్రభావం లేకుండా, అధికార దుర్వినియోగం లేకుండా నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

అవినీతి, కుటుంబ పాలన నుంచి విముక్తి చేసి ప్రజాపాలన, సకల జనుల తెలంగాణ రావాల్సిన అవసరం ఉందని, అది బిజెపితో సాధ్యం అన్నారు. మంగళవారం అమిత్ షా తెలంగాణాకు వస్తున్నారని, ఆ తరువాత సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్‌లో మేధావులు, విద్యావంతులను ఉద్దేశించి మాట్లాడుతారని, బుధవారం మేడారంలో దన్యవాద సభ పెట్టబోతున్నామన్నారు. బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ కెసిఆర్ చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఎన్నికల కోడ్ వచ్చిందని కొత్త పథకాలు ఇవ్వడానిక వీలు లేదన్నారు. తీసుకున్న దరఖాస్తులు అన్ని బుట్టదాఖలు అయ్యాయని అన్నారు. ఎమ్మెల్యే పదవిని కెసిఆర్ అంగట్లో సరుకుగా చేశారన్నారు. తెలంగాణ త్యాగవీరుల త్యాగాలకు గౌరవం దక్కాలంటే బిజెపి రావాలన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత గొప్పగా దేశానికి ఆదర్శంగా ఉంటానని చెప్పిన ముఖ్యమంత్రి కెసిఆర్ ఇప్పుడు మద్యం ఎన్నికల ఖర్చులో మాత్రం తెలంగాణాను మొదటి వరుసలో నిలిపాడన్నారు. ప్రజలకు మంచి చేయాలని నిజంగా కలలు కనే నాయకులకు అవకాశం లేకుండా డబ్బుతో గెలుస్తున్నారన్నారు. బిఆర్ఎసన పార్టీ తెలంగాణ ప్రజలను వంచిస్తుందన్నారు. వచ్చే ఎఇన్నకలలో బిజెపిని గెలిపించాలన్నారు. గొప్ప తెలంగాణాను బిజెపి మాత్రమే నిర్మించగలదన్నారు.

# అర్థశాస్త్రంలో క్లాడియా గోల్డిన్‌కు నోబెల్

≫ క్లాడియా గోల్డిన్. మహిళా ఆర్థిక శక్తిపై ఆమె తీవ్రమైన పరిశోధన చేశారు.

నోబెల్ బహుమతుల విజేతలను ప్రకటించే క్రమంలో ఇప్పటికే వైద్య, భౌతిక రంగాల్లోని అవార్డు గ్రహీతలను ప్రకటించిన కమిటీ బుధవారం రసాయన శాస్త్రం, గురువారం సాహిత్యం, శుక్రవారం నోబెల్ శాంతి రంగాల్లో బహుమతుల విజేతలను ప్రకటించింది. చివరగా ఈ నెల 9న ఆర్థికశాస్త్రంలో విజేతను ప్రకటించింది జ్యూరీ. నోబెల్ విజేతలకు డిసెంబరు 10న బహుమతులను ప్రదానం చేస్తారు. గత యేడాది నోబెల్ గ్రహీతలకు 10 మిలియన్ల స్వీడిష్ క్రోనర్లు అందజేశారు. ఈసారి ఆ బహుమతిని మరింత పెంచుతూ 11 మిలియన్ల క్రోనర్లు ఇవ్వనున్నారు.

# 15న బిఆర్ఎస్ మేనిఫెస్టో

≫ కూడా ఎన్నికల ప్రచారం ప్రారంభించేలా ప్రణాళిక చేశారు. తెలంగాణ భవన్‌లో సమావేశం ముగియగానే హైదరాబాద్ నుంచి నేరుగా హుస్నాబాద్‌కు బయలుదేరి సాయంత్రం 4 గంటలకు బహిరంగ సభలో పాల్గొంటారు. ఆలా వరుసగా నాలుగు రోజుల పాటు జిల్లాల్లో... నియోజకవర్గాల్లో పర్యటించ నున్నారు. ఈ మేరకు అక్టోబర్ 15,16,17,18 తేదీల్లో ఆయన టూర్ ఖరారైంది.

హుస్నాబాద్ తర్వాత మరుసటి రోజు అక్టోబర్ 16న జనగామ,భువనగిరి నియోజకవర్గాల కేంద్రాల్లో, 17న సిద్దిపేట,సిరిసిల్ల నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే బహిరంగ సభల్లో,అక్టోబర్ 18వ తేదీన మధ్యాహ్నం జడ్చర్లలో.. అదే రోజు సాయంత్రం 4 గంటలకు మేడ్చల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభల్లో కెసిఆర్ పాల్గొంటారు.

ఇక... నవంబర్ 9వ తేదీన గజ్వేల్, కామారెడ్డిలో ఆయన నామినేషన్ దాఖలు చేయనున్నారు. నవంబర్ 9న తన సెంటిమెంట్ ప్రకారం ఉదయం సిద్దిపేట నియోజకవర్గంలోని కోనాయపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం గజ్వేల్‌లో నామినేషన్ వేస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం కామారెడ్డికి వెళ్లి మరో నామినేషన్ వేస్తారు. ఆపై అక్కడి బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తారు.

# అసెంబ్లీ ఎన్నికల బందోబస్తుకు పోలీసులు సన్నద్ధం

**అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద సిసి కెమెరాల ఏర్పాటు**

**ఆయా జిల్లాలు, కమిషనరేట్లకు; డిజి కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం**

**ఎక్కడ ఏంజరిగినా క్షణాల్లో పసిగట్టి చర్యలు తీసుకునే**

**అవకాశం.. హైదరాబాద్‌లో గతంలోనే తొలిసారిగా అమలు**

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీకి వచ్చే నవంబర్ 30న జరగనున్న ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లకు పోలీసు శాఖ సన్నద్ధ మవుతోంది. దేశంలోనే తొలిసారిగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం, వీటిని ఆయా జిల్లాలు, కమిషనరేట్లలోని కంట్రోల్ రూంలకు అను సంధానించడం ఒక ఎత్తయితే అక్కడి వ్యవస్థలను హైదరాబాద్‌లోని డిజి కంట్రోల్ రూంకు నేరుగా అనుసంధానం చేయడం మరోఎత్తు. వాస్తవానికి 2018 అసెంబ్లీ ముందస్తు ఎన్నికల వేళలోనే ఈ ఏర్పాట్లు మొదలయ్యాయని చెప్పాలి. అయితే అప్పట్లో చాలావరకు ఈ ఏర్పాట్లు పూర్తికాలేదు. ఈసారి వీటిని పూర్తిస్థాయిలో పటిష్టంగా అమలు చేసేందుకు పోలీసు శాఖ సమాయత్తమవుతోంది. 2011లో హైదరాబాద్‌లో బల్దియా ఎన్నికల సమయంలో పశ్చిమ మండల పరిధిలో కొన్ని ప్రాంతాలలో ప్రయోగాత్మకంగా అమలుచేసి ఫలితాలు సాధించిన ఈ హైటెక్ భద్రత ఆ తరువాత 2018 అసెంబ్లీ ఎన్నికల్లో చాలావరకు అమలవగా ఈసారి పూర్తిస్థాయిలో అమలుకానుంది. ఈ వ్యవస్థ వల్ల ఎక్కడ ఏంజరిగినా హైదరాబాద్ నుంచి పసిగట్టి తగిన చర్యలు తీసుకునేందుకు అవకాశం వుంటుందని అధికారులు భావిస్తున్నారు.

ఎన్నికలంటే ఆషామాషీ వ్యవహారం కాదన్న సంగతి అందరికి తెలిసిందే. అందునా అసెంబ్లీ ఎన్నికలంటే మరింత కష్టసాధ్యమైన వ్యవహారమన్నది కూడా విదితమే. ఈ ఎన్నికల నిర్వహణ సర్కారీ విభాగాలకు ముఖ్యంగా శాంతి భద్రతలు పర్యవేక్షించే పోలీసు విభాగానికి కత్తిమీద సాములా వుంటోందనేది బహిరంగ రహస్యమే. ఎ న్నికల సమయంలో అల్లర్లు, గొడవలు, పార్టీల నాయకుల మధ్య బాహాబాహీలు కూడా వుంటాయి. వీటివల్ల సామాన్య జనం ఎన్నో ఇక్కట్లు పడడం, దీనివల్ల పోలింగ్ శాతం తగినంత లేక పోవడంతో పాటు కొన్నిసార్లు ప్రజా జీవనంపై ప్రభావం కూడా చూపడం ఎప్పటి నుంచో జరుగుతోంది. అయితే అల్లర్లు, గొడవలు, ఘర్షణలను ని లువరించేందుకు పోలీసులు చాలా సార్లు బలప్రయోగం చేసిన ఉదంతాలు కూడా వున్నాయి. వీటన్నింటిని నివారించేందుకు పోలీసు శాఖ ముందస్తు కసరత్తులు చేబట్టి నా అనేకానేక కారణాల వల్ల పూర్తిస్థాయిలో ఆశించిన ఫలితాలు సాధించలేక పోయింది. వీటి నివారణకు తొలిసారిగా 2011 బల్దియా ఎన్నికల సమయంలో హైదరా బాద్‌లోని పశ్చిమ మండల పరిధిలో గల సున్నిత, అతి సున్నితమైన కొన్ని ప్రాంతాలలో పోలీసు శాఖ పెద్ద సంఖ్యలో సిసి కెమెరాలు ఏరా ్పటు చేసి వాటిని పోలీసు కంట్రోల్ రూంకు అనుసంధానం చేసింది.

ఈ ప్రాంతాలలో అమర్చిన కెమెరాల వల్ల ఆయా ప్రాంతాలలో జరిగిన పోలింగ్‌తో పాటు అక్కడ జరిగిన అన్ని ఘటనలు పో లీసు కంట్రోల్ రూంలోని అధికారులు నేరుగా తెలుసుకునేందుకు వీలు కలిగింది. దీనివల్ల ఆయా ప్రాంతాలలో కొన్ని అవాంఛనీయ ఘటనలను పోలీసులు ముందుగానే నివారించ గలిగారు. సిసి కెమెరాలు వున్న ప్రాంతాలలో పోలీసుల నిఘా వున్నా కంట్రోల్ రూంలోని అధికారుల నిరంతర పర్యవేక్షణ వల్ల అల్లరిమూకల కదలికలను ముందుగానే పసిగట్టేందుకు వీలు కలిగింది. దీనివల్ల ఆయా ప్రాంతాలలో ఎలాంటి గొడవలు లేకుండా ఎన్నికలు సాఫీగా జరిగాయి. 2011 బల్దియా ఎన్నికల వేళ హైదరాబాద్‌లో వందల సంఖ్యలో మాత్రమే సిసి కెమెరాలు వుండేవి. ఆ తరువాత 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన సమయంలో తొలిసారిగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల నాటికి హైదరాబాద్‌లో వేల సంఖ్యలో సిసి కెమెరాలు ఏర్పాటయ్యాయి. ఆ సమయంలో మరికొన్ని ప్రాంతాలకు హైటెక్ భద్రతను విస్తరించారు. ము ఖ్యంగా పాతబస్తీలో ఈ వ్యవస్థ వల్ల పోలీసు శాఖకు చాలా వరకు మేలు జరిగిందని చెప్పాలి. ఇక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పోలీసు విభాగం ఇదివరకెన్నడూ లేనంతగా బలోపేతం అవడంతో పాటు దేశంలోని ఏ పోలీసు శాఖకు లేనంత సాధన సంపత్తిని సొంతం చేసుకుంది. ఇందులో మొదటగా చెప్పాల్సింది లక్షల సంఖ్యలో వున్న సిసి కెమెరాలు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పుడు ప్రభుత్వ, ప్రైవేటు విభాగాల ఆధ్వర్యంలో 30 లక్షల వరకు సిసి కెమెరాలు వున్నాయంటే వీటికి లభిస్తున్న ప్రాధా ్యత ను ఊహించుకోవచ్చు. ఇదే సమయంలో నిత్యం కొన్ని వందల సిసి కెమెరాలు ఎక్కడో ఒకచోట ఏర్పాటవుతూనే వున్నాయి.

ఇక పోలీసు శాఖ ఆధ్వ ర్యంలో అన్ని ముఖ్యమైన కూడళ్లు, కీలక ప్రాంతాలు, ప్రాముఖ్యం వున్న ప్రభుత్వ, ప్రైవేటు విభాగాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు వీటిని నేరుగా ఆయా పోలీసు స్టేషన్లలో ఏర్పాటు చేసిన వ్యవస్థలకు అనుసంధానం చేసింది. అక్కడి నుంచి జిల్లా పోలీసు, కమిషనరేట్లలోని కంట్రోల్ రూంలకు అనుసంధానం చేశారు. ఈ వ్యవస్థలను ని రంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా కొందరు సిబ్బందిని 24 గంటలు పనిచేసేలా నియమించారు. జిల్లా పోలీసు, కమిషనరేట్లలోని పోలీసు కంట్రోల్ రూంలలో వున్న వ్యవస్థలను హైదరా బాద్‌లోని డిజి కంట్రోల్ రూంకు అనుసంధానించారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా వున్న లక్షలాది సిసి కెమెరాలను డిజి కంట్రోల్ రూంతో పాటు బ ంజారాహిల్స్‌లో కొత్తగా ఏర్పాటైన కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేయడం దేశంలో ఇదే తొలిసారిగా చెప్పాలి. ఈ వ్యవస్థ వల్ల ఇప్పటికే చాలావరకు నేరాలు తగ్గుముఖం పట్టాయి. ఇందులో చైన్‌స్నాచింగ్‌లు, దారిదోపిడీలు, తాళాలు వేసిన ఇళ్లకు కన్నాలు వేయడం వంటివి ముఖ్యమైనవిగా చెప్పాలి. ఇప్పుడు ఇవే వ్యవస్థలను వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు వాడుకునేందుకు పోలీసు శాఖ సన్నాహాలు చేయ సాగింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికలు హోరాహోరీగా సాగే వీలుండడంతో ఈ సందర్భంగా చాలా చోట్ల గొడవలకు కూడా ఆస్కారం వుండే అవకాశాలున్నాయి. దీనివల్ల చాలా చోట్ల శాంతి భద్రతలకు విఘాగం ఏర్పడే వీలుందని నిఘా వర్గాలు ముందుగానే హెచ్చరించాయి. వీటిని నివారించేందుకు అధునాతన భద్రతా వ్యవస్థను వాడుకునేందుకు పోలీసు



హైదరాబాద్‌లోని అబిడ్స్‌లో మీడియాతో మాట్లాడుతున్న సెంట్రల్ జోన్ డిసిపి వెంకటేశ్వర్లునాయక్ తదితరులు

శాఖ సమాయత్త మవుతోంది. ఈ వ్యవస్థ వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ముందుగానే ఏ ర్పాట్లను అంచనా వేసేందుకు వీలుండడం ముఖ్యాంశం. ఇదే సమయంలో పోలింగ్‌కు వారం పది రోజుల ముందుగానే అన్ని ప్రాంతాలలో ఇతరులు ఎవరైనా వస్తు న్నారా...? అనే అంశాన్ని గమనించేందుకు అవకాశముండడం మరో అంశం. హైదరాబాద్ విషయం పక్కన పెడితే ఇతర ప్రాంతాలలో అపరిచితులను గుర్తించడం పెద్ద కష్టమైన పనేంకాదనేది అందరికి తెలిసిందే. ఎన్నికల వేళ అన్నిచోట్ల స్థానికులు మినహాయించి ఇతరులు ఎవరైనా కనిపిస్తే వారిపై ముందుగానే చర్యలు తీసుకు నేందుకు ఈ వ్యవస్థ వల్ల వీలు కలుగుతుందని పోలీసు శాఖ భావిస్తోంది. దీని వల్ల పోలింగ్ కేంద్రాల వద్ద జరిగే అన్ని ఘటనలు పోలీసు అధికారులు ఎప్పటి కప్పుడు తెలుసు కునేందుకు వీలుండడంతో పాటు ఎక్కడైనా ఏమైనా జరిగినా, జరిగే అవకాశాలున్నాయని అనిపించినా వెంటనే తగినచర్యలకు ఆదేశించే వీలుం టుంది. అవసరం అ నుకుంటే నిమిషాల వ్యవధిలో అదనపు బలగాలను తరలిం చేందుకు ఆస్కారం వుంటుంది. ఇదే సమయంలో అవాంఛనీయ ఘటనలు ఏమైనా జరిగితే సంబంధిత వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకునేందుకు అవకాశం వుంటుంది.



కోఠి ఉమెన్స్ కళాశాల చౌరస్తా వద్ద ఆశా వర్కర్ల మెరుపు ధర్నా

## ఆరోగ్య శాఖ కమిషనరేట్‌ను ముట్టడించిన ఆశా వర్కర్లు

**వేతనం రూ. 18 వేలకు పెంచాలని డిమాండ్**

**హైదరాబాద్ (గోషామహల్), అక్టోబరు 9, ప్రభాతవార్త:** ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చలో హైదరాబాద్ కార్యక్రమం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ రాష్ట్ర కమిటీ ఆద్వర్యంలో సోమవారం 33జిల్లాల నుంచి ఆశ వర్కర్లు వేలాదిమంది తరలివచ్చారు. దీంతో కోఠి ఉమెన్స్ కళాశాల చౌరస్తా వద్ద చేరుకుని రోడ్డుపై బైఠాయించడంతో ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయాయి. దీంతో చాదర్‌ఘాట్‌నుంచి కోఠి బ్యాంకు స్ట్రీట్ వరకు ట్రాఫిక్ స్తంభించి పోయింది. వేలాదిగా ఆశ వర్కర్లు భైఠాయింయడంతో పోలీసులు సైతం చేతులెత్తేశారు. ఈ ధర్నాలో రాష్ట్ర విజయలక్ష్మి మాట్లాడుతూ ఆశ వర్కర్లకు 18వేల రూపాయల వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్, ప్రమాద భీమా, రిటైర్మెంట్ తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 15రోజులు గడిచినప్పటికి ప్రభుత్వం నేటికి ఆశాల సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. ఆశావర ్కర్లతో ప్రభుత్వం చర్చలు జరుపాలని కోరారు. రాష్ట్రంలో గిరిజన ప్రాంతంలో గత 32ఏండ్ల నుండి మైదాన ప్రాంతంలో గత 18ఎండ్లనుండి పని చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 28వేల ఆశా వర్కర్లు పని చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్‌లు పొందామన్నారు. రిజిస్టర్స్ రాయడం, సర్వేలుచేయడం, ఆన్లైన్‌పని చేయడం, బిపి, షుగర్, థైరాయిడ్ తదితర అన్నిరకాల జబ్బులను గుర్తిస్తున్నారన్నారు. ఎప్పటి కప్పుడు ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. వీటితోపాటు గర్భిణి, బాలింతలు, చిన్నపిల్లలకు ఆతర ప్రజలకు సేవలందిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్యసంస్ద హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశా వర్కర్లు అవార్డును కూడా ప్రకటించిందన్నారు. త్వరలోనే నివేధిక ప్రభుత్వానికి అందచేస్తామని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ శ్రీనివాస్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, ప్రధాన కార్యదర్శి నీలాదేవి, కోశాధికారి పి.గంగామణి, సిటి నాయకులు వెంకటేష్, మీనా, 33 జిల్లాల నుంచి వచ్చిన వేలాది మంది ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణకు అమిత్‌షా రాక

**ఆదిలాబాద్ బహిరంగసభలో ప్రసంగం**

**సాయంత్రం హైదరాబాద్‌లో బిజెపి కీలక నేతలతో సమావేశం**

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మంగళవారం తెలంగాణాకు వస్తున్నారు. ఈ మేరకు అధికారిక షెడ్యూల్ ఖరారు అయింది. ఆదిలాబాద్‌లోని డైట్ కళాశాల మైదానంలో జరగనున్న బహిరంగ సభలో పాల్గొంటున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్‌లో సైతం సభ నిర్వహించాలని ముందస్తుగా భావించింది. కానీ ఈ సభ రద్దయింది. దీనికి బదులు సిఖ్ విలేజ్ ఇంపీరియల్ గార్డెన్‌లో జరిగే మేధావుల సదస్సులో అమిత్‌షా పాల్గొననున్నారు. ఈ ఆ తరువాత సాయంత్రం 7.30గంటలకు బిజెపి ముఖ్యనేతలతో ఐటిసి కాకతీయలో సమావేశం కానున్నారు. మధ్యాహ్నం 1.45కు బేగంపేట విమానశ్రయానికి చేరుకుంటారు. 2.35 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో ఆదిలాబాద్‌కు చేరుకుంటారు. 3-4 గంటల మధ్య ఆదిలాబాద్ సభలో పాల్గొంటారు. 4.15లకు ఆదిలాబాద్ నుంచి బేగంపేట విమానశ్రయానికి చేరుకుంటారు. సాయంత్రం 5.05 గంటలకు బేగంపేటకు విమానశ్రయానికి చేరుకుంటారు. 5.20 గంటల నుంచి 6గంటల వరకు ఐటిసి కాకతీయలో సమావేశం. 6 గంటలకు ఇంపీరియల్ గార్డెన్‌కు చేరుకుంటారు. 6.20 గంటల నుంచి 7.20గంటల వరకు ఇంపీరియల్ గార్డెన్‌లో సమావేశం. రాత్రి 7.40 గంటలకు సమయానికి ఐటిసి కాకతీయలో బిజెపి ముఖ్యనేతలతో భేటీ. 9.40గంటలకు బేగంపేట విమానశ్రయం నుంచి ఢిల్లీకి వెళ్లనున్నారు.

## తనిఖీల్లో రెండుచోట్ల కారులో నగదు స్వాధీనం

**శంకర్‌పల్లి, అక్టోబరు 9, ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో రెండు చోట్ల జరిగిన పోలీసుల వాహన తనిఖీల్లో పెద్ద ఎత్తున నగదు దొరికింది. ఆ మొత్తం స్వాధీనం చేసుకుని ఐటి శాఖకు పోలీసులు అప్పగించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. డిటెక్టివ్ ఎస్ఐ సత్యనారాయణ తన సిబ్బందితో బిడిఎల్ చెక్ పోస్టు వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా ఒక కారును ఆపి తనిఖీ చేశారు. ఆ కారులో రూ.9,38,730 నగదు దొరికింది. ఈ నగదుకు సంబంధించిన సరైన ఆధారాలు చూపించకపోవడంతో ఆ మొత్తాన్ని సీజ్ చేసి ఐటి శాఖకు అప్పగించారు. కాగా ఎస్ఐ సంతోష్ ఆధ్వర్యంలో గాయత్రి హాస్పిటల్ శంకర్‌పల్లి వద్ద వాహన తనిఖీ చేయగా ఒక కారును తనిఖీ చేశారు. ఆ తనిఖీలో రూ.71,50,000 నగదు లభించింది. ఆ నగదుకు సంబంధించిన ఆధారాలు చూపకపోవడంతో ఆ నగదును స్వాధీనం చేసుకుని ఐటి అధికారులకు అందజేశారు.

## ఫిలింనగర్ పోలీసుస్టేషన్ పరిధిలో భారీగా నగదు స్వాధీనం

**హైదరాబాద్ (ఫిల్మ్‌నగర్), అక్టోబరు 9, ప్రభాతవార్త:** ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా భారీగా నగదు తరలిస్తున్న వాహనం పట్టుబడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని షేక్‌పేట్ నారాయణమ్మ ఇంజనీరింగ్ కాలేజ్ సమీపంలో సోమవారం సాయంత్రం ఎస్సైలు వినోద్, రాఘవేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో బీసీ బృందం వాహనాలను తనిఖీ చేస్తున్నారు. తనిఖీల్లో భాగంగా హుందాయి క్రెటా బి.నెం. టిఎస్ 07 జెఈ 8136 వాహనాన్ని తనిఖీ చేస్తుండగా వాహనంలో 30లక్షలు నగదు లభించింది. సదరు నగదును స్వాధీనం చేసుకొని డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్రంలో నాలుగు రైళ్లు పొడిగింపు

**● సికింద్రాబాద్‌లో ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** తెలంగాణలో నడిచే నాలుగు రైళ్లను ద.మ. రైల్వే పొడిగించింది. మూడు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఒక ప్యాసింజర్ రైలును పొడిగిస్తున్నట్లు ద.మ.రైల్వే పొడిగించింది. ఈ రైళ్ల పొడిగింపు సోమవారం నుంచి అమలులోకి వచ్చింది. ఈ రైళ్లను సికిందరాబాద్ స్టేషన్‌లో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రారంభించారు. కాగా, ప్రస్తుతం జైపూర్ నుంచి కాచిగూడ వరకు నడుస్తున్న జైపూర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఏపీలోని కర్నూలు వరకు పొడిగించారు. ఈ రైలు తెలంగాణలోని గద్వాల, మహబూబ్‌నగర్, షాద్‌నగర్‌లోనూ ఆగనుంది. హైదరాబాద్ హడప్సర్ ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును భువనగిరి, జనగామ మీదుగా కాజీపేట వరకు పొడిగించారు. హెచ్ఎస్ నాందేడ్, తాండూరు, పర్భణీ ఎక్స్‌ప్రెస్ రైలును సేడం, యాద్గిర్ మీదుగా రాయచూరు వరకు పొడిగించారు. కరీంనగర్ నిజామాబాద్ మధ్య నడిచే కరీంనగర్ ప్యాసింజర్ రైలును బోధన్ వరకు పొడిగించారు. ఈ రైళ్ల పొడిగింపులు సోమవారం నుంచి అమలులోకి రాగా, ఆదివారం నుంచే పొడిగించిన రైలు సర్వీసుల ముందస్తు రిజర్వేషన్ బుకింగ్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ కొత్తగా పొడిగించిన రైళ్ల ద్వారా తెలంగాణలోని కొత్త ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీ పెరుగుతుందన్నారు. ప్రధానమంత్రి మోడీ తెలంగాణలో రైల్వే కనెక్టివిటీ పొడిగింపుపై దృష్టి సారించారనీ ఇందులో భాగంగా ఇటీవలే సిద్దిపేటలో రైల్వే స్టేషన్ ప్రారంభంతోపాటు నూతనంగా రైలును సైతం ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రధాని నేతృత్వంలో రైల్వే శాఖ మంత్రి దేశవ్యాప్తంగా పలు మార్గాలలో కొత్త రైళ్లను ప్రారంభించడంతో పాటు ప్రయాణికులకు అన్నిరకాల సౌకర్యాలకు కల్పించడంపై దృష్టి సారించారని వివరించారు.



సోమవారం సికిందరాబాద్ స్టేషన్‌లో పచ్చజెండా ఊపి రైళ్లను ప్రారంభించిన కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి తదితరులు

## మాజీ సిఎం చంద్రబాబుపై ఎపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు

**20 వేలకుపైగా అభిమానులు చేసిన సంతకాలు రేపు సుప్రీంకోర్టుకు సమర్పణ**

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 9, ప్రభాతవార్త:** టిడిపి అధినేత, ఎపి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఎపి ప్రభుత్వం చట్ట విరుద్ధంగా అరెస్టు చేసి రాజకీయ కక్ష సాధించడానికి రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తు న్నదని ఎపి టుమారో సంస్థ ఆరోపించింది. చంద్రబాబుకు 'న్యాయం అల స్యం అయితే న్యాయం తిరస్కరించినట్లే' అనే సూత్రానికి బలి అవుతున్నారని, నిర్దోషి అయిన 73 సంవత్సరాలు బాబును జైల్లో నిర్బంధించి ప్రాథమిక హక్కులను ప్రభుత్వం కాలరాస్తున్నదని ఆ సంస్థ తెలిపింది. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ సంస్థ కార్యదర్శి హేమ, సభ్యులు శ్రీదేవి, విజయలక్ష్మి, కవిత తదితరులు మాట్లా డుతూ చంద్రబాబు ఏలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని, ఆధారాలు లేవని, ప్రపంచంలోని 47దేశాల్లోని 20 వేలమంది అభిమానులు సుప్రీంకోర్టుకు సంతకాల ద్వారా విజ్ఞప్తి చేశారని చెప్పారు. ఈ సంతకాలను పత్రులను ఈ నెల 11న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సమర్పిస్తామని వారు తెలిపారు. చంద్రబాబు ఒక విజనరీ, 14 సంవ్సరాలు సిఎంగా పనిచేసి రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి విశేషమైన కృషి చేసి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ఆయన్ని ప్రభుత్వం తన శక్తి యుక్తులను ఉపయోగించి వెంటాడి వేటాడుతుంటే, న్యాయ వ్యవస్థ బాబుకు అండగా నిలుస్తుందా? అని న్యాయస్థానా లపై సామాన్యుడు ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక నిర్దోషిని మన రాజ్యాంగం వ్యవస్థలు రక్షిస్తామన్న నమ్మకం ఈ కేసుని గమనిస్తున్న ప్రజలకు కలుగలేదన్నారు. చివరికి దేశంలోని అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు కూడా ఈ కేసుకు ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఇవ్వడానికి నిరాకరించిందని, సుప్రీంకోర్టు వాయిదాల మీద వాయిదా వేసిందన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న శ్రీదేవి

## డిఎస్‌సి పరీక్షలను వాయిదా వేయాలి

**రాష్ట్ర డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం**

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఉన్నందున .. నవంబర్ 20 నుంచి ప్రారంభించనున్న డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ(డీఎస్‌సీ) పరీక్షలను వాయిదా వేయాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం డిమాండ్ చేసింది. నవంబర్ 30న పోలింగ్ ఉన్నందున హైదరాబాద్‌తోపాటు ఇతర నగరాల్లో ఉండి పరీక్షలకు సిద్ధమవుతున్న వారు తమ ఊర్లకు వెళ్లి ఓటు చేయడానికి ఒకటి, రెండు రోజుల ముందుగానే ఊర్లకు వెళతారు.. అలాగ నవంబర్ 30న పోలింగ్ ఉన్నందున డీఎస్‌సీ పరీక్షలను నెల రోజుల పాటు వాయిదా వేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రాంమోహన్‌రెడ్డి విద్యా శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. దాంతోపాటు పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి గడువును కూడా వారం రోజుల పాటు పొడిగించాలని కోరారు. ఎన్నికలు జరుగుతున్నందున డీఎస్‌సీ పరీక్షలను నెల రోజులపాటు వాయిదా వేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం

**మేనిఫెస్టో చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేస్తామని మంథని ఎమ్మెల్యే మేనిఫెస్టో చైర్మన్ శ్రీధర్‌బాబు ప్రకటించారు. సోమవారం గాంధీ భవన్‌లో దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో మేనిఫెస్టో రూపకల్పన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యోగల సంక్షేమం పై చర్చలు జరిపారు. తెలంగాణలో అధికారంలోకి రాగానే గత ఐదేళ్ళక్రితం ప్రకటించిన పిఆర్‌సి కంటే ఎక్కువ ఫిట్‌మెంట్ ఇస్తామని ఆయన తెలిపారు. కేంద్రప్రభుత్వం తరహాలో వారంకు ఐదు పనిదినాలు వుండేలా డిజైన్ చేస్తామని వివరించారు. ఈ సమావేశంలో గృహాలలో పనిచేసే అసంఘటిత రంగం కార్మికలు సమస్యలు, వీధుల్లో చెత్తను శుభ్రంచేసే రాగ్పికర్స్, ట్రాన్స్‌జెండర్స్, గిగ్‌వర్కర్ టూర్‌అండ్ ట్రావెల్ డైవర్స్ యూనియన్ స్ట్రీట్ వెండర్స్, రిటైర్డు స్కూల్ ఎంప్లాయిస్ సమావేశంలో పాల్గొని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టాల్సిన అంశాలపై చర్చించారు. సభ్యులఉ జానక్ ప్రసాద్, రవళిరెడ్డి, మాజీ ఎంఎల్‌ప పి.శశిధర్‌రెడ్డి, ప్రొఫేసర్ జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## పత్తి అమ్మాలంటే బయోమెట్రిక్ తప్పనిసరి

**మారిన కాటన్ కార్పొరేషన్ నిబంధనలు**

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** ఇక నుండి రైతులు తాము పండించిన పత్తిని అమ్ముకోవాలంటే బయోమెట్రిక్‌ను తప్పనిసరి వినియోగించాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్తగా కొన్ని నిబంధనలు తీసుకొచ్చింది. ఆధార్ బయోమెట్రిక్ నిర్ధారణ అయిన తర్వాత మాత్రమే రైతుల నుండి పత్తి కొనుగోలు చేయాలని కాటన్ కార్పొరేషన్ నిర్ణయం తీసుకుంది. బయోమెట్రిక్ ప్రక్రియలో భాగంగా తొలుత రైతల వేలిముద్రలను నిర్ధారణ చేస్తారు. ఒక వేళ వేలి ముద్రల ద్వారా నిర్ధారణ కాకపోయినట్లయితే ఐరీస్ స్కానింగ్ చేయనుంది. వేలి ముద్రలు, ఐరీష్ విధానం ద్వారా కూడా ఆధార్ ధృవీకరణ కాకపోయినట్లయితే ఓటీపీ, క్యూఆర్ కోడ్ స్కాన్ చేపడతారు. ఆధార్ కార్డ్ బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తియితేనే రైతుల నుండి మద్దతు ధరకు క్వింటాలుకు 7,020 రూపాయల చొప్పున పత్తిని కొనుగోలు చేస్తారు. ఆధార్ కార్డు లేనివారు ఆధార్ నమోదు గుర్తింపు పత్రంతో పాటు, పాన్ కార్డు, ఓటర్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్ బుక్ వంటి గుర్తింపు పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. తదుపరి పత్తి కొనుగోలు చేసిన తర్వాత ఆధార్ కార్డు లింక్ అయి, చెల్లుబాటులో ఉన్న బ్యాంక్ ఖాతాలోకి మాత్రమే సంబంధిత నగదు జమ అవుతుంది.

## ఓటర్ల కోసం సిద్ధం చేసిన రైస్‌కుక్కర్లు స్వాధీనం



గోపన్‌పల్లిలో పోలీసులు స్వాధీనం చేసుకున్న రైస్‌కుక్కర్ల డంప్

**కాంగ్రెస్ నేత రఘునాథ్‌యాదవ్‌విగా గుర్తింపు**

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 9, ప్రభాతవార్త:** ఎన్నికల కోడ్ వెలువడడమే తరువాయి, ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నాయకులు సిద్ధం చేసుకుంటున్న సామాగ్రి మీద పోలీసులు నిఘా పెట్టారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు సిద్దంగా ఉంచిన రైస్ కుక్కర్లను గచ్చిబౌలి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గచ్చిబౌలి పరిధిలోని గోపన్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు రఘునాథ్‌యాదవ్ ఓటర్లకు పంచేందుకు సిద్ధం చేసుకున్న రైస్ కుక్కర్లను పోలీసులు స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులను అదుపుతోకి తీసుకున్నారు.

గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపన్‌పల్లిలో గల ఓ ఇంట్లో భారీ ఎత్తున రైస్ కుక్కర్లను ఓటర్లకు పంచేందుకు నిల్వఉంచినట్లు సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు సోమవారం అకస్మిక దాడులు నిర్వహించారు.

మాదాపూర్ ఎసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి ఇన్స్‌పెక్టర్ జేమ్స్‌బాబు సిబ్బందితో కలిసి గోపన్‌పల్లిలోని ఇంట్లో దాడులు చేసి అక్కడ నిల్వ ఉంచిన 87 రైస్ కుక్కర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ రైస్ కుక్కర్లను శేరిలింగంపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మారబోయిన రఘునాథ్‌యాదవ్ ఓటర్లను పంచేందుకు గోపన్‌పల్లికి పంపించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు రైస్ కుక్కర్లను నిల్వ ఉంచిన గోపన్‌పల్లికి చెందిన రాములు నాయక్, నర్సింహాలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ విషయమై ఏసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన ద ృష్ట్యా ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. రైస్ కుక్కర్ల పంపిణీలో ఉన్న అందరిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గురుకుల బోర్డు పరీక్షలు రాసిన అభ్యర్థులు

**సొసైటీ ప్రిఫరెన్స్ ఇవ్వడానికి 16 వరకు గడువు**

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వివిధ గురుకులాల్లోని బోధన, బోధనేతర పోస్టుల భర్తీ కోసం తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఆన్‌లైన్‌లో పరీక్షలను నిర్వహించిన సంగతి తెలిసిందే. వివిధ గురుకులాల్లో పోస్టుల భర్తీ కోసం పరీక్షలను రాసిన అభ్యర్థులు తమకు ఏ గురుకులం కావాలో తెలియజేస్తూ ఇచ్చే ప్రిఫరెన్స్‌ను ఇవ్వడానికి ఈ నెల 16 వరకు అవకాశం కల్పించినట్టు గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డు కన్వీనర్ డాక్టర్ మల్లయ్య బట్టు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాల్లోని బోధన, బోధనేతర సిబ్బంది భర్తీ కోసం పరీక్షలను నిర్వహించారు. వాటిలో ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (టీజీటీ) ఫిజికల్ డైరక్టర్స్ ఇన్ స్కూల్స్, డ్రాయింగ్ టీచర్స్, ఆర్ట్ టీచర్స్, క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్స్, క్రాఫ్ట్ టీచర్స్, మ్యూజిక్ టీచర్స్ పోస్టులకు అభ్యర్థులు పరీక్షలను రాశారు.

వార్త

మనలోని సహజశక్తులే మన అనారోగ్యానికి నిజమైన ఔషధాలు.
-హిప్పోక్రేట్స్

# ఆకస్మిక ఆందోళనలతో ఇక్కట్లు!

ఎందరో నాయకులు మహానుభావులు ఆత్మబలిదానంతో త్యాగాలతో నిర్విరామకృషితో సాధించి పెట్టిన సమ్మె, రాస్తారోకో, ధర్నా లాంటి నిరసన కార్యక్రమాలు జరిపే హక్కు సామాన్యుల జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నది. ఒక నియమనిబంధనంటూ లేకుండా ఎవరికివారు, ఎక్కడ పడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు ఈ కార్యక్రమాలు చేపడుతుండడంతో సాధారణ ప్రజలు అల్లాడిపోతున్నారు. అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యల పరిష్కారం కోసం ముందుగా ప్రకటించి సమ్మెలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించడంలో ఎంతో అర్థం ఉంది. చర్చల ద్వారా తమ సమస్యలు పరిష్కారం కానప్పుడు సమ్మె మార్గాన్ని ఎంచుకోవడంలో తప్పులేకపోవచ్చు. కానీ చెప్పాపెట్టకుండా ఇలాంటి కార్యక్రమాలు ఆకస్మికంగా చేపడితే సాధారణ ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురవుతున్నారో పట్టించుకోవడం లేదు. ఈ సంస్కృతి గతంలో నగరాల్లోనే ఉండేది. ఇప్పుడు గ్రామాలకు కూడా పాకిపోయింది. చివరకు తమ గ్రామాల్లో వీధిలైట్లు వెలగడం లేదని, మురికి కాల్వలు పరిశుభ్రం చేయడం లేదనో రోడ్లపైకి వచ్చేస్తున్నారు. గంటలతరబడి రహదారులపై ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. ఇందువల్ల ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు పట్టించుకోవడం లేదు. అత్యవసరంగా ఆస్పత్రులకు వెళ్లేవారు సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు టిక్కెట్లు ఎంతో ముందుగా బుక్ చేసుకొని సకాలంలో రైల్వేస్టేషన్‌కు చేరుకోవాలని తపన పడుతున్నవారు, విమానప్రయాణికులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యాలయాలకు వెళ్లే విద్యార్థులు, ఇలా ఒక్కరేమిటి దేశవ్యాప్తంగా చూస్తే రాస్తారోకోలో ఇరుక్కుంటున్న లక్షలాది మంది ప్రయాణికులు పడే మానసిక ఒత్తిడి వర్ణనాతీతం. గతంలో కేరళ హైకోర్టు కూడా ఈ ఆకస్మిక ఆందోళన పట్ల అభ్యంతరం వ్యక్తం చేసింది. పాలకవర్గాలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినప్పుడు ఇలాంటి సంఘటనలు జరుగుతుంటాయి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది గూర్చి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లితే చర్యలు తీసుకుంటారన్న నమ్మకం ఉంటే బాధితులు అలా వ్యవహరించరు. ప్రభుత్వంపై ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి ఒత్తిడి తీసుకువస్తే తప్ప తమ సమస్యలకు పరిష్కారం దొరకదనే భయాందోళనలే వారిని ఈ ఆందోళన కార్యక్రమంలోకి దింపుతున్నాయి. అసలు ఈ సమ్మెలు, నిరసన కార్యక్రమాల ఆవిర్భావానికి ఎంతో సుదీర్ఘచరిత్ర ఉంది. రాజులు, సంస్థానాలు, పెత్తందారులు, దోపిడీలకు గురవుతూ కట్టుబానిసలుగా జీవనం సాగిస్తున్న రోజుల్లో 1853లో ఆంగ్లేయులు భారత్‌లో రైలుమార్గాన్ని వేయడంతో పరిశ్రమలు, వ్యాపార సంస్థలు ఆరంభమై వాటితోపాటు కార్మికవర్గం పుట్టింది. 1857లో విద్యుత్‌తోపాటు పారిశ్రామికీకరణ కార్మికవర్గం కూడా ఊపిరి అందుకుంది. అప్పట్లో కార్మికుల ప్రయోజనాలను ఉద్దేశించిన చట్టాలు ఏమీ లేవు. యజమాని చెప్పిందే వేదం. పదహారు నుంచి పద్దెనిమిది గంటల వరకు పని చేయాల్సిందే. 1858లో వర్క్‌మెన్ బ్రీచ్ ఆఫ్‌యాక్ట్, 1881లో ఫ్యాక్టరీ చట్టాలు అమలులోకి వచ్చాయి. ఇది భారతదేశానికి సంబంధించినంతవరకు తొలి కార్మికచట్టం. దీంతో కార్మికులకు కొంత స్వేచ్ఛ లభించినా ఆశించిన మేరకు పరిస్థితులు మెరుగుపడలేదు. చట్టపరంగా సంఘాలు ఏర్పాటు చేసుకునే అవకాశాలు లేకపోయినా లోకమాన్య బాలగంగాధర్ తిలక్‌కు బ్రిటిష్ పాలకులు ప్రవాస శిక్ష విధించడంతో ముంబయిలో కార్మికలోకం సంఘటితమై నిరసన తెలిపింది. సంఘటిత నిరసన సమ్మె అలా భారత్‌లో ప్రారంభమైంది. ఆ తర్వాత ధరలు విపరీతంగా పెరిగినా, జీతాలు పెంచకపోవడంతో 1919లో మొదటిసారి వేతనాల కోసం సమ్మె ప్రారంభమైంది. 1926లో కొత్త కార్మిక చట్టానికి రూపకల్పన చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇదే చట్టం పారిశ్రామిక వివాదాల చట్టంగా రూపాంతరం చెందింది. ఇలా ఎందరో మహానుభావులు త్యాగాల ఫలితంగా సమ్మె, ఇతర నిరసన కార్యక్రమాలు చేపట్టే హక్కులు లభించాయి. కానీ ఆనాటి సమ్మెలకు కానీ, నిరసనలకు కానీ ధర్నా లాంటి కార్యక్రమాలకు ప్రజామద్దతు ఎంతో ఉండేది. కానీ రాను రాను పరిస్థితులు మారుతున్నాయి. ఈ హక్కును కొందరు నిర్వీర్యపరుస్తున్నారేమోననిపిస్తున్నది. నలుగురు కూడి సొంత సమస్యల కోసం రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తున్నారు. గత యేడాది జనవరిలో ఊహించని విధంగా ఏకంగా దేశప్రధాని నరేంద్రమోడీ ఈ ఆకస్మిక రాస్తారోకోలో ఇరుక్కుపోయారు. బహుశా భారతదేశ చరిత్రలోనే ఏ ప్రధానికి అలాంటి అనుభవం ఎదురుకాలేదనే చెప్పొచ్చు. పంజాబ్ రాష్ట్రంలో ఫిరోజ్‌పూర్ ప్రాంతంలోని హుస్సేనీవాలాకి ప్రధాని వెళ్లి అక్కడ ర్యాలీలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించాల్సి ఉంది. వాతావరణం అనుకూలించకపోవడంతో రోడ్డు మార్గంలో బయలుదేరిన ప్రధాని వాహన శ్రేణికి ఆకస్మాతుగా ఒక వంతెన వద్ద కొందరు రైతులు దిగ్బంధం చేశారు. ఇరవై నిమిషాలు రోడ్డుపైనే వేచి ఉన్న ప్రధాని చివరకు కార్యక్రమాన్ని రద్దుచేసుకొని తిరిగి ఢిల్లీ వెళ్లిపోవాల్సి వచ్చింది. ప్రధానమంత్రికిఇలాంటి సంఘటన జరిగిందంటే మామూలు జనం పరిస్థితి ఏమిటి? సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో ఎలాంటి తప్పులేదు. కానీ అందుకో పద్ధతి ఉండాలి. దానిని ఆచరించాలి. అంతేకానీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తాననడం సమంజసం కాదు. ప్రజలనుఇబ్బంది పెట్టడం ఏ రకంగా చూసినా న్యాయం కాదు. పేద, మధ్యతరగతి ప్రజల్లోనే కాదు అందరిలోనూ ఈ ఆకస్మిక రాస్తారోకోల పట్ల అసహనం పెరుగుతున్నది. రాజకీయ పార్టీలు, నేతలతోసహా అందరూ ఆలోచించాల్సిన సమయమిది.

అసహ్యకర విషయాలను అద్భుతరీతిలో వివరించగలగడమే రాజనీతి శాస్త్రం.



ఐజక్ గోల్డ్‌బర్గ్

విజయ సాధనతో మృతి చెందిన రాజకీయ నాయకుడే రాజనీతిజ్ఞుడు.



థామస్ బి.రీడ్

## ప్రజావాక్కు



### దొడ్డిదారిలో రిజిస్ట్రేషన్ల పరంపర

ఈ మధ్యకాలంలో ఏదైనా ఉమ్మడి స్థిరాస్తి విషయంలోనో లేదా సొంత స్థలాల విషయంలోనే దొడ్డిదారిన ఒకరికి తెలియకుండా మరొకరి ఆస్తిని రిజిస్టర్ చేయించుకోవడం అనేది ఒక సర్వసాధారణ విషయంగా మారిపోవడం అత్యంత బాధాకరమైన విషయం. రిజిస్ట్రేషన్ ఆఫీసులో ఒకరి మించి మరొకరు అన్నట్లుగా లాభాలకు రుచి మరిగిన కొంతమంది కాసులకు కక్కుతిపడి చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తూ నలుగురికి చెందాల్సిన ఉమ్మడి ఆస్తులను ఏదోఒకరి పేరిటమాత్రమే రిజిస్ట్రేషన్ చేస్తూ మిగతా అందరి జీవితాలతో ఆటలాడుకోవడంఅనేది ఈ మధ్య కాలంలో అక్కడక్కడ ఆడపదడప కొన్నికేసులలో మనకళ్ల ముందు బయటపడుతూనే ఉన్నాయనే మాట సత్యదూరం కాదు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పోలీసు యంత్రాంగం రిజిస్ట్రేషన్ ఆఫీసులలో ఎల్లవేళలా ప్రత్యేక నిఘా ఉంచి సొంత ఉమ్మడి ఆస్తుల రిజిస్ట్రేషన్ విషయంలో ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వకుండా ఒరిజినల్‌గా ఆస్తులు ఉన్న ప్రజలు ఎలాంటి మోసాల, దగాల బారినపడకుండా చూడాల్సిన గురుతర బాధ్యత ఎంతైనా ఉంది.

-బుగ్గన మధుసూధన రెడ్డి, నంద్యాలజిల్లా

### చట్టాల్లో మార్పు తేవాలి

అవినీతి ఆరోపణలతో జైలుకెళ్లిన నేరస్తులకి బెయిల్ ఇవ్వకూడదు. ఇస్తే వారు సాక్షులను బెదిరించడం, డబ్బులను బాగా ఖర్చుపెట్టి తీర్పుని తమకుఅనుకూలంగా వచ్చేలా చేసుకోవడం, ప్రభుత్వాధినేతలఅండదండలతో కేసులనుంచి పూర్తిగా విముక్తి పొందడం వంటి పనులు చేయవచ్చు. అందుకని ఇలాంటి వారికి బెయిల్ ఇవ్వడం కాకుండా వారు ఏ నేరం చేయలేదని రుజువయ్యాక ఒకేసారి జైలు నుంచి విడుదల చేయాలి. కానీ మన చట్టాల్లో ఇలా చేయడానికి వీలు లేదు. నేరం చేసిన వారు బెయిల్ పొంది బయట స్వేచ్ఛగా తిరగొచ్చు. పార్టీ పెట్టుకోవచ్చు. చట్టసభలకు ఎన్నిక కావచ్చు.

-మిథునం, హైదరాబాద్

### మానవ అక్రమ రవాణాను అరికట్టండి

మానవ అక్రమ రవాణా ముఠాలు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పేట్రేగిపోతున్నాయి. సాధారణంగా వెట్టిచాకిరి, అక్రమ దత్తత, సరోగసి, అవయవ విక్రయాలు తదితర అవసరాల కోసం మనుషుల అక్రమ రవాణా జరుగుతుంది. ఈ మధ్యకాలంలో ఎక్కువగా వ్యభిచారం, యాచక వృత్తిలోకి నెట్టేయడమే లక్ష్యంగా జరుగుతుంది. సంబంధిత అధికారులు అక్రమ రవాణా దారులను అరెస్టు చేసి తగిన శిక్షపడేలా చేయాలి.

-తలూగు రమణారావు, విజయనగరం జిల్లా

### సెలవుల్లో శిక్షణ కార్యక్రమాలు తగదు

ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం దసరా సెలవుల్లో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఉత్తర్వులు వెలువడ్డాయి. ఎస్సీ, ఎస్టీ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులకు ఎఫ్‌ఎల్‌ఎన్ శిక్షణా తరగతులు తొమ్మిదవ తేది నుండి మూడు విడతల్లో అక్టోబరు నెలచివరి వరకు నిర్వహించేలా రాష్ట్ర విద్యాశాఖ, జిల్లా విద్యాశాఖాధికారులు మండలాల వారీగా షెడ్యూల్ ఇచ్చారు. కానీ మధ్యలో దసరా సెలవులు ఉన్నాయి. ఎప్పటి నుండోవస్తున్న దసరా సెలువులకు ఉపాధ్యాయులందరూ వారి కుటుంబ సభ్యులందరితో కలిసి దసరా నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనడం జరుగుతున్నది. కానీ విద్యాశాఖ చేపట్టిన శిక్షణా కార్యక్రమం వలన ఉపాధ్యాయులు దసరా ఉత్సవాలు, కుటుంబాలకు ఆ సమయంలో దూరమయ్యే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం దసరా సెలవుల్లో ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలను వాయిదా వేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### నిరాటంకంగా కొనసాగించాలి

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పుకు నాంది పలికే దిశగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతివరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారం అందించే పథకాన్ని నిన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ ప్రజాప్రతినిధులు అందరూకలిసి 29 నియోజకవర్గాల్లో ఒక్కోటి చొప్పున 29 పాఠశాలల్లో లాంచనంగా ప్రారంభించారు తెలంగాణ రాష్ట్రంలో 28,807 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ఇందులో 22,05,801 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ పథకం వల్ల సర్కారుబడుల్లో చదువుతున్న వారందరికీలబ్ధిచేకూరనుంది. గ్రామాల్లోఉంటున్న తల్లిదండ్రులు వ్యవసాయ పనుల నిమిత్తం పొద్దున్నే పనులకు వెళ్తుంటారు. కావునా వీరికి తమ పిల్లలకు ఉదయాన్నే వంటచేసిపెట్టే తీరిక ఉండదు. కావునా ప్రభుత్వం ఈ పథకాన్ని అన్ని పాఠశాలల్లో నిరాటంకంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలి.

-కూరపాటి శ్రవణ్, హైదరాబాద్

### ఇది కక్ష సాధింపేనా!

వైయస్ఆర్‌సిపి వారు తప్పవేరేవారు చంద్రబాబుఅరెస్టునుసమర్థించడం లేదు. సిఐడి, పోలీసులు చేసిన పనికెరెక్టు అనటం లేదు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కుమ్మక్కై చంద్రబాబునాయుడిని అరెస్టు చేయించామని అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇప్పట్లో ఆయనబయటకి రాకుండా ప్రయత్నాలు చేస్తున్నామనుకుంటున్నారు. ఇలా చేయడంప్రభుత్వాలకు అప్రతిష్ట మాత్రమే.

-మహబూబ్ అలీఖాన్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మానసిక ఆరోగ్యమే మహాభాగ్యం

**సమస్యల పరిష్కారం కోసం ప్రతి వ్యక్తి పాజిటివ్ దృక్పథం అలవరుచుకోవాలి. సమస్యను భూతద్దంలో చూసే ధోరణి విడనాడాలి. సమస్యను అన్ని కోణాల నుంచి విశ్లేషిస్తే పరిష్కారం దొరుకుతుంది. ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుంది. సకాలంలో ఆహారపు అలవాట్లు మంచి ఆహారం, మంచి స్నేహితులు, మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగించే కార్యక్రమాల్లో పాల్గొనాలి. జీవితంలో వేగాన్ని తగ్గించుకోవాలి. వేగమే జీవితం కాకూడదు. బంధాలు అనుబంధాలను బలోపేతం చేసుకోవాలి. వ్యసనాలకు స్వస్తి పలకాలి. సంతృప్తి సంతోషం, నమ్మకం జీవన శైలిలో అంతర్భాగం కావాలి. సమాజసేవ, ధార్మిక సేవ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగస్వాములు కావాలి.**

నేదునూరి కనకయ్య

ఆరోగ్యమే మహాభాగ్యం అనేది నాటి నినాదం. కానీ నేడు మానసిక ఆరోగ్యమే మహాభాగ్యం అంటున్నారు మానసికవైద్య నిపుణులు. ఆరోగ్యం బాగుంటేనే మనిషి జీవితంలో ఆనందం వెల్లివిరుస్తుంది. నేడు పరిస్థితులు మనిషిని టెన్షన్‌ల్లోకి నెట్టివేస్తున్నాయి. హైటెక్ యుగంలో మానవ జీవితం పరుగుల మయమై పోటీ నెలకొన్నది. ఉదయం మేల్కొనప్పటి నుండి రాత్రి పడుకునే వరకు మానవులు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారు. కుటుంబ సభ్యులతో గడుపని దయనీయ స్థితిలో ఉన్నారు. మారుతున్న కాలానుగుణంగా అన్ని విషయాలలో మానవుడు వేగాన్ని పెంచారు. అన్నిరంగాల్లో సంపూర్ణ పోలికత్వం 'పోటీతత్వం పెరిగిపోయింది. భౌతిక సంపదపై మోజు పెరిగింది. అందరికంటె ఎక్కువ ఆర్థిక సంపద కలిగి ఉండాలన్న వాణిజ్య వాదం రాజ్యమేలుతుంది. భౌతికసంపదపట్ల కాంక్ష పెరిగి నైతికత, విలువలు క్షీణించి మానసిక ఆందోళనతో ఒత్తిడి మనిషి పాలిట శాపంగా పరిణమించింది. ఇందుకోసం అందరికీ మానసిక ఆరోగ్యం, స్వస్థత ప్రపంచ ప్రాధాన్యత అనే లక్ష్యంతో అక్టోబరు 10వ తేదీ నాడు ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం నిర్వహించబడుతుంది. 150 దేశాలకు చెందిన సభ్యులున్న ప్రపంచ మానసిక ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో మొదటిసారి 1992లో జరిగింది. మానసిక ఆరోగ్యం ప్రపంచవ్యాప్తంగా ప్రజల జీవితాలపై చూపే ప్రభావం వల్ల అన్నిదేశాల ఆరోగ్య మంత్రిత్వ శాఖలు పౌర సమాజం స్వచ్ఛంద సంస్థలు మానసిక ఆరోగ్యంపై అవగాహన చైతన్య సదస్సులు, ఆరోగ్యసూత్రాల పట్ల అవగాహన శిక్షణ శిబిరాలు నిర్వహిస్తారు. 70శాతం ఆరోగ్య సమస్యలు కేవలం ఒత్తిడి వల్ల వస్తున్నాయని పలు ఆరోగ్యసర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్రతి ఒక్కరు కాలంతోపాటు పరుగులు పెడుతున్నారు. నేటికాలంలో ఒత్తిడి అన్ని వయసుల వారికి సర్వసాధారణమైపోయింది. ఇలాగే ఒత్తిడితో కాలం గడిపే వారికి భవిష్యత్తులో పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒత్తిడి వల్ల ఎమోషన్స్ పెరిగి యాంగ్జయిటీ డిప్రెషన్‌కు దారితీస్తుంది. ఒత్తిడిని ప్రారంభంలో అదుపు చేయకపోతే ఒత్తిడి ముదిరి డిప్రెషన్‌కు దారితీస్తుంది. దీనివల్ల తలనొప్పి ఆందోళన, అలసట, చిరాకు, చికాకు, బిపి, మధుమేహం వంటి అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. జీవితంలో లక్ష్యాన్ని చేరుకోవాలంటే కాలంతోపాటు పరిగెత్తాల్సిందే. పోటీ ప్రపంచంలో జీవన పోరాటంలో విజయం సాధించాలంటే పోటీ పడాల్సివస్తోంది. ప్రతిభ సామర్థ్యాలను పెంచుకోవడానికి తప్పక పోటీ పడాల్సిందే. ఈ క్రమంలో ఎదురయ్యే ఒత్తిడిని అదుపులో ఉంచుకోకపోతే అనారోగ్యం చుట్టుముట్టే ప్రమాదం ఉంది. ఒత్తిడిని తట్టుకోవడానికి ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాలి. మానసిక ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయరాదు. శారీరక మానసిక ఆరోగ్యాలు ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉంటుంది. దీర్ఘకాలిక సమస్యలు కొన్నిసార్లు మెదడుపై ప్రభావం చూపుతాయి. అలాగే మానసిక ఆరోగ్యం శారీరక ఆరోగ్యాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీస్తుంది. కాబట్టి అటు శారీరకంగా



ఇటు మానసికంగా దృఢంగా ఉండాలి. మనం మానసికంగా ప్రశాంతంగా ఉండాలి. ప్రతి సమస్యకు పరిష్కారం ఉందనే విషయాన్ని బలంగా నమ్మాలి. అందని వాటికి అర్రులు చాచి ఆందోళన చెందకుండా మనసును అదుపులో ఉంచుకోవాలి. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలంటే నిద్ర మనిషి జీవితంలో తప్పక ఉండాలి. ప్రస్తుత జీవన శైలిలో నిద్రపోవడం క్రమంగా తగ్గుతూ ఉంది. కనీసం మనిషికి రోజుకు ఏడు లేదా ఎనిమిది గంటలు నిద్రపోవాలి. నియమబద్ధమైన నిద్ర మంచి ఆహారం అలవాట్లు ఉండాలి. చింత ఆందోళనల మీద అదుపు కలిగి ఉండాలి. చిరునవ్వు ప్రతి వ్యక్తి భూషణం అవుతే దూషణలు దూరమై ఆనందం దరి చేరుతుంది. ఆహ్లాదకరమైన ఉల్లాస భరితమైన వాతావరణంలో ఆరోగ్యంగా ఉండగలరు. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి. ఒత్తిడి తగ్గాలంటే వ్యాయామం తప్పక చేయాలి. కనీసం రోజుకు 30 నిమిషాలపాటు ఉదయం నడకవ్యాయామం చేయాలి. యోగ ప్రాణాయామం శ్వాసమీద ధ్యాస, ధ్యానం చేయడం వల్ల మనసు ప్రశాంతంగా ఉండటానికి సహాయపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు విటమిన్ బి2, బి12 విటమిన్లు మినరల్స్ విటమిన్స్ ఉండే ఆహారం పోషకాహారం తీసుకోవాల్సి ఉంటుంది. పాలలో ఉండే పదార్థం ప్రశాంతతనిస్తుంది. ఇందులో ఉండే బయోయాక్టివ్ వల్ల ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుంది. ఏదైనా ఒక పనిచేసే ముందు ఎలా చేయాలి? అన్నది ప్లాన్ చేసుకోవాలి. ఎప్పుడు చేయాలి? ఎంత సమయం కేటాయించాలి? ఇలా చేస్తే ఎలాంటి సమస్యలు ఎదురవుతాయి. మొన్నగు విషయాల మీద ప్రణాళిక వేసుకోవాలి. పనిచేసే చోట ఇబ్బంది పడకుండా చూసుకోవడం కోసం ప్రయత్నించాలి. ప్రణాళిక ప్రకారం వెళ్లితే సమస్యల పరిష్కారాలకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. తీసుకునే ఆహారం కూడా ఒత్తిడి తగ్గించడానికి ఉపయోగపడుతుంది. మంచి ఆహారం తీసుకుంటే ఆరోగ్య సమస్యలు ఉండవు. కూరగాయలు, పప్పు దినుసులు చేపలు, మాంసం తీసుకోవాలి. కార్బొహైడ్రేట్స్ ప్రోటీన్స్ ఉన్న ఆహారం తిన్న వారికి ఒత్తిడి తక్కువగా ఉంటుంది. ఒత్తిడి తగ్గాలంటే ప్రతి వ్యక్తి పాజిటివ్ దృక్పథం, ఉత్తమ ఆలోచనా విధానం సమాజ సేవ భావన, సమర్పణ భావం, సహనం సమన్వయం, సహకార దృక్పథం కలిగి ఉండాలి. సమస్యల పరిష్కారం కోసం ప్రతి వ్యక్తి పాజిటివ్ దృక్పథం అలవరుచుకోవాలి. సమస్యను భూతద్దంలో చూసే ధోరణి విడనాడాలి. సమస్యను అన్ని కోణాల నుంచి విశ్లేషిస్తే పరిష్కారం దొరుకుతుంది. ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుంది. సకాలంలో ఆహారపు అలవాట్లు మంచి ఆహారం, మంచి స్నేహితులు, మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగించే కార్యక్రమాల్లో పాల్గొనాలి. జీవితంలో వేగాన్ని తగ్గించుకోవాలి. వేగమే జీవితం కాకూడదు. బంధాలు అనుబంధాలను బలోపేతం చేసుకోవాలి. వ్యసనాలకు స్వస్తి పలకాలి. సంతృప్తి సంతోషం, నమ్మకం జీవన శైలిలో అంతర్భాగం కావాలి. సమాజసేవ, ధార్మిక సేవ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగస్వాములు కావాలి. సజ్జన సాంగత్యం ఆధ్యాత్మిక ధార్మిక గ్రంథపఠనం, సాంస్కృతిక సాహితీ, సృజనాత్మక కార్యక్రమాలలో మనస్సును లగ్నం చేయాలి. ఉత్తమ ఆలోచనలతో ఉత్తమ సమాజ స్థాపనకు పూనుకోవాలి. ఆత్మీయత అభిమానం ఆదరణ, మమత, ప్రేమ, వేదికగా భారతీయ కుటుంబ వ్యవస్థ పునరుద్ధరించబడాలి. మనోప్రశాంతతో ఆందోళనలకు స్వస్తి పలకాలి. మానసిక ఆరోగ్యమే మహాభాగ్యం అన్నది మన జీవనశైలి కావాలి. మానవ మను గడకు ఆరోగ్యకర జీవన వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం పౌర సమాజం ఉపక్రమించాలి. ●

# సంకెళ్లకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం

ఎన్. సీతారామయ్య

ప్రజాస్వామ్యం, మానవ హక్కులు పరిపూర్ణంగా అనుభవంలోకి వచ్చేవరకు పోరాటం కొనసాగవలసిందే. దీనికి విరామం ఉండరాదు. తరతమ బేధాల్లో స్వార్థపరశక్తులు ఏదో ఒక ముసుగులో ప్రపంచమంతటా చెలరేగుతూ వీటిని చెరబడుతున్నారు. ఆధునిక వ్యవస్థ ప్రపంచంలో ఎక్కడయినా సరే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కోరుకుంటుంది. అది పెట్టుబడిదారీ వ్యవస్థా విధానంలోనూ వ్యాపార స్వేచ్ఛతోపాటు మనుషులకు స్వేచ్ఛ ఉండాలనే ఉంటుంది. స్వేచ్ఛా సమానత్వాలు నేటి ప్రపంచపు నినాదాలు, సమస్యలు కూడా. ఇప్పటికీ ప్రపంచంలో మానవ హక్కులకు, స్వేచ్ఛా సమానత్వాలకు బోలెడన్ని ఆటంకాలు, అవరోధాలు కలుగుతూనే ఉన్నాయి. మరీ ముఖ్యంగా స్త్రీల హక్కులను, సమానత్వాన్ని నిరాకరిస్తూనే ఉన్నారు. మతం ఆధారంగా వారిని అణచివేయడం, హద్దులు గీయడం, ఆంక్షలు విధించడం కొనసాగుతూనే ఉంది. ఇరాన్‌లో మహిళల కోసం, వారి హక్కుల కోసం, ప్రజాస్వామ్య వ్యవస్థ ఆవిష్కరణ కోసం, ఉరిశిక్ష రద్దు కోసం అనేక సంవత్సరాలుగా పోరాటం చేస్తూ ఇప్పటికీ జైలు శిక్ష అనుభవిస్తున్న 51 ఏళ్ల ఇప్పుడా ప్రతి ఘటనా పతాకకు ప్రపంచ శాంతి పురస్కారం అందింది. నర్గిస్ మొహమ్మదికి నోబెల్ శాంతి బహుమతి లభించడం అమిత హర్షామోదాలను కలిగిస్తున్న పరిణామం. సంకెళ్లను వ్యతిరేకించి స్వేచ్ఛను కోరే ప్రతి ఒక్కరూ ఆనందించవలసిన సందర్భమిది. ఆధునిక స్త్రీ చరిత్రను పునర్లిఖిస్తుంది అన్న గురజాడ భావాన్ని నిజం చేస్తూనే ఉన్నారు నేటి మహిళలు. హిజాబ్ (తలగుడ్డ) సరిగా ధరించనందుకు ఇరాన్ నైతిక పోలీసులు అరెస్టు చేసిన 22 ఏళ్ల మాసా అమిని వారి కస్టడీలో మరణించిన తర్వాత పెల్లుబికిన మహిళల పోరాటానికి జైల్లో నుంచే నర్గిస్ మద్దతు సమీకరించారు. ఇంజినీరింగ్ చదువుకొన్న ఆమె కాలేజీ రోజుల నుంచి అణచివేతకు వ్యతిరేకంగా పోరాడారు. ఐదుసార్లు శిక్షలు పడ్డాయి. 13సార్లు జైలుకు వెళ్లారు. మొత్తం 35ఏళ్ల శిక్షపడింది. ఇప్పుడు టెహ్రాన్‌లోని ఎవిన్ జైల్లో ఉన్నారు. ఇరాన్ మహిళల హిజాబ్ వ్యతిరేక పోరాటం యేడాదికి మించి నిరవధికంగా కొనసాగుతున్నది. పురుషులు కూడా మద్దతు ఇస్తున్న ఈ పోరాటంలో 530మంది మరణించారు. 22వేల మంది అరెస్టయ్యారు. 22ఏళ్ల క్రితం మొదటిసారి నిర్బంధానికి గురైన నర్గిస్ మొహమ్మది 154 కొరడా దెబ్బలు తిన్నారు. నేటికీ జైల్లోనే ఉన్న నర్గిస్ మొహమ్మదిమానవ హక్కులకోసం, మహిళా హక్కుల కోసం నినదిస్తూనే ఉంది. ఆమె విదేశీ ప్రయాణాలపై ఉన్న ఆంక్షలు ఎత్తివేసినా తనసొంత



మొహమ్మది నర్గిస్


దేశం ఇరాన్ భూభాగాన్ని వదిలిపోనని ప్రకటించిన దేశభక్తి ఆమెది. ప్రపంచంలోని మతాలలో పితృస్వామిక రాజ్య నిర్బంధానికి గురవుతున్న మహిళలందరికీ ఆమె పోరాటం గొప్ప స్ఫూర్తి. చైతన్యపూరిత ప్రేరణ. ఆమెకు నోబెల్‌శాంతి బహుమతి రావడం మహిళా ఉద్యమాలకు కొండంత బలం. ప్రభుత్వం నన్ను ఎంత అణగదొక్కాలనిచూస్తే, ఎంతగా శిక్షిస్తే నాలో పోరాట స్ఫూర్తి అంతకంతకూ పెరుగుతుంది. దేశంలో మహిళలు స్వేచ్ఛావాయువులు పీల్చుకునే వరకు ఈ పోరాటం ఆగదు అని చెప్పే ఇరాన్ దేశ మహిళా ఉద్యమకారిణి నర్గిస్ అత్యంత సాహసవంతురాలు. 'ఉమెన్ లైఫ్ ఫ్రీడమ్' అనే ఆమె ఆలోచనని, 1979 నుండి అధికారంలో ఉన్న ఇరాన్ మతప్రభుత్వం నియంత్రించలేకపోయింది. 2022లో కుర్దిష్ అమ్మాయి మసాజినా అమిని, ఇరాన్ మోరల్ పోలి సింగ్‌కు బలైపోయినప్పుడు, ఇరాన్ మహిళలు రోడ్డు మీదకువచ్చి జుట్టుకత్తిరించుకుని చేసిన ఆందోళనకు నర్గిస్ పోరాటం ప్రేరణ. ఆ పోరాటంలో 500మంది మహిళలుచనిపోగా ఇరవై వేలమంది జైలుపాలయ్యారు. అయినా పోరాడు తూనే ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏ మతంలో అయినా ఆ మత నియమాల పేరుతో మహిళలపై చేసే అణచివేతను ఎదిరించి పోరాడే మహిళలందరికీ దక్కిన గౌరవంగానే ఈ బహుమతిని భావించాలి. నర్గిస్ మొహమ్మది ఇంజినీరింగు చదివినా జర్నలిస్టుగా పనిచేస్తూ, మానవ హక్కుల కోసం పోరాడుతున్నారు. జైల్లో నుంచే పత్రికలకు వ్యాసాలు రాశారు. ఇప్పుడు ఆమెను జైల్లోనే పెట్టి ఉంచింది అక్కడి మితవాద ప్రభుత్వం. ప్రపంచంలోని ఏమతమైనా స్త్రీలకు సమానత్వాన్ని, స్వేచ్ఛను నిరాకరిస్తూనే ఉన్నది. ఈ కపట వ్యూహాలను పసికట్టవలసిన అవసరం ఉంది. ఇప్పుడు ఇరాన్‌లోనూ ఇతర కొన్నిదేశాల్లో ఈరకమైన నిర్బంధమే కొనసాగుతున్నది. ఇలాంటి సంకెళ్లకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడాల్సిందేనని నర్గిస్‌మొహమ్మది చెప్పిన సందేశం ఎంతో స్ఫూర్తిదాయకమైనది. ఆమె పోరాటానికి జేజేలు. నర్గిస్‌కు నోబెల్ బహుమతి ప్రకటన ఇరాన్ మహిళల ధైర్యసాహసాలను, వారి పట్టుదలను చాటుతున్నదని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం ప్రకటించింది. ఇరాన్‌లోను, ఇతర మరికొన్ని చోట్ల హక్కుల కోసం పోరాడుతున్న మహిళలందరికీ ఇది పురస్కారమేనని అభిప్రాయపడింది. ●

# యువత భవితకు ఏదీ దిశానిర్దేశం?



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

దేశ భవిష్యత్తు యువ శక్తిపై ఆధారపడి ఉంటుందనేది తెలిసిందే. జనాభాలో పనిచేసే వయసులో ఉన్న వారి శాతం పెరగడం యువశక్తి పెరుగుదలకు చిహ్నం. ఆర్థికాభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది, దేశాన్ని మునుముందు నడిపించేది యువతే. అటువంటిది వారే నిరాశ నిస్పృహలతో పనిపాట లేకుండా ఉంటే ఈ దేశానికి దిక్కెవరు? పాలకులు నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేస్తున్నందున యువత జాతి నిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. అటు ఆర్థికాభివృద్ధికి ఇటు సామాజిక భద్రతకు నష్టంవాటిల్లడం యువతలో అశాంతి పెచ్చరిల్లడం వల్లే కదా! జనాభా పెరుగుదలను అరికట్టడం వలన పిల్లల శాతం తగ్గి జనాభాలో యువకుల శాతం పెరుగుతున్నది. యువకుల్లో 15ఏళ్లు నిండిన ప్రతిఒక్కరు ఉద్యోగం కోరుకుంటారు. ఎందుకంటే పేదల ఆస్తి, వారి శ్రమే అయితే శ్రమ ఒక్కటే సరిపోదు వృత్తిపరమైన నైపుణ్యం కావాలి. అంతకు ముందు అక్షరాస్యత తప్పనిసరి. ఇవి మన యువతకు ఉన్నాయా అంటే లేవనే చెప్పాలి. యువత నైపుణ్యం కొరవడి ఉద్యోగాలు పొందలేకపోతున్నారని బహుళజాతి కంపెనీలు, అనేక సర్వేలు చెబుతున్న మాటలు వాస్తవ దూరం కాదు. దేశంలో పాలకులు వ్యవహరించే తీరు వలన కోట్ల కొలది యువతీయువకులు నిరాశా నిస్పృహలతో నీరసించిపోతున్నారు. దీనివల్ల కుటుంబం సమాజం దేశం అశాంతికి గురి కాబడుతున్నది. యువతలో నూతన ఉత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి అలాంటి విధాన కార్యక్రమాలు రూపొందించి చేపడితే పాలకులు త్రికరణశుద్ధిగా యువతీయువకులను అధునాతన ప్రపంచంలో మమేకం చేయగలిగితే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కాలాన్ని మించిన వేగంతో యువత పరిగెత్తగలదు. చదివిన చదువుకు సరైన ఉద్యోగం దొరకక కనీస సంపాదనకు సైతం నోచుకోక దుర్భర పరిస్థితిలో మన యువత ఉండటం శోచనీయం. డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న వైనం పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. సాంకేతిక పరిజ్ఞానం చాలా వేగంగా అభివృద్ధి చెందడం, జాబ్‌మార్కెట్ కూడా సాంకేతిక విద్య అభివృద్ధి చెందడం వలన యువతకు అనుకూలమైన కావలసిన నైపుణ్యాలను కల్పించగలిగితే సాంకేతిక సాధికారికతో దేశం మెరిసిపోతుంది. ఎందుకనగా ఇంజినీరింగ్ పట్టభద్రులు కూడా సగానికిపైగా నిరుద్యోగులు ఉన్నారు. ప్రపంచంలో అత్యంత అల్పస్థాయిలో సాంకేతిక నైపుణ్యాలను కలిగిన దేశం మనది. మొత్తం శ్రామికులలో కేవలం 4.69శాతం మాత్రమే శ్రామికులకు ఎంతో కొంత నైపుణ్యం కలిగి ఉన్నారు. మొత్తం శ్రామికులలో చైనాలు 24 శాతం, అమెరికాలో 52 శాతం,



యునైటెడ్ కింగ్డమ్ 68 శాతం, జర్మనీలో 75శాతం, జపాన్‌లో 80 శాతం, సౌత్‌కొరియాలో 96శాతం, శ్రామికులకు పూర్తి నైపుణ్యాలతో ఆర్థిక అభివృద్ధికి ఆయా దేశాలలో సహాయపడుతున్నారు. మనదేశంలో మాత్రమే అత్యంత తక్కువ స్థాయిలో నైపుణ్యం కలిగిన శ్రామికులు ఉన్నారు. కావున మనదేశంలో శ్రామికుల నైపుణ్యశాతం పెంచాలి. ముఖ్యంగా యువత సాంకేతిక నైపుణ్యాన్ని పెంచగలిగితే దేశాభివృద్ధి వేగంగా జరుగుతుంది. ప్రపంచ దేశాలలో ఎక్కువగా యువత ఉన్న దేశం మనది. 360 మిలియన్ల యువశక్తి దేశంలో ఉన్నదని అంచనా. మేక్ ఇన్ ఇండియా అచీవ్మెంట్ రిపోర్ట్ ప్రకారం రాబోయే 20సంవత్సరాలలో పారిశ్రామిక ప్రపంచంలో కార్మికశక్తి నాలుగు శాతం తగ్గుతుండగా మనదేశంలో మాత్రం 32 శాతం పెరుగుతుందని అంచనా. మన జనాభాఆర్థిక వ్యవస్థకు నిధిగా ఉన్న సమయం ఇదే. 68 శాతం జనాభా దేశంలో 15 సంవత్సరాల నుండి 64 సంవత్సరాల మధ్య వయసు ఉన్నవారి మూలాన శ్రామిక శక్తి ఎక్కువగా ఉన్న దేశం మనది. నేడు మనదేశ జనాభా 142.8 కోట్ల మందితో ప్రపంచంలో మొదటిస్థానంలో ఉన్నాం. నేడు మొత్తం జనాభాలో 54 శాతం కంటే ఎక్కువ మంది 25 సంవత్సరాల లోపల వారే. 25 శాతం జనాభా 14 సంవత్సరాల నుండి 26 సంవత్సరాల మధ్య వారే. కేవలం ఏడుశాతం జనాభా వారు మాత్రమే 65 సంవత్సరాలు పైబడిన వారు. ఈ విధంగా మన జనాభా ఎక్కువ శ్రామిక శక్తిని కలిగి ఉన్నందున దేశాభివృద్ధికి జనాభా నిధిగా ఉండటం మూలాన ఉపాధి అవకాశాలు కల్పించలేనందువలన ఉపాధి రంగంలో వీరి శాతం కేవలం జనాభాలో రెండు శాతం మాత్రమే. వీరికి మాత్రమే నైపుణ్యాలు అభివృద్ధి శిక్షణ పొంది ఉన్నారు. కావున యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం తక్షణ అవశ్యకత ఉన్నదని గమనించాలి. అప్పుడే మనదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధిచెందగలదు. యునెస్కో లెక్కల ప్రకారం మన దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీ మ్యాథమెటిక్స్ కోర్సులు చేస్తున్న వారు ప్రపంచంలోనే ఎక్కువ. సేవల రంగాలకు సంబంధించిన విద్యాసాంకేతిక పరిజ్ఞానం నేర్చుకుంటున్న వారు మనదేశంలో 26 మిలియన్లు దాటారు. తద్వారా దేశంలో ఎలక్ట్రానిక్స్ తదితర ఉత్పత్తులను చేయవచ్చును. అలా చేయకుండా మన ప్రభుత్వం ఈ వస్తువులను ఎక్కువగా విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. చైనా ఈ విషయంలో యువతకు తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి ఇలాంటి వస్తు ఉత్పత్తిని విరివిగా తయారు చేసి ప్రపంచ మార్కెట్లో తనదైన స్థానాన్ని నిలబెట్టుకోగలిగింది. మన మేకిన్ ఇండియా పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా మారింది. ప్రభుత్వరంగ సంస్థలు లాభాలు ఆర్జించేవాటిగా చూడడం వలన వాటి నిర్వీర్యం చేస్తున్నారు. వాటి ద్వారా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు పెట్టుబడులు పెడితే మానవ వనరులను ఉపయోగించుకుంటే నిరుద్యోగ సమస్య నిర్మూలించి వివిధ వస్తువులను ఉత్పత్తి చేయవచ్చును. అప్పుడే యువతకు భవిత ఉంటుంది. వారికి ఆదాయాలు ఉంటాయి. తద్వారా ఆదాయ అసమానతలు తగ్గిపోతాయి. అంతేగాని మనదేశంలో బిలియనీర్ల సంఖ్య ఎక్కువ అయితే అది ఆర్థికాభివృద్ధి కాదు. ప్రజలకు ఆదాయం లభించడం వల్లనే ఆ ఆర్థికాభివృద్ధి జరుగుతుందని గమనించాలి. ●

# హమాస్‌తో ఆఖరి యుద్ధానికి ఇజ్రాయెల్ రెడీ

## రంగంలోకి దిగిన లక్ష మంది సైనికులు.. గాజా కథ ముగిసినట్టేనా?
## దాడుల్లో 1100 మందిపైగా మృతి
## 130మంది ఇజ్రాయెలీలను బంధించిన హమాస్









**టెల్అవీవ్, అక్టోబరు 9:** హమాస్ (పాలస్తీనా మిలిటెంట్ గ్రూపు) తాను తీసిన గోతిలో తానే పడబోతోందా? అసలు సరంగా ఇజ్రాయెల్‌తో కయ్యానికి కాలు దువ్వింది? తన అధీనంలో ఉన్న గాజాను చేజేతులా ఇజ్రాయెల్‌కు అప్పనంగా అప్పగించబోతోందా? ప్రస్తుత పరిస్థితులను గమనిస్తుంటే.. ఆ ప్రశ్నలన్నింటికీ అవుననే జవాబులు వినిపిస్తున్నాయి. తొలుత హమాస్ మెరుపుదాడి చేసి ఇజ్రాయెల్‌కు పెద్ద కుదుపే ఇచ్చింది కానీ, ఇప్పుడు ఇజ్రాయెల్ వేగంగా పుంజుకుంటోంది. అమెరికా సహకారంతో ఇది గాజాపై విజృంభిస్తోంది.యుద్ధం మొదలైన మూడు రోజుల స్వల్ప వ్యవధిలోనే ఇది హమాస్ ఆక్రమించిన భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకుంది. ఇప్పుడు మొత్తం గాజానే ఆక్రమించేందుకు సన్నద్ధమవుతోంది. ఇందుకోసం ఏకంగా లక్ష మంది సైనికుల్ని రంగంలోకి దింపింది.
అంతేకాదుగాజాపై పూర్తి దిగ్బంధనం విధించబోతున్నట్లు ఇజ్రాయెల్ సోమవారం ప్రకటించింది. ఇంతకుముందే గాజాకు విద్యుత్ సరఫరాను నిలిపివేసిన ఇజ్రాయెల్.. ఇప్పుడు ఆహార, ఇంధన సరఫరాలపై కూడా నిషేధం విధించింది. ఈ విషయంపై ఇజ్రాయెల్ రక్షణమంత్రి యోవ్ గాలంట్ మాట్లాడుతూ గాజా స్ట్రిప్‌ను పూర్తిగా స్వాధీనం చేయాలని నేను ఆదేశాలు జారీ చేశాను. ఇప్పుడు గాజాకు కరెంటు, భోజనం, ఇంధనం సరఫరాలు ఉండవు. అన్ని మూసేయడం జరిగింది. జంతువుల రూపంలో ఉన్న మనుషులతో మేము పోరాడుతున్నాం. కాబట్టి.. అందుకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది అని చెప్పుకొచ్చారు. ఇజ్రాయెల్ తీసుకున్న ఈ నిర్ణయంతో గాజా ఊహించని సంక్షోభంలో పడిపోతుంది. ఒకవైపు యుద్ధం, మరోవైపు సంక్షోభం మధ్య గాజా విలవిల్లాడడం ఖాయం. దీనికి తోడు లక్ష మంది సైనికులను బరిలోకి దింపి హమాస్‌తో ఇజ్రాయెల్ ఆఖరి పోరాటానికి సిద్ధం అవుతోంది.

అంటే హమాస్ అధీనంలో ఉన్న గాజాను సైతం పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని ఇజ్రాయెల్ భావిస్తోంది. ఇప్పటికే తాము హమాస్ రహస్య స్థావరాలను పూర్తిగా ధ్వంసం చేసామంటూ ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రకటించిన విషయం విదితమే. ఈ క్రమంలోనే హమాస్ గ్రూపు లేకుండా పూర్తిగా సర్వనాశనం చేసి, గాజాను కూడా ఆక్రమించాలని ఇజ్రాయెల్ పన్నాగం పన్నింది. మరి ఈ కుట్రను హమాస్ ఎదుర్కొంటుందా? లేకపోతే ఇజ్రాయెల్ ముందు లొంగిపోతుందా?అనే తెలియాలంటే మాత్రం వేచి చూడాల్సిందే.ప్రస్తుతం జరుగుతున్న యుద్ధంలో భాగంగా రెండు వైపులా భారీగానే ప్రాణనష్టంతోపాటు ఆస్తినష్టం చవి చూడాల్సి వస్తోంది. ఇదిలా ఉంటే ఇజ్రాయెల్ దేశం ఏర్పడినప్పటి నుంచి పాలస్తీనా, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం జరుగుతూ వస్తోంది. చాలా అంశాల్లో ఈ రెండు దేశాల మధ్య సఖ్యత కుదరని పక్షంలో యుద్ధాలకు తలపడుతున్నాయి. అయితే యుద్ధం జరిగిన ప్రతీసారి ఇజ్రాయెల్ పైచేయి సాధిస్తూ వస్తోంది. క్రమంగా భూభాగాలను ఆక్రమిస్తూ తిరుగులేని దేశంగా అవతరిస్తూ వస్తోంది. తాజాగా హమాస్ మెరుపుదాడికి దిగడంతో ఆ ఉగ్రవాద గ్రూపు ఉనికే లేకుండా చేయాలని నిర్ణయించింది. అదే జరిగితే గాజా కథ కూడా దాదాపు ముగిసి నట్టే అవుతుంది. అంటేఅది కూడా ఇజ్రాయెల్‌లో కలిసిపోయే అవకాశం ఉందని నిపుణుల అభిప్రాయపడుతున్నారు.

**వెలుగులోకి హమాస్ 'సూపర్‌నోవా' నరమేధం:** హమాస్ ముష్కరులు జరిపిన అత్యంత పాశవిక నరమేధం ఒకటి వెలుగులోకి వచ్చింది. ఓ మ్యూజిక్ ఫెస్టివల్‌పై దాడిచేసి 260 మందికిపైగా ప్రజలను చంపేశారు. చివరికి ఎమర్జెన్సీ ద్వారాల వద్ద కూడా ఉగ్రవాదులు నక్కి ప్రాణాలు రక్షించుకునేందుకు అక్కడికి వచ్చిన వారిని ఉగ్రవాదులు కాల్చి చంపారు. అప్పటివరకు ఉల్లాసంగా సాగుతున్న ఓ మ్యూజిక్ ఫెస్టివల్‌లో ఆకాశం నుంచి రాకెట్లు దూసుకురావడం మొదలైంది. సంగీతాన్ని ఆస్వాదిస్తున్న అమాయక ప్రజలు ఆ ముప్పును గ్రహించలేకపోయారు. మరోవైపు ద్విచక్రవాహనాలపై సాయుధ ముష్కరులు దూసుకొచ్చి కాల్పులు మొదలుపెట్టారు. దీంతో ప్రజలు ప్రాణాలు కాపాడుకునేందుకు పరుగులు తీశారు. కానీ, ఎగ్జిట్ ద్వారా చిన్నది కావడంతో ముష్కరులకు చిక్కి చాలామంది ప్రాణాలు కోల్పోయారు. అత్యవసర ద్వారాల వద్ద కూడా ముందుగానే ఉగ్రవాదులు నక్కి మరీ ప్రజలను చంపారు. ఇజ్రాయెల్‌పై హమాస్ ముష్కరులు జరిపిన దాడుల్లో మొత్తం 700 మంది ఇజ్రాయెలీలు చనిపోగా... ఈ ఒక్క మ్యూజిక్ ఫెస్టివల్ ప్రాంగణంలోనే ఇప్పటి వరకు 260 మృతదేహాలు గుర్తించారు.

**వ్యాన్లలో 50 మంది ఉగ్రవాదులు..!:** ఇజ్రాయెల్‌లో వ్యవసాయ పండుగ, యూదులు ఈజిప్టు నుంచి వలస రావడాన్ని స్మరించుకునే సందర్భాలు కలిసిరావడంతో వరుసగా సెలవులు వచ్చాయి. ఇవి ఏడు రోజులపాటు ఉంటాయి. ఈ సందర్భంగా ఇజ్రాయెల్–గాజా సరిహద్దు సమీపంలో నెగెవ్ ఎడారిలో కిబ్బుట్జ్ రీమ్ సమీపంలోని ఓ విశాల ప్రాంగణంలో 'ట్రైబ్ ఆఫ్ నోవా' కంపెనీ 'ది సూపర్ నోవా' పేరిట మ్యూజిక్ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేసింది. ఈ పార్టీకి సుమారు 3,000 మంది హాజరైనట్లు కాన్ న్యూస్ వెల్లడించింది. శనివారం ఉదయం పార్టీ జోరుగా సాగుతున్న సమయంలో రాకెట్ల దాడి మొదలైంది. కానీ, మ్యూజిక్ హోరులో వినిపించలేదు. అంతలోనే ఒక్కసారిగా ఎయిర్ డిఫెన్స్ సైరన్లు మోగడం మొదలైంది. ఆ తర్వాత విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కొన్ని నిమిషాల్లో పలు వ్యాన్లలో 50 మంది సాయుధ ముష్కరులు అక్కడికి వచ్చినట్లు ఓ బాధితురాలు ఛానల్ 12కు వెల్లడించారు. ఈ సమయంలో వీక్షకులపై తూటాల వర్షమే కురిసింది. ప్రజలు పారిపోవడానికి వీల్లేకపోవడంతో ఒకచోటకు వచ్చి ఆగిపోవాల్సిన పరిస్థితి నెలకొంది.వాహనాల్లో ఎక్కి తప్పించుకొనేందుకు యత్నించినా.. అవి ముందుకు కదలిపే పరిస్థితి లేదు. దీంతో వాటిని వదలి పారిపోయారు.

**హమాస్ స్థావరాలపై దాడులు తీవ్రం:** దక్షిణ ప్రాంతంలో హమాస్ మిలిటెంట్లపై ప్రతిదాడులను తీవ్రం చేసినట్లు ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి రిచర్డ్ హెచ్ట్ తెలిపారు. సుమారు ఏడు నుంచి ఎనిమిది చోట్ల మిలిటెంట్లతో ఇజ్రాయెల్ దళాలు పోరాడుతున్నట్లు చెప్పారు. గాజా సరిహద్దు వెంబడి ఊహించిన దాని కంటే ఎక్కువ చోట్ల చొరబాట్లు జరిగాయని, వాటిని తిప్పికొట్టేందుకు మరింత సమయం పట్టే అవకాశం ఉందని తెలిపారు. మరోవైపు హమాస్ మిలిటెంట్లకు వారి మద్దతుదారుల నుంచి ఆయుధాలు లభించకుండా అడ్డుకుంటామని చెప్పారు. భవిష్యత్తులో ఇజ్రాయెల్‌పై దాడులు చేయడానికి హమాస్ వద్ద ఎలాంటి ఆయుధాలు లేకుండా పూర్తిగా నిర్వీర్యం చేస్తామని హెచ్చరించారు. ఈ క్రమంలోనే గాజాలోని వెయ్యికిపైగా హమాస్ స్థావరాలపై ఇజ్రాయెల్ వైమానిక దళం దాడులు చేసిందని తెలిపారు. మరోవైపు బీరీ కిబుట్జ్ ప్రాంతంలో 70మందికిపైగా హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్‌లోకి ప్రవేశించారని, ఐడిఎఫ్ దళాలు వారితో తీవ్రంగా పోరాడుతున్నాయని పేర్కొన్నారు. ఇజ్రాయెల్–హమాస్ మిలిటెంట్ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో గాజా సరిహద్దులోని ఐదు పట్టణాలను ఇజ్రాయెల్ దళాలు ముందస్తుగా ఖాళీచేయించాయి.ఈ పరిస్థితుల్లో ఇరువైపులా సుమారు లక్ష మందికిపైగా నిరాశ్రయులైనట్లు ఐక్యరాజ్యసమితి ఒక ప్రకటనలో తెలిపింది. ఇప్పటి వరకు ఇరువైపులా జరిగిన దాడుల్లో 1,100మంది మృతి చెందారు. వీరిలో 700 మంది ఇజ్రాయెల్‌కు చెందిన వారు కాగా, పాలస్తీనాకు చెందిన వారు 400మంది ఉన్నారు. సుమారు 130 మంది ఇజ్రాయెల్ వాసులను బందీలుగాచేసుకున్నట్లు హమాస్‌మిలి టెంట్లుప్రకటించారు.వీరిలోఇజ్రాయెల్ సైనికులు కూడా ఉన్నారు.

**వెలుగులోకి హమాస్ దురాగతాలు:** ఇజ్రాయెల్‌పై మెరుపు దాడికి దిగిన హమాస్ ఉగ్రవాదులు అక్కడి పౌరులపై జరిపిన దురాగతాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ముష్కరులు ఇళ్లల్లోకి చొరబడి పాయింట్ బ్లాంక్‌లో కాల్పులు జరిపి అమాయక పౌరులను పొట్టనబెట్టుకుంటున్నారని ఐక్యరాజ్యసమితిలో ఇజ్రాయెల్ శాశ్వత ప్రతినిధి గిలాడ్ ఎర్డాన్ ఆవేదక చెందారు.' క్రూరమైన ఈ ఉగ్రవాదులు ఇజ్రాయెల్ పౌరులను వీధుల్లో పిట్టల్ని కాల్చినట్లు కాల్చి చంపుతున్నారు. పురుగుల్ని నలిపినట్లుగా ఇళ్లల్లోకి చొరబడి ప్రజలను పాయింట్ బ్లాంక్‌లో కాల్చేస్తున్నారు. తల్లిదండ్రుల నుంచి పిల్లలను బలవంతంగా లాక్కొని వారిని బంధిస్తున్నారు. గత రెండు రోజులుగా మా దేశం హమాస్ దాడిలో వందలాది మంది పౌరులను పోగొట్టుకుంది. ఇవన్నీ యుద్ధ నేరాలే' అని గిలాడ్ ఎర్డాన్ ఆందోళన వ్యక్తం చేశారు. ష్లోమి, షాచర్ అనే దంపతుల ఇంట్లోకి హమాస్ ఉగ్రవాదులు చొరబడి వారిని అతి కిరాతకంగా చంపేశారు. వీరి ఫోటోలను ఇజ్రాయెల్ ప్రభుత్వం సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసింది.' ఈ జంటను హమాస్ ఉగ్రవాదులు బలి తీసుకున్నారు.వీరి పిల్లలు ఇప్పుడు అనాథలయ్యారు. ఇలాంటి చిత్రాలను షేర్ చేయడం చాలా బాధాకరం. కానీ మాకు మరో అవకాశం లేదు. బాధితులు, వారి కుటుంబాల కోసం తప్పట్లేదు' అని రాసుకొచ్చింది. ఇదిలా ఉండగా, హమాస్ మిలిటెంట్లపై ఇజ్రాయెల్ ప్రతిదాడులను తీవ్రతరం చేసింది. గాజాలోని హమాస్ స్థావరాలపై బాంబుల వర్షం కురిపిస్తోంది. అటుఇజ్రాయెల్ లోనూ హమాస్ దాడులు కొనసాగుతున్నాయి. దీంతో ఇరువైపులా ప్రాణ నష్టం అంతకంతకూ పెరుగుతోంది.

---

# బుద్ధి మార్చుకోని ట్రూడో..యుఎఇతో 'భారత్' గురించి చర్చ!



**టొరంటో, అక్టోబరు 9:** ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య వెనుక భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ ఢిల్లీతో కయ్యానికి కాలుదువ్విన కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. 'చట్టాలను సమర్థించడం, గౌరవించడంపై ఆయన సామాజిక మాధ్యమాల్లో చేసిన పోస్ట్ ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచేలా ఉంది. అంతేకాకుండా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్‌తో 'భారత్–కెనడా దౌత్య వివాదం' గురించి చర్చించారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించడం విశేషం. 'యుఎఇ అధ్యక్షుడు మొహమ్మద్ బిన్ జాయెద్‌తో ఫోన్లో మాట్లాడాను. ఇజ్రాయెల్‌లో ప్రస్తుత పరిస్థితి గురించి మేం పరస్పరం ఆందోళన వ్యక్తం చేశాం. పౌరుల ప్రాణాలను రక్షించాల్సిన ఇజ్రాయెల్‌లో ప్రస్తుత పరిస్థితి గురించి మేం పరస్పరం ఆందోళన వ్యక్తం చేశాం. పౌరుల ప్రాణాలను రక్షించాల్సిన ఆవశ్యకత గురించి చర్చించాం. ఇక భారత్ అంశం, చట్టాలను సమర్థించడం, పరస్పరం గౌరవించుకోవడం వంటి అంశాల ప్రాముఖ్యతను గురించి కూడా మేం చర్చించుకున్నాం' అని ట్రూడో రాసుకొచ్చారు. నిజ్జర్ హత్యపై ట్రూడో చేసిన వ్యాఖ్యలతో భారత్–కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, ఈ ట్వీట్ ఇరు దేశాల మధ్య వివాదాన్ని మరింత పెంచేలా ఉంది. నిజ్జర్‌ను తమ దేశ పౌరుడని పేర్కొన్న ట్రూడో, కెనడా భూభాగంలో జరిగిన ఈ హత్యలో విదేశీ ప్రభుత్వాల ప్రమేయం తమ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమేనని వ్యాఖ్యానించారు. ఇప్పుడు చట్టాల గురించి భారత్‌నుద్దేశించి పరోక్ష వ్యాఖ్యలతో మరోసారి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నారు. కాగా ఇటీవల యుకే ప్రధాని రిషి సునాక్‌తోనూ ట్రూడో ఈ వివాదం గురించి చర్చించారు. 'భారత్‌లోని కెనడాదౌత్యవేత్తల తాజా పరిస్థితులను రిషి సునాక్‌కు జస్టిస్ ట్రూడో వివరించారు. ఈ క్రమంలోనే దౌత్య సంబంధాల విషయంలో వియన్నా కన్వెన్షన్ సూత్రాలు సహా సార్వభౌమాధికారం, చట్టపాలనను అన్ని దేశాలు గౌరవించాలనే వైఖరికి బ్రిటన్ కట్టుబడి ఉన్నట్లు సునాక్ పునరుద్ఘాటించారు. ఇరుదేశాల మధ్య పరిస్థితులు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు' అని డౌనింగ్ స్ట్రీట్ గత వారం తెలిపిన విషయం విదితమే.

---

# మయూర్ గ్రూప్‌పై ఐటి శాఖ దాడులు



**భువనేశ్వర్, అక్టోబరు 9:** యుపిలోని కాన్పూర్‌లో మయూర్ గ్రూప్‌పై ఆదాయపు పన్ను శాఖ ఆకస్మిక దాడులు జరిపింది. వరుసగా నాలుగో రోజు కూడా తనిఖీలు చేపట్టారు. ఈ దాడిలో దాదాపు 26 కిలోల బంగారం, రూ.4 కోట్లకుపైగా నగదు స్వాధీనం చేసుకున్నారు. రూ.41 కోట్ల పన్ను ఎగవేతకు ప్రయత్నించి మయూర్ గ్రూప్ యజమాని అడ్డంగా బుక్కయ్యాడు. మయూర్ గ్రూపులో జరిగిన సోదాల్లో ఆదాయపన్ను శాఖ అధికారులు కూడా ఉలిక్కిపడ్డారు. పన్ను ఎగవేతలో అంత పెద్ద మొత్తంలో నగదు, బంగారం దొరుకుతుందని వారు కూడా ఊహించలేదు. ఇప్పటికే 35 చోట్ల 150 మందికిపైగా అధికారులు దాడులు చేస్తున్నారు. 2019లో కూడా సాప్టాను ఉల్లంఘించిన కేసుల్లో కంపెనీ డైరెక్టర్లను అరెస్టు చేశారు. ఇప్పుడు మరోసారి రూ.41 కోట్ల పన్ను ఎగవేత కేసేఉ బయట పడింది. ఈ నగదు9ను అతడు ఓ సీక్రెట్ రూమ్ లో దాచినట్లు ఆదాయపు పన్ను శాఖ అధికారులు గుర్తించారు. అధికారులు గది కీని వెదికేందుకు నానాతంటాలు పడ్డారు. తాళం కీ కూడా మరో సీక్రెట్ ప్లేస్‌లో దాచినట్లు గుర్తించారు. అతను తాళం చెవిని ఓ కుండలో దాచాడు. ఐటి బృందం గది గోడలోని అద్దం డిజైన్‌లోని తాళాన్ని చొప్పించగా రహస్య గది తెరచుకుంది. కళ్లు చెదిరే సంపద చూసి ఐటి అధికారులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. దాదాపు 26 కిలోల బంగారం, 4.5 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు రూ.41 కోట్ల ఎస్ఎఫ్‌టిఎ( సౌత్ ఏసియన్ ఫ్రీ ట్రేడ్ ఏరియా) ఫీజు ఎగవేతకూడా ఈ కేసులో వెలుగు చూసింది. ఈ మొత్తం ఆపరేషన్‌లో అనేక అక్రమాలు, పన్ను ఎగవేతలు బయటపడ్డాయి. 50 మంది అధికారులు 35కిపైగా వేరువేరు చోట్ల ఏకకాలంలో ఈ దాడులు చేశారు. ఇందులో రూ.8 కోట్ల విలువైన 26.307 కిలోల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. రూ.4.53 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. సదరు కంపెనీ అక్రమ సంపాదనను దాచడానికి చాలా హైటెక్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించిందని తెలుసుకున్న అధికారులు ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్‌లను కూడా సీజ్ చేశారు. రూ.41కోట్ల పన్ను ఎగవేసినట్లు గుర్తించిన ఐటి అధికారులు గంటల తరబడి గ్రూప్ యజమానిని విచారించారు. ఈ క్రమంలో ఎంఎస్ కెపిఐఎల్ ద్వారా రూ.18 కోట్ల నకిలీ కొనుగోళ్లు వెలుగులోకి వచ్చాయి. పన్ను ఎగవేసేందుకు బోగస్ కొనుగోళ్లు జరిపారని, కోట్ల విలువైన కొనుగోళ్లు చూపిన సదరు కంపెనీ అందుకు సంబంధించిన పత్రాలను సమర్పించడంలో విఫలం అయింది. ప్రస్తుతం ఈ కంపెనీ వ్యవహారంపై ఐటి దాడులు కొనసాగుతున్నాయి.

---

# 4 నెలలు గడుస్తోన్నా.. ఇంకా మార్చురీలోనే 28 గుర్తుతెలియని మృతదేహాలు!



**భువనేశ్వర్, అక్టోబరు 9:** ఒడిశా మూడు రైళ్ల దుర్ఘటన ఇంకా కళ్లముందే కదలాడుతూనే ఉంది. దేశ రైల్వే చరిత్రలో అత్యంత ఘోర ప్రమాదంగా ఇండియన్ రైల్వే ఒడిశాలోని బహనాగ మూడు రైళ్ల యాక్సిడెంట్‌ను పేర్కొంది. ఈ యేడాది జూన్ 2వ తేదీన ఒడిశాలోకి బాలాసోర్ జిల్లాలోని బహనాగ బజార్ రైల్వేస్టేషన్ సమీపంలో మూడు రైళ్లు ఢీకొన్న విషయం విదితమే. ఈ ఘటనలో 297 మంది మరణించగా, 1100 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన జరిగి 4 నెలలు గడుస్తున్నా, ఇంకి 28 మృతదేహాలను గుర్తించలేదు. ప్రమాదం తర్వాత మృతదేహాలను భువనేశ్వర్‌లోని ఎయిమ్స్‌కు తరలించారు. వాటిల్లో 28 మృతదేహాలు ఇప్పటికీ మార్చురీలోనే ఉన్నాయి. ఈ మృతదేహాలను తొలగించే బాధ్యతలను రైల్వే విభాగం భువనేశ్వర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు అప్పగించింది. వీరిని శాస్త్రీయంగా ఖననం చేసేందుకు పౌర సంస్థ ప్రామాణిక కార్యాచరణ విధానాన్ని జారీచేసింది. ఆ మృతదేహాలకు సంబంధించిన వారు ఎవ్వరూ రాకపోవడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో అధికారులే ఆ 28 డెడ్‌బాడీస్‌కు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఎస్ఒపి జారీచేశారు. సిబిఐ అధికారుల సమక్షంలో మృతదేహాలను కార్పొరేషన్‌కు అప్పగిస్తామని, మంగళవారం అంత్యక్రియలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని బీఎమ్సీ మేయర్ సులోచన దాస్ మీడియాకు తెలిపారు. రైలు ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్న సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ మృతదేహాలకు శాస్త్రీయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించాలని కోరుతూ ఖుర్దా జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసింది. దీంతో బీఎమ్సీ ఈ మేరకు మృతదేహాల ఖననం ప్రక్రియను ప్రారంభించిందని అధికార వర్గాలు తెలిపాయి.

# బిజెపి తొలి జాబితాలో ఏడుగురు ఎంపిలకు చోటు

**న్యూఢిల్లీ, అక్టోబరు9:** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగడంతో రాజకీయ పార్టీలు ప్రచార వ్యూహాలకు పదునుపెట్టడం, అభ్యర్థుల ఎంపిక కసరత్తును వేగవంతం చేస్తున్నాయి. ఇక రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి సోమవారం అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. 41మంది అభ్యర్థులతో కూడిన ఈ జాబితాలో ఏడుగురు ఎంపిలకు చోటు కల్పించారు. అయితే ఈ జాబితాలో మాజీ సిఎం వసుంధర రాజే అనుయాయుల పేర్లు కనిపించలేదు.ఇక జాబితాలో ఎంపిలు రాజవర్ధన్ రాథోడ్,దియాకుమార్, బాబా బాలకాంత్, నరేంద్రకుమార్, భగీరథ చౌధరి, కిరోడిలాల్ మీనా, దేవిజ్ పటేల్‌ల పేర్లున్నాయి. విజయరాజె సింధియా అనుయాయులుగా పేరొందిన ఎమ్మెల్యే నర్పత్‌సింగ్ రాజ్వీ, రాజ్‌పాల్‌సింగ్ షెకావత్‌లకు తొలి జాబితాలో స్థానం లభించలేదు. రాజస్థాన్‌లోనవంబర్ 23న పోలింగ్ జరగనుండగా డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు.

---

# టోల్‌ట్యాక్స్ వసూళ్లు నిలిపివేయకపోతే టోల్ బూత్‌లు తగలబెడతాం : రాజ్‌ఠాక్రే



**ముంబయి, అక్టోబర్ 9:** మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధ్యక్షుడు రాజ్‌ఠాక్రే మహారాష్ట్ర ప్రభుత్వానికి వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో టోల్‌ట్యాక్స్ వసూళ్లను నిలిపివేయాలని సోమవారం డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ పార్టీ కార్యకర్తలు టోల్ బూత్‌లను తగలబెడతారని హెచ్చరించారు. అలాగే చిన్న వాహనదారుల నుంచి టోల్ కలెక్షన్లు అడ్డుకుంటారని చెప్పారు. కాగా, మీడియాతో మాట్లాడిన రాజ్‌ఠాక్రే, టోల్‌ట్యాక్స్ వసూళ్లు పెద్ద స్కామ్ అని ఆరోపించారు. ప్రతియేటా అవే కంపెనీలకు టోల్ వసూళ్ల కాంట్రాక్టులు ఎలా దక్కుతున్నాయని ప్రశ్నించారు. ఇప్పటికే రోడ్ ట్యాక్స్ చెల్లిస్తుండగా టోల్‌ట్యాక్స్ ఎందుకు చెల్లించాలి అని నిలదీశారు. ఈ డబ్బంతా ఎక్కడకు వెళుతోందని ప్రశ్నించారు. అయినప్పటికీ రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయని విమర్శించారు. చిన్న వాహనాలకు టోల్ ట్యాక్స్ ఎత్తివేస్తామంటూ అధికారంలో ఉన్న నాయకులు గతంలో ఇచ్చిన హామీల వీడియో క్లిప్‌లను ప్లే చేయాలంటూ తనదైన శైలిలో అనుచరులతో అన్నారు. మరోవైపు సిఎం ఏక్‌నాథ్ షిండేతో దీని గురించి తాను మాట్లాడతానని రాజ్‌ఠాక్రే తెలిపారు. ఆయన స్పందన చూసిన తర్వాత తమ పార్టీ కార్యకర్తలు రంగంలోకి దిగుతారని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని టోల్ బూత్‌ల వద్దకు వారు వెళ్తారని, చిన్న వాహనదారుల నుంచి టోల్ ట్యాక్స్ వసూలు చేయడాన్ని అడ్డుకుంటారని అన్నారు. ఒకవేళ ప్రభుత్వం తమ కార్యకర్తలపై చర్యలు తీసుకుంటే అప్పుడు టోల్‌బూత్‌లను తగలబెడతామని ఆయన హెచ్చరించారు.

---

# దేశంలో కులగణనకు సిడబ్ల్యుసి ఏకగ్రీవ మద్దతు

## కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** మరికొన్ని రోజుల్లో జరగనున్న 5 రాష్ట్రాల ఎన్నికలతోపాటు వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు ఉన్న వేళ కులగణన అంశం ప్రస్తుతం కీలకంగా మారింది. ఇటీవల బీహార్‌లో అధికారంలో ఉన్న నితీశ్‌కుమార్ ప్రభుత్వం ఆ రాష్ట్రంలో కులగణన చేపట్టి నివేదికను విడుదల చేసింది. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పలు రాష్ట్రాలు కులగణన చేపట్టేందుకు ముందుకు వస్తున్నాయి. ఒడిశాలో అధికారంలో ఉన్న నవీన్ పట్నాయక్ ప్రభుత్వం ఇప్పటికే ఒబిసి గణన చేపట్టగా, త్వరలోనే విడుదల చేస్తామని స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ కూడా కులగణన అంశాన్ని ప్రధాన అస్త్రంగా చేసుకుని బిజెపిని ఇరుకున పడేయాలని చూస్తోంది. అయితే కులగణన నిర్వహించేందుకు బిజెపి వ్యతిరేకం కావడంతో అదే తమ ఎన్నికల్లో ప్రధాన ఆయుధంగా మార్చుకోవాలని హస్తం పార్టీ యోచిస్తోంది. దేశంలో కులగణనకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. సిడబ్ల్యుసి తీసుకున్న ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అధికారికంగా ప్రకటించారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టడమనేది ప్రగతిశీలక, శక్తివంతమైన అడుగుగా ఆయన అభివర్ణించారు. ఇది కీలకమైన ముందడుగుగా చత్తీస్‌గఢ్, హిమాచల్‌ప్రదేశ్, రాజస్థాన్ ముఖ్యమంత్రులు అధ్యక్షతన ఎఐసిసి కార్యాలయంలో సోమవారం జరిగిన సిడబ్ల్యుసి సమావేశానంతరం రాహుల్‌గాంధీ మీడియాతో మాట్లాడుతూ, నాలుగు రాష్ట్రాల్లోని తమ ముఖ్యమంత్రులు కులగణనను కీలకంగా తీసుకుని దీనిపై తగు చర్యలు తీసుకుంటారని చెప్పారు. దేశవ్యాప్తంగా కులాల వారీ సర్వేను మోడీ నిర్వహించకపోవడాన్ని రాహుల్ తప్పుపట్టారు. తప్పుదారి పట్టించే వ్యూహాలతో కులాల సర్వే నిర్వహణకు మోడీ గండికొడుతున్నారని అన్నారు. కులగణనకు ఆయన సిద్ధంగా లేరు. మాకున్న నలుగురు ముఖ్యమంత్రులలో ముగ్గురు ఒబిసిలు ఉన్నారు. 10 మంది బిజెపి ఎంపిల్లో ఒక్కరే ఒబిసి క్యాట గిరికీ చెందినవారున్నారు. ఒబిసిల నుంచి బిజెపి సిఎంలు ఎందరు ఉన్నారు. ఒబిసిలకు మోడీ చేసిందేమీ లేదు. ప్రధానమైన సమస్యల నుంచి వారి దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు అని రాహుల్ అన్నారు.సిడబ్ల్యుసి సమావేశంలో ఖర్గేతోపాటు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, ప్రియాంకగాంధీ వాద్రా, రాహుల్ గాంధీ,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సిఎంలు, తదితరులు పాల్గొన్నారు.

---

# బిజెపి ఫేర్‌వెల్‌కు మోగిన నగారా: మల్లిఖార్జున ఖర్గే



**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** భారతీయ జనతాపార్టీ, ఆ పార్టీ భాగస్వాములకు ఉద్వాసన పలికేందుకు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నగారా మోగిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అన్నారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఎన్నికల కమిషన్ సోమవారం ప్రకటించగానే ఖర్గే సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో స్పందించారు. అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రకటనతో బిజెపి, దాని భాగస్వామ్య పార్టీల ఫేర్‌వెల్‌కు నగారా మోగింది. చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ, మిజోరాం ఓటర్ల ముందుకు కాంగ్రెస్ పార్టీ పూర్తి శక్తిసామర్థ్యాలతో వెళుతుంది. ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి అనేవి కాంగ్రెస్ పార్టీ ఇచ్చే గ్యారంటీలు అని ఆ ట్వీట్‌లో ఖర్గే తెలిపారు. 2024 ఎన్నికల్లో దేశంలో భారీ మార్పునకు ప్రజలు స్వీకారం చుట్టబోతున్నారని, అయిదు రాష్ట్రాల్లోనూ బిజెపిని అధికారం నుంచి తొలగించనున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత సూర్జేవాలా మీడియాతో మాట్లాడుతూ అన్నారు. మధ్యప్రదేశ్‌లోని 8.5 కోట్ల మంది ప్రజలు బిజెపిని ఇంటికి సాగనం పేందుకు సిద్ధంగా ఉన్నారని, శివరాజ్‌సింగ్ చౌహాన్ అలిసిపోయారని, రిటైర్డ్ కానున్నారని జోస్యం చెప్పారు. మధ్యప్రదేశ్‌లో 2018లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 114 సీట్లు గెలుచుకుని కమల్‌నాథ్ ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చింది. అయితే జ్యోతిరాదిత్యసింధియా, ఆయన విధేయులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడంతో ఆ పార్టీ ప్రభుత్వం మైనారిటీలో పడింది. సింధియా, ఆయన విధేయులు బిజెపిలో చేరడంతో 2020లో అసెంబ్లీలో బలపరీక్షకు ముందే కమల్‌నాథ్ రాజీనామా చేశారు.దీంతో శివరాజ్‌సింగ్ చౌహాన్ సారథ్యంలో బిజెపి తిరిగి అధికారంలోకి వచ్చింది. 230 స్థానాల మధ్యప్రదేశ్ అసెంబ్లీకి నవంబర్ 17న ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. చత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ తిరిగి 2018 తరహాలో విజయం సాధించాలనే పట్టుదలతోఉంది.కాగా ఈశాన్య రాష్ట్రమైన మిజోరంలో నవంబర్ 7న, తెలంగాణలో నవంబర్ 30న ఎన్నికలు జరగనున్నాయి.

# తెలంగాణకు పట్టిన పీడ వచ్చే నెల 30న విరగడ



**అవినీతి సొమ్ముతో గెలుపొందాలని కెసిఆర్ కుట్ర**

**ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చడానికి బిజెపి కూడా..**

**అర్థంకాని అసదుద్దీన్, అక్బరుద్దీన్ అసహనం**

**మీడియాతో మాట్లాడిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణకు పట్టిన పీడ 30నవంబర్‌న విరగ డవుతుందని తెలంగాణ విముక్తి కలిగే తేదిని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించిందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎన్నికల షెడ్యూల్ ప్రకటన వెలువడిన వెంటనే స్పందించారు. న్యూఢిల్లీలో సోమవారం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణకు మంచి రోజులు రాబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే విజయకేమిని ఉత్సాహంగా జరుపుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు రాబోతున్నాయని ఆమె అన్నారు. తెలంగాణలో గత తొమ్మిదేళ్లుగా కెసిఆర్ కుటుంబం లక్షకోట్లు కొల్లగొట్టిందని పదివేల ఎకరాల భూములు దురాక్రమణ చేశారని ఆయన ఆరోపించారు. సచివాలయం, అమరజ్యోతి స్థూప నిర్మాణంలో కూడా కెసిఆర్ కుటుంబం దోపిడి చేసిందని నిందించారు. అవినీతి సొమ్ముతో కెసిఆర్ గెలుపొందాలని కుట్రలు చేస్తున్నాడని రేవంత్‌రెడ్డి విమర్శించారు.కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ప్రకటించగానే కెసిఆర్ చలిజ్వరం వచ్చింది. కెసిఆర్ ఇక విశ్రాంతి తీసుకొనే సమయం ఆసన్నమైనది. ఆయన ఇక ఫాంహౌస్ నుంచి బయటకు రావాల్సిన అవసరంలేదు. తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో ఎవరిని గెలిపించాలో ఇప్పటికే ప్రజలు నిర్ణయానికి వచ్చారని అన్నారు. డిసెంబర్ నెలలో అద్భుతం జరగబోతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాబోతున్నదని రేవంత్ జోస్యం చెప్పారు. పదేళ్లలో కెసిఆర్ పాలనలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని ఆయన ఆవేదన చెందారు. కెసిఆర్ కుటుంబం మాత్రమే శ్రీమంతులైనారని ఆయన అన్నారు. ప్రజలకు ఒరిగింది ఏమి లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే ప్రతి మహిళకు 2,500 రూపాయలు నెలకు ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు.రూ.500కు గ్యాస్ సిలెండర్ అందిస్తామని చెప్పారు. ఇంటి నిర్మాణకు ఐదులక్షల రూపాయలు నగదు ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తాం. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణసౌకర్యం కల్పిస్తాం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం తో పదిలక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని అన్నారు. ప్రతి రైతుకు కౌలురైతుకు సంవత్సరానికి ప్రతి ఏటా 15వేల రూపాయలు అందిస్తాము. సంపద పెంచుతాం పేదలకు పంచుతాం ఇది మా కాంగ్రెస్ విధానం అని ఆయన చెప్పారు. అధికారం కోల్పోతున్నామన్న భయం బిల్లా రంగాలలో మొదలైంది అన్నారు. అందుకే స్థాయి లేకపోయినా సోనియా రాహుల్‌ను విమర్శిస్తున్నారు. బిల్లా రంగాలకు సూటిగా సవాల్ విసురుతున్నా 2014 నుంచి 2023 వరకు బిఆర్ఎస్ పాలనలో మీరు చేసిన అభివృద్ధితో మీరు చర్చకు రండి 2004నుంచి 2014 వరకు మేం చేసిన అభివృద్ధితో చర్చలకు వస్తాం తేది చెప్పండి అమరవీరుల స్తూపం వద్ద చర్చకు మేం సిద్ధం మీరు సిద్ధమా అని ప్రశ్నించారు. అక్బరోద్దీన్ అసదోద్దీన్ ఎందుకు అసహనం వ్యక్తం చేస్తున్నారో అర్థం కావట్లేదు అని అన్నారు. వారు ఎవరి పక్షాన నిలబడ్డారో ఎవరికి మద్దతుగా నిలుస్తారో తేల్చుకోవాలి అని అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చేందుకు బిజెపి ప్రయత్నంచేస్తున్నది, 2018న బిజెపి చేసింది కూడా ఇదే అని ఆయన అన్నారు. బిజెపి బిఆర్ఎస్ ఫెవికల్ బంధం ప్రజలకు అర్థమైంది కాంగ్రెస్ గెలుపును అడ్డుకునేందుకే బిజెపి బిఆర్ఎస్ డ్రామాలు చేస్తున్నాయి అని రేవంత్ ఖాయమంచెప్పారు. 105 నియోజకవర్గాల్లో 2018లో డిపాజిట్లు కోల్పోయిన పార్టీ బిజెపి అని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ బిజెపి కుట్రలు తిప్పికొట్టాల్సిన బాధ్యత ప్రతి తెలంగాణ బిడ్డపై ఉంది అని ఆయన అన్నారు.

**కల్వకుంట్ల స్కామ్‌కి కౌంట్‌డౌన్**

కల్వకుంట్ల స్కామ్‌కి ఇక కౌంట్‌డౌన్ ప్రారంభమైందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 'ఎక్స్' వేదికపై ట్వీట్ చేశారు. ఇదీ దగాపడిన యువత ఆగ్రహానికి అన్నదాత కన్నెర చేస్తూ చెప్పున్న కౌంట్ డౌన్. మోసపోయిన దళితుడు, రక్షణలేని ఆడకూతురు చెప్పున్న కౌంట్‌డౌన్‌ఇది. ఇది కన్నీళ్లు పెట్టిన సర్కార్ బడి చిన్నారి పింఛన్ కోసం కాళ్లరిగేలా తిరగబడిన పెద్ద మనిషి చెప్పున్న కౌంట్ డౌన్. ఇది నిలువ నీడలేని పేద కుటుంబం, నిరుద్యోగ మేధావి వర్గం నినదిస్తున్నకౌంట్‌డౌన్ . ఈ 52రోజులు కౌంట్‌డౌన్ నాలుగు కోట్ల ప్రజలు మీ నియంతసర్కార్ కు రాస్తున్న మరణశాసనం.



## ఓటు ఆయుధంతో అధికార పార్టీని ఓడించండి

### బిఎస్‌పి అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపు

**హైదరాబాద (గన్‌ఫౌండ్రి), అక్టోబరు 9, ప్రభాతవార్త:** దొరల పాలనను తరిమికొట్టి, కాన్షీరాం పోరాటబాటలో బహుజన తెలంగాణను సాధించుకుని ప్రగతి భవన్‌పై నీలా జెండాను ఎగుర వేసేందుకు ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని బహుజనులకు తెలంగాణ బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపు నిచ్చారు.నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో సోమవారం కాన్షీరాం 17వ వర్ధంతి సభలో బిఎస్‌పి ఎన్నికల నగరాను ఏర్పాటు చేసింది. ముందుగా కాన్షీరాం చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో నలుమూల నుండి పెద్దఎత్తున బహుజనులు తరలి రావడంతో అధికార పార్టీకి చెమ్మటలు పడుతున్నాయన్నారు. ఎన్నో సంవత్సరాల కల బహుజన్ సమాజ్‌తో తీరనున్నందన్నారు. గడిల పాలనను ఓటు అనే ఆయుధంతో తరిమి కొట్టాల న్నారు. రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతంజీ మాట్లాడుతూ తెలంగాణలో బహుజన సమాజం రావాలంటే బిఎస్‌పి అభ్యర్థుల ఏనుగు గుర్తుకు ఓటు వేయాలన్నారు. మొదటి దఫాలో ప్రకటిం చిన 20 మంది బిఎస్‌పి అభ్యర్థులు ప్రసంగించారు. మరో 90సీట్లకు త్వరలోనే అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి బిఎస్‌పి నాయకులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలను మోసం చేస్తున్న పార్టీలను ఓటుతో ఓడించాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు దయానంద్, బిఎస్‌పి కోఆర్డినేటర్ మంద ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఎన్నిక వివాదం

## తీర్పు నేటికి వాయిదా

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** మంత్రి శ్రీనివాసగౌడ్ ఎన్నిక వివాదంపై తీర్పు వాయిదా పడింది. ఈ మేరకు తీర్పును మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు రాష్ట్ర హైకోర్టు వెల్లడించింది. శ్రీనివాసగౌడ్ ఎన్నిక చెల్లదంటూ 2019లో మహబూబ్‌నగర్‌కు చెందిన రాఘవేంద్రరాజు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. శ్రీనివాసగౌడ్ 2018లో ఎన్నికల సందర్భంగా సమర్పించిన అఫిడవిట్‌లో తన ఆస్తులు, అప్పుల గురించి తప్పుడు సమాచారం అందించారని రాఘవేంద్రరాజు హైకోర్టులో పిటిషన్ వేశారు. దీంతో ఆయనను ఎమ్మెల్యేగా అనర్హునిగా ప్రకటించాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. ఎన్నికల అఫిడవిట్‌ను ఒకసారి రిటర్నింగ్ అధికారికి సమర్పించి మళ్లీ వెనక్కి తీసుకుని సవరించి అందజేశారని పేర్కొన్నారు. ఇది చట్టవిరుద్ధమనీ, ఆయన ఎన్నికను రద్దు చేయాలని పిటిషనర్ న్యాయస్థానాన్ని కోరారు.



## మిషన్ భగీరథ వైస్‌చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఉప్పల వెంకటేష్

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైఎస్ చైర్మన్ పదవీబాధ్యతలను ఉప్పల్ వెంకటేష్ స్వీకరించారు. సోమవారం ఎర్రమంజిల్‌లోని మిషన్ భగీరథ ప్రధాన కార్యాలయంలో మిషన్ భగీరథ ఈఎన్‌సి కృపాకర్‌రెడ్డి సమక్షంలో ఉదయం 11గంటలకు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ మిషన్‌భగీరథకు వైఎస్ చైర్మన్‌గా నియమించడం ఎంతో సంతోషంగా ఉందని, తనను వైఎస్ చైర్మన్‌గా నియమించినందుకు సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌కు ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, రాష్ట్ర ఎవిఓపిపిఎ అధ్యక్షులు మలిపెద్ది సురేష్‌లుతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## కామ్రేడ్లకు చెరో రెండు సీట్లు!

### అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్సీలు ఇస్తామంటున్న కాంగ్రెస్

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీతో కమ్యూనిస్టుల పొత్తుల అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. రాష్ట్రంలో సీపీఐ, సీపీఎం పార్టీలకు కాంగ్రెస్ చెరి రెండు సీట్లను ఇవ్వడానికి కాంగ్రెస్ సుముఖంగా ఉంది. అయితే తమకు కనీసం చెరో మూడు స్థానాలు ఇవ్వాలని కమ్యూనిస్టులు పట్టుబడుతున్నారు. మొదటిసారిగా కమ్యూనిస్టులతో చర్చలు జరిగిన సమయంలో కేవలం ఒక్కో సీటు మాత్రమే ఇస్తామని కాంగ్రెస్ చెప్పింది. ఆ తరువాత చెరో సీట్లు ఇవ్వడానికి కాంగ్రెస్ నేతలు సిద్ధమయ్యారు. వాస్తవంగా ఉభయ కమ్యూనిస్టు పార్టీలు కాంగ్రెస్‌తో పొత్తులపై చర్చల సందర్భంగా రెండు పార్టీలు కూడా తమకు చెరో 5 స్థానాలను కేటాయించాలని కోరాయి. అయితే చెరి 5 స్థానాలు ఇవ్వడానికి కాంగ్రెస్ సుముఖంగా లేకపోవడంతో కమ్యూనిస్టులు తమకు కనీసం చెరో 3 స్థానాలను కేటాయించాలని కాంగ్రెస్‌ను కోరాయి. అయితే కాంగ్రెస్ మాత్రం సీపీఐ, సీపీఎం పార్టీలకు చెరో రెండు సీట్లు ఇవ్వడానికి ఎటువంటి అభ్యంతరం లేదని స్పష్టం చేసింది. మూడు సీట్ల గురించి ప్రస్తుతం కాంగ్రెస్, కమ్యూనిస్టుల మధ్య చర్చలు మధ్యలో నిలిచిపోయాయి. తాఉ అధికారంలోకి వచ్చిన తరువాత మరో రెండు ఎమ్మెల్సీ ను ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఒప్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. అయితే సీపీఎం, సీపీఐ నేతలతో కాంగ్రెస్ నాయకులు ఈ ఆదివారం లోపు మరోసారి చర్చలు జరిపి పొత్తులను ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ పొత్తుల సమయంలోనే ఇరువురు పూర్తిస్థాయిలో చర్చించి పొత్తులకు సంబంధించిన సీట్లను ఫైనల్ చేయనున్నారు. సీపీఎం మిర్యాలగూడ, భద్రాచలం, ఇబ్రహీంపట్నం, పాలేరు, మధిర నియోజకవర్గాలను ఇవ్వాలని కోరింది. వాటిలో మిర్యాలగూ, భద్రాచలం నియోజకవర్గాలను సీపీఎంకు కేటాయించాలని నిర్ణయించినట్టు సమాచారం. అయితే భద్రాచలంలో కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ సీటు అయినప్పటికీ అక్కడ గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి పొడెం వీరయ్యను పినపాక నియోజకవర్గానికి పంపాలని కాంగ్రెస్ నిర్ణయించినట్టుగా తెలిసింది. సీపీఐ కూడా 5 సీట్లను కోరింది. ఖమ్మంలోని కొత్తగూడెం, వైరా అసెంబ్లీ స్థానాలతోపాటు నల్లగొండలోని మునుగోడు, ఆదిలాబాద్ జిల్లాలో బెల్లంపల్లి, కరీంనగర్ జిల్లాలో హుస్నాబాద్ అసెంబ్లీ స్థానాలను సీపీఐ కోరుతోంది. అయితే ఖమ్మంలో రెండు సీట్లను ఇవ్వలేమని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. కొత్తగూడెం ఒక్క సీటు అలాగే నల్లగొండలోని మునుగోడు సీటును ఇవ్వడానికి కాంగ్రెస్ సుముఖంగా ఉన్నట్టు చెప్పింది. అయితే వాటితోపాటు హుస్నాబాద్ సీటును కూడా ఇవ్వాలని సీపీఐ పట్టుబడుతోంది. ఆదివారం లోపు కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీల చర్చలు కొలిక్కివచ్చే అవకాశం ఉంటుందని ఇరు పార్టీల నేతలు చెబుతున్నారు కమ్యూనిస్టులు కోరినన్ని సీట్లు ఇవ్వకపోయినప్పటికీ వారికి నష్టం జరగకుండా తగినవిధంగా కాంగ్రెస్ చర్చలు జరుగుతాయని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

# బతుకమ్మ, దసరాకు టిఎస్ఆర్టీసి సన్నద్ధం

**పోలీస్, రవాణా శాఖల అధికారులతో సమన్వయ సమావేశం**

**వైట్ నంబర్‌ప్లేట్ వాహనాల్లో ప్రయాణించొద్దు : విసి సజ్జనార్**



**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** బతుకమ్మ, దసరా పండుగలకు ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) పూర్తి స్థాయిలో సిద్ధమైంది. ఈనెల 13 నుంచి 24 వ తేదీ వరకు 5265 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిన సంస్థ ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తోంది. అందులో భాగంగానే సోమవారం హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో సోమవారం టీఎస్ఆర్టీసీ ఎండి వీసీ సజ్జన్నార్ అధ్యక్షతన పోలీస్, రవాణా శాఖ అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సజ్జన్నార్ మాట్లాడుతూ టీఎస్ఆర్టీసీకి పోలీసు, రవాణా శాఖలు ఎంతగానో సహకరిస్తున్నాయనీ, ముఖ్యంగా పండుగల విషయంలో సంస్థ ఉద్యోగులతో కలసి వారు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. సంస్థకు వస్తోన్న ఫలితాల్లో పోలీస్, రవాణా శాఖల పాత్ర కూడా ఉందనీ, గతంలో మాదిరిగానే ఈ దసరాకు ఆయా శాఖలు సహకరించాలని కోరారు. బతుకమ్మ, దసరా పండుగలకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామనీ, ఈనెల 20 నుంచి 23 వరకు రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉండటంతో ఆ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచుతున్నట్లు వెల్లడించారు. గత దసరా కన్నా ఈసారి అదనంగా దాదాపు 1000 బస్సులను అదనంగా తిప్పుతున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ప్రయాణికులు వైట్ నంబర్‌ప్లేట్ కలిగిన ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణిం చవద్దని సూచించారు.

ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్‌రోడ్, ఎల్బీనగర్, ఆరాంఘర్, కూకట్‌పల్లి, గచ్చిబౌలి, బోయిన్‌పల్లి, జగద్గిరిగుట్ట, సుచిత్ర, ఐఎస్ సదన్, బోరబండ, శంషాబాద్‌లలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. బతుకమ్మ, దసరా ప్రత్యేక సర్వీసులలో ముందస్తు రిజర్వేషన్‌ను సంస్థ అధికారిక వెబ్‌సైట్‌లో చేసుకోవాలని కోరారు. దసరా స్పెషల్ సర్వీసులకు సంబంధించి పూర్తి సమాచారం కోసం టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్లను సంప్రదించాలని ఈ సందర్భంగా సజ్జనార్ కోరారు.

# విలీనం తప్ప గత్యంతరం లేదా?

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ పరిస్థితి ఏమిటి? కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలంటూ పలు సార్లు ప్రతిపాదనలు చేసినా ఫలితం లేదు. ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్‌ను ప్రకటించింది. కానీ వైఎస్సార్ తెలంగాణ పార్టీ నుంచి ఉలుకుపలుకు లేదు. పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై నేతలు మండిపడుతున్నారు. తమకు భవిష్యత్తు ఉంటుందని పార్టీలోకి వస్తే, పార్టీనే మూసేసే స్థితికి వచ్చిందంటూ మండిపడుతున్నారు. ఇటీవల కాలంలో షర్మిల చేస్తున్న

**ఆ ప్రకటనతో వైఎస్సార్‌టిపికి దూరమవుతున్న నేతలు**

**డెడ్‌లైన్ దాటినా కాంగ్రెస్ నుంచి స్పందన కరవు**

**పార్టీని నడపలేని పరిస్థితి ఏర్పడిందా?**

ప్రకటనలు నేతలను, కార్యకర్తలను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీలతో విలీనానికి సంబంధించి డెడ్‌లైన్ విధించింది. కానీ అక్కడి నుంచి ఎవరూ స్పందించడం లేదు. అయితే ఏం చేయాలన్నదానిపై స్పష్టత లేదు. తెలంగాణలో వైఎస్ఆర్ వారతసత్వపు రాజకీయ ముద్ర చూపించాలనే ఆశతో పార్టీ స్థాపించి, ప్రస్తుతం కొనసాగిస్తున్న షర్మిల కాంగ్రెస్‌లో విలీనం చేయాలనుకున్న ఆలోచన లాభం చేస్తుందా? నష్టం చేస్తుందా అన్న అంశాలపై ప్రస్తుతం చర్చ జరుగుతుంది. పార్టీ నడపలేక మూసేస్తుందంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

పార్టీని ప్రారంభించిన రోజులలో సిఎం కెసిఆర్‌తో పాటు అన్ని పార్టీలపై దాడికి దిగిన షర్మిల ప్రస్తుతం ట్విట్టర్‌లపై పరిమితం అయిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతుతున్నాయి. తానొక్కతే కెసిఆర్‌ను మట్టికరిపిస్తానని, తన పార్టీని అధికారంలోకి తీసుకుని వస్తానంటూ ఆర్భాటపు ప్రకటన చేశారు. కానీ నేడు పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. తాను అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు కష్టాలుండవని, ఉద్యోగులకు మంచి రోజులని, ఉద్యమకారులను ప్రాధాన్యత ఉంటుందని, వ్యవసాయాన్ని లాభసాటిగా చేస్తానని ఎంతో ఆర్భాటపు ప్రకటనలు చేశారు. ఇప్పుడు విలీనం ప్రకటనతో షర్మిల మాటలు గాలిమాటలుగానే మిగిలిపోయాయన్నది స్పష్టంగా తేలిపోయింది. కాంగ్రెస్ పార్టీలో విలీనం అయ్యేందుకు ఎప్పుడు అనుమతి ఇస్తారో అన్నదానిపై షర్మిల ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

పార్టీ విలీనంపై కాంగ్రెస్ పార్టీ నుంచి ఎలాంటి స్పందన రావడం లేదు. ఇప్పుడు ఏం చేయాలన్నది షర్మిలకు తోచడం లేదని పలువురు నేతలు అంటున్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌ను రెండు మూడు సార్లు కలిసింది. మొదటి సారి కలిసినప్పుడు కాంగ్రెస్ పార్టీలో విలీనం అవుతుందని అందరూ భావించారు. అలాంటిది ఏమీ ఉండదంటూ షర్మిల ప్రకటించారు. ఆ తరువాత ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీతో భేటి అవ్వడంతో పార్టీ విలీనం తప్పదని తేలిపోయింది. ఆ తరువాత షర్మిల కాంగ్రెస్ పార్టీకి డెడ్‌లైన్ విధించింది. సెప్టెంబరు 30వ తేది వరకు కాంగ్రెస్‌కు డెడ్‌లైన్ విధించింది.

సెప్టెంబరు 30వ తేది తరువాత ఎలాంటి స్పందన రాకపోతే ఒంటరిగానే పోటీచేస్తానని ప్రకటించింది. అయితే కాంగ్రెస్ పార్టీ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో ఒంటరిగా బరిలోకి దిగుతుందా? లేదంటే ? సొంతగా పోటీ అన్న విషయాలు పార్టీలోని కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తున్నాయి. అయితే విలీనానికి షర్మిల మొగ్గుచూపుతుంది. అయితే షర్మిల సొంత పార్టీని నడపలేకపోతుందని, అందుకే విలీనానికి వెంపార్లడుతుందన్న అంశం పార్టీ నేతలతో పాటు కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తుంది. ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ పిలుస్తుందా? ఎప్పుడు విలీనం చేద్దామా అన్నదానికి షర్మిల ఎదురుచూడటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

# ప్రభుత్వరంగ బ్యాంకులకు 12 మంది ఇడిల నియామకం

- చీఫ్ జనరల్ మేనేజర్, జనరల్ మేనేజర్లకు పదోన్నతులు
- కేంద్ర కేబినెట్ అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆమోదముద్ర

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** దేశంలోని పలు ప్రభుత్వ రంగ బ్యాంకులకు ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ల (ఇడి) నియామకానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం వివిధ బ్యాంకుల్లో చీఫ్ జనరల్ మేనేజర్లు, జనరల్ మేనేజర్లుగా పనిచేస్తున్న వారికి పదోన్నతులు కల్పించి వారిని ఎగ్జిక్యూటివ్ డైరక్టర్లుగా నియమించినట్లు సమాచారం. ఈ మేరకు కేబినెట్ అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆమోద ముద్ర వేసినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. అధికారవర్గాల వివరాల ప్రకారం ప్రస్తుతం బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న సంజయ్‌రుద్రను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరక్టరుగా నియమితులయ్యారు. అదే బ్యాంకు నుండి మరో జనరల్ మేనేజర్ విజయ్‌కుమార్ కాంబ్లే యూకో బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరక్టరుగా నియమించగా, కెనరా బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్‌గా వ్యవహరిస్తున్న భవేంద్రకుమార్‌ను అదే బ్యాంకునకు ఎగ్జిక్యూటివ్ డైరక్టరుగా పదోన్నతి కల్పించారు. అలాగే పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో చీఫ్ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న బిభుప్రసాద్ మహాపాత్రాను అదే బ్యాంకులో ఎగ్జిక్యూటివ్ డైరక్టరుగాను, జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న రవిమెహ్రాను పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకకు ఎగ్జిక్యూటివ్ డైరక్టరుగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ రాజీవ్ మిశ్రాను బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఎగ్జిక్యూటివ్ డైరక్టరుగా, బ్యాంక్ ఆఫ్ బరోడాలో చీఫ్ జనరల్ ఏనేజర్ బ్రజేశ్‌కుమార్‌సింగ్ ఇండియన్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరక్టరుగా నియమితులయ్యారు. వచ్చే ఏడాది మార్చి నెలలో ఈయన బాధ్యతలు చేపట్టనున్నారు. అదేవిధంగా ఇండియన్ బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ రోహిత్‌రిషిని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు ఎగ్జిక్యూటివ్ డైరక్టరుగా నియమించారు. ఈయన వచ్చే నెల నవంబరులో బాధ్యతలు చేపట్టనున్నారు. వీరితోపాటు బ్యాంక్ ఆఫ్ బరోడాకు లాల్‌సింగ్, ఇండియన్ బ్యాంక్‌కు శివ్ భజరంగ్‌సింగ్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు మహీంద్రదోహారే, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌కు ధనరాజ్‌ను ఎగ్జిక్యూటివ్ డైరక్టర్లుగా నియమించింది.

## ఈ యేడాదే తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఖాయం

### నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** తెలంగాణ ఎన్నికలలో వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని నిజామబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 25 సీట్లు వచ్చినా...60 సీట్లు వచ్చినా తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కామారెడ్డితో సహా ఆర్మూర్, కోరుట్లా పార్టీ ఎక్కడ నుంచి పోటీ చేయమంటే అక్కడ నుంచి పోటీకి తాను సిద్ధమన్నారు. బిఆర్ఎస్‌తో కలిసి బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే ప్రసక్తే లేదన్నారు. కెసిఆర్‌తో కలిసే ప్రసక్తి లేదని స్వయంగా ప్రధాని మోడి చెప్పారని గుర్తు చేశారు. తెలంగాణలో ఎన్నికల ప్రచారానికి బిజెపి అగ్రనేతలు రాబోతున్నారన్నారు.

## ముగ్గురు వ్యవసాయ అధికారులపై వేటు

### యూరియా కొరతపై దర్యాప్తు

### నిల్వలపై తప్పడు నివేదికలు

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** తెలంగాణలో యూరియా కొరత విషయంలో దర్యాప్తు కొనసాగుతోంది. నిల్వలు ఉన్నా కొరత ఎందుకు ఏర్పడిందనేదానిపై వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు విచారణ చేస్తున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే వ్యవసాయ అధికారులపై వేటు పడింది. రాష్ట్రంలోని నల్లగొండ జిల్లాలో యూరియా కొరత రిపోర్టుల అంశంపై వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు దర్యాప్తు జరుగుతోంది. యూరియా కొరత ఉందని నల్లగొండ జిల్లాల్లోని పలు మండలాల్లో ఇటీవల కాలంలో రైతులు ఆందోళన చేశారు. అయితే ఎలాంటి యూరియా కొరత లేదని 14 వేల టన్నుల యూరియా నిల్వ ఉందంటూ వ్యవసాయ శాఖ కమిషనర్‌కు నల్లగొండ జిల్లా అధికారులు నివేదికను సమర్పించారు. మరోపక్క యూరియా కొరతపై రైతులు చేసిన ఆందోళనలపై జిల్లా కలెక్టరు విచారణ జరిపారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారితో కలిసి కలెక్టరు జిల్లాలోని సంబంధిత ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, ఎరువుల డీలర్లు, వ్యాపారుల వద్ద ఉన్న యూరియా నిల్వలను క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. కేవలం కేవలం అధికారుల సమన్వయ లోపం కారణంగా రైతులు ఆందోళనలు చేశారంటూ జిల్లా కలెక్టరు ఉన్నతాధికారులకు నివేదిక పంపించారు. కేవలం 2 వేల టన్నుల యూరియా మాత్రమే ఉన్నట్లు గుర్తించి ఆ మేరకు నివేదికలో ఈ విషయాన్ని పేర్కొన్నారు. అయితే అధికారులు యూరియా 14 వేల టన్నులు ఉందంటూ తప్పుడు నివేదికలు అందించడాన్ని సంబంధిత వ్యవసాయ శాఖ కమిషనర్ సీరియస్‌గా తీసుకున్నారు. అంతేకాకుండా నివేదిక అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో నల్లగొండ జిల్లా దేవరకొండ ఏడీఏ వీరప్ప, జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ టెక్నికల్ ఏవోపి గిరిప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రవికుమార్‌లను సస్పెండ్ చేశారు. ప్రస్తుతం తప్పుడు నివేదికల అంశంపై వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల దర్యాప్తు కొనసాగుతోంది. ఇది పూర్తయితే మరికొందరిపై వేటు పడే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## బొగ్గు గని దీపావళి బోనస్‌కు కోల్ ఇండియా గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** బొగ్గు గని కార్మికులకు దీపావళి బోనస్ చెల్లించేందుకు కోల్ ఇండియా లిమిటెడ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోల్ ఇండియా యాజమాన్యం, జాతీయ కార్మిక సంఘాల మధ్య తాజాగా జరిగిన చర్చల్లో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా సింగరేణి కార్మికులకు 85 వేల రూపాయల చొప్పున దీపావళి బోనస్‌ను చెల్లించేందుకు అంగీకారం కుదిరింది. గత ఏడాది సింగరేణి కార్మికులకు 76,500 రూపాయల చొప్పున బోనస్ చెల్లించగా, ఈ ఏడాది దీపావళికి 85 వేల రూపాయలు చెల్లించేందుకు కోల్ ఇండియా యాజమాన్యం అనుమతినిచ్చింది.

## 19న చార్మినార్ వద్ద రాజీవ్‌గాంధీ 'సద్భావన'

### మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ వెంటనే అమలుపరచండి

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** రాజీవ్‌గాంధీ సద్భావన కార్యక్రమాలు ఈనెల 19న చార్మినార్ వద్ద చేపట్టడం జరుగుతుందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ తెలిపారు. గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన సోమవారం మాట్లాడుతూ సమాజంలో విశిష్ట సేవలు అందించిన వారికి అవార్డులు అందిస్తామని ఆయన తెలిపారు. కేంద్ర ఎన్నికల కమీషన్ తెలంగాణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది కావున ఈరోజు నుంచి ఎన్నికల కోడ్ ఆఫ్ కాండక్ట్ స్టార్ట్ అయిందని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఖర్చులతో ఏర్పాటు చేసిన ప్రచార హోర్డింగ్ ఇతర ప్రచారాలు అన్ని వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాలపై ప్రధాన మంత్రి మోదీ, ముఖ్యమంత్రి ఫోటోలతో ఉండే ప్రచారాలను తొలగించాలని కోరారు. రాజకీయపార్టీలకు ప్రచారంలో సమాన అవకాశాలు కల్పించాలని ఆయన ఎన్నికల సంఘంకు విజ్ఞప్తి చేశారు.ఓటర్ల జాబితా లోపరహితంగా అత్యంత చక్కగా తయారించామని ఎన్నికల అధికారులు చెబుతున్నారు కానీ ఓటర్ల జాబితాలో చాలా వరకు తప్పులు ఉన్నాయి. స్పెషల్ సమ్మరి ఓటర్ల పరిశీలన అంటే ఇంటింటికి తిరిగి పరిశీలించాలని ఆయనఅన్నారు.

# కాంగ్రెస్‌లో వేగం పెంచిన గెలుపు గుర్రాల వేట

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** తెలంగాణ ఎన్నికల షెడ్యూల్డ్ కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీ గెలుపు గుర్రాల ఎంపిక కోసం వేట వేగం పెంచింది. ఆఖరి బస్సు మిస్ కావొద్దని సామాజిక సమతుల్యత అనే ఒట్టు తీసి గట్టున పెట్టి బలమైన అభ్యర్థులు మాత్రమే బరిలో నిలపడానికి అదిష్ఠానం మానసికంగా సిద్ధమైంది. గెలుపు గుర్రాలే ప్రామాణికంగా అభ్యర్థుల ఎంపిక జరుగ బోతుండటంతో హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో టికెట్టు తమకే లభిస్తుందని బలంగా ఆశించేవారికి చివరి క్షణాల్లో శూన్యహస్తం చూపే అవకాశం లేకపోలేదని పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. తెలంగాణలో అధికారం ఎలాగైనా సాధించాలని కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక అనే తొలి ఘట్టం రాజీపడని రీతిలో చేపడుతోన్నది. పరిచయాలు, బంధుత్వం, డబ్బులు, కులాలు మతాల్లాంటి వాటిని పరిగణలోకి తీసుకోకుండా గెలుపుగీటురాయి కి మాత్రమే అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. భారత రాష్ట్ర సమితి అధినేత చంద్రశేఖర్‌రావు వ్యూహాలను కూడా తట్టుకొని నిలబడగలిగే రీతిలో వున్న వారికి టికెట్టు ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తున్నది. పార్టీలోకి ఎపుడొచ్చామన్నది కాకుండా ప్రత్యర్థులను చిత్తు చేయగలిగే వారుంటే బి ఫారం ఇవ్వాలని నిర్ణయంకు దాదాపు వచ్చినట్లు తెలిసింది. సామాజిక అంశాలతో పాటు, స్థానిక రాజకీయ పరిస్థితులు సర్వేలు ఆధారం చేసుకుని పార్టీ టికెట్లు కేటాయింపు జరుగుతున్నట్లు కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ వెల్లడించింది. కాంగ్రెస్‌కు ఇప్పటికి 15 నియోజక వర్గాల్లో బలమైన అభ్యర్థులు లేరని గుర్తించినట్లు తెలుస్తోంది.

## ప్రత్యర్థులను చిత్తుచేసే అభ్యర్థుల కోసం వెతుకులాట

## బరిలో బలమైన వారిని దింపనున్న పార్టీ

## 46 చోట్ల గట్టి అభ్యర్థుల రాకకోసం ఎదురుచూపులు

హైదారబాద్ నగరంలో 31 నియోజకవర్గాల్లో ప్రత్యర్థులను చిత్తు చేయగల సరైన అభ్యర్థులు లేరని కాంగ్రెస్‌లో అంతర్గతంగా అధినాయకత్వం మదపడుతోందని కాంగ్రెస్ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. ఇతర పార్టీల నుంచి వచ్చేవారి కోసం కాంగ్రెస్ వేచి చూస్తున్నది. హైదరబాద్ పార్లమెంట్ పరిధి కార్వాన్, గోషామహల్, చార్మినార్, చాంద్రాయణగుట్ట, యాకుత్‌పుర, మలక్‌పేట ఏడు నియోజకవర్గాల్లో ఎంఐఎం మాత్రమే గెలిచే అవకాశం వుందని కాంగ్రెస్ రాజకీయ విశ్లేషకులు స్థిరమైన అభిప్రాయం వ్యక్తీకరణచేస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం మలక్‌పేట, గోషామహల్ నియోజకవర్గాల్లో జెండా ఎగురవేయటమే లక్ష్యంగా కాంగ్రెస్ పావులు కదుపుతోంది. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ముషిరాబాద్, జూబ్లీహిల్స్, నాంపల్లి, నియోజకవర్గాలు మినహాయిస్తే అంబర్‌పేట, ఖైరతాబాద్, సనత్‌నగర్, సికింద్రాబాద్, నాలుగు నియోజకవర్గాల్లో అభ్యర్థులు వున్నప్పటికి బలమైన అభ్యర్థులు కాంగ్రెస్‌కు లేరని పార్టీ అంతర్గత చర్చల సారాంశంగా వ్యక్తం అవుతున్నట్లు తెలుస్తుంది.

మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో కూకట్‌పల్లి, సికింద్రాబాద్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లో సరైన అభ్యర్థులు లేరు. ఎల్‌బినగర్ సిట్టింగ్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని ఢీకొట్టడానికి ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీ బలమైన అభ్యర్థిగా కాంగ్రెస్ నాయకత్వం వూహించుకొంటున్నది. ఇక్కడ మల్‌రెడ్డి రాంరెడ్డి, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డిలు మధుయాష్కీకి టికెట్టు ఇవ్వకూడదని పట్టుబడుతున్నారు. మధుయాష్కీకి టికెట్టు ఇవ్వడానికి అదిష్ఠానం దాదాపు మానసికంగా సన్నద్ధమైంది. పోటీ పడుతున్న అందరికి రేపు అధికారంలోకి రాగానే ఉన్నతస్థాయిలో మంచి అవకాశాలు కల్పిస్తామని హామి అదిష్ఠానంఇచ్చింది. చేవెళ్ళ పరిధిలో పరిగి, తాండూర్, వికరాబాద్ నియోజకవర్గాల్లో బలమైన అభ్యర్థులు వున్నారు. మహేశ్వరంలో పారిజాత నర్సింహారెడ్డి బరిలో నిలుపాలని భావిస్తున్నారు. మరింత బలమైన నాయకులు ఎవరైనా వస్తే వారికి కూడా అవకాశం ఇస్తారు. రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, చేవెళ్ళ నియోజకవర్గాల్లో అధికార పార్టీకి గట్టి పోటీ ఇచ్చే అభ్యర్థులు కాంగ్రెస్‌లో లేరు . భువనగరి నియోజకవర్గంలో తుంగతుర్తి, మునుగోడు, సరైన అభ్యర్థులు లేరి కాంగ్రెస్ అదిష్ఠానం అంచనావేస్తున్నది. మునుగోడులో పాల్వాయి స్రవంతి, కృష్ణారెడ్డి, కైలాస్ టికెట్టు కావాలంటున్నారు. బిజెపి నుంచో బిఆర్‌ఎస్ నుంచో బలమైన అభ్యర్థి రావాలని ఎదురు చూస్తున్నారు.

## ఈసారి ఎన్నికల్లోనూ కెసిఆర్ విజయం

### రాజస్థాన్‌లోనూ 3 స్థానాల్లో పోటీ చేస్తాం:

### ఎంపి అసదుద్దీన్ ఓవైసి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 9:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మూడోసారి ముఖ్యమంత్రి అవుతారని విశ్వాసం ఉందని... ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసి విశ్వాసం వ్యక్తం చేశారు. అభివృద్ధి, మత సామరస్యం పరిరక్షణలో మేటిగా నిలిచిన తెలంగాణలో మరోసారి బిఆర్ఎస్ విజయం సాధిస్తుందని తెలిపారు. ఈసారి ఎన్నికల్లో కూడా ఎంఐఎం పార్టీ బిఆర్ఎస్‌తో స్నేహపూర్వక పొత్తుకు వెళుతుందని తెలిపారు. తమ పార్టీ నాయకులు ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేసినా కచ్చితంగా విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ పార్టీ నాయకులు ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది త్వరలో నిర్ణయించుకుంటామని పేర్కొన్నారు. ఓటర్లు బిజెపి నాయకుల నుంచి జాగ్రత్తగా ఉండాలని అసదుద్దీన్ సూచించారు. తెలంగాణలో బిఆర్ఎస్ తప్ప ఏ పార్టీ అధికారంలోకి రాదన్నారు. పదేళ్ల నుంచి అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తించుకోవాలని తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని అందరు చూస్తున్నారని... కెసిఆర్ చేసిన అభివృద్ధే ఆయనను గెలిపిస్తుందని అసద్ ధీమా వ్యక్తం చేశారు. రాజస్తాన్‌లో మాత్రం మూడుస్థానాల్లో పోటీ చేయనున్నట్లు తెలిపారు.

## హైదరాబాద్, విజయవాడ రహదారి మరమ్మతు పనులకు మోక్షం

### న్యాయస్థానం తీర్పుతో వీడిన చిక్కుముడి

### త్వరలో కాంట్రాక్టర్ ఎంపిక

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** గతుకులమయంగా మారిన హైదరాబాద్ విజయవాడ రహదారి మరమ్మత్తు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. న్యాయస్థానం తీర్పుతో దీనికి సంబంధించిన చిక్కుముడులన్నీ వీడిపోయాయి. దీంతో కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ త్వరలో ఈ పనులకు సంబంధించి కాంట్రాక్టరును ఎంపిక చేసి అధికారికంగా ప్రకటించనుంది. కాగా, హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిలోని ప్రమాదకర ప్రాంతాల (బ్లాక్ స్పాట్)లు చక్కదిద్దాలన్న ప్రతిపాదన కొన్నేళ్లుగా కాగితాలకే పరిమితమైంది. ఈ మార్గాన్ని నాలుగు నుంచి ఆరు వరుసలకు విస్తరించాలన్న ప్రతిపాదన ఉంది. అయితే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయిన నేపథ్యంలో ప్రస్తుతానికి ఆరు వరుసలకు విస్తరణ అవసరం లేదని పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రమాదకర ప్రాంతాల్లో అవసరమైన చర్యలు చేపట్టి వెంటనే మెరుగుపరుస్తామని స్పష్టం చేసింది. ఈమేరకు వాటి మరమ్మత్తులకు సంబంధించి టెండర్లను ఆహ్వానించింది. అయితే, కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఏడు దఫాలుగా టెండరు గడువును పొడిగించారు. ఎట్టకేలకు ఎనిమిదోసారి మూడు నెలల క్రితం మూడు సంస్థలు ఈ పనుల కోసం టెండర్లు దాఖలు చేశాయి. ఈ క్రమంలో పనులు తమకే అప్పగించాలంటూ జీఎమ్మార్ అనుబంధ సంస్థ కోర్టును ఆశ్రయించడంతో టెండర్ ప్రక్రియ నిలిచిపోయింది. తాజాగా సాంకేతిక అర్హత కలిగిన సదరు సంస్థ పనులు నిర్వహించడానికి న్యాయస్థానం అనుమతి ఇవ్వడంతో ఈ పనులకు సంబంధించి కదలిక వచ్చినట్లయింది., మరోవైపు, హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిలోని 17 ప్రమాదకర ప్రాంతాలను చక్కదిద్దేందుకు రూ.333 కోట్లు వ్యయం అవుతుందని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. ఈ పనుల కోసం మూడు కాంట్రాక్టు సంస్థలు టెండర్లు దాఖలు చేయగా, వాటిలో రెండు సంస్థలకు సాంకేతిక అర్హత లేదని గుర్తించారు. ఒక సంస్థకు అర్హత ఉందని గుర్తించి ఆర్థిక బిడ్‌ను తెరిచారు. దీంతో ఈనెలాఖరులో కాంట్రాక్టర్ ఖరారయ్యే అవకాశం ఉందని తెలిసింది. హైదరాబాద్ విజయవాడ రహదారి మరమ్మత్తు పనులలో భాగంగా కొన్ని ప్రాంతాల్లో వంతెనలు, మరికొన్ని ప్రాంతాల్లో అండర్‌పాస్‌లు నిర్మించనున్నారు. ఈ పనులు పూర్తి కావడానికి మొత్తంగా ఏడాదిన్నర సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ పనులు పూర్తయిన తరువాత అయిదేళ్ల నిర్వహణ బాధ్యతను సంబంధింత కాంట్రాక్టరే వహించాల్సి ఉంటుంది. హైదరాబాద్ విజయవాడ రహదారి మరమ్మత్తు పనులు పూర్తయితే ఈ మార్గంలో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని అధికారులు పేర్కొంటున్నారు.

## చీటింగ్ కేసులో పరారీలో ఉన్న నిందితుడి పట్టివేత

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** ఓ బడా కంపెనీని 29 కోట్ల రూపాయల మేరకు మోసం చేసిన కేసులో నిందితుడుగా వుండి పదేళ్లుగా పరారీలో వున్న ఓ నేరగాడిని సిఐడి పోలీసులు అరెస్టు చేశారు. చెన్నైకి చెందిన మో హన్ రాజ్ అనే వ్యక్తి 2013లో హైదరాబాద్ కేంద్రంగా కొనసాగిన రవికుమార్ డిస్టిల్లరీస్ అనే కంపెనీని కొందరు వ్యక్తులు తప్పుడు పత్రాలతో 29 కోట్ల రూపాయలను మోసపూరితంగా కాజేశారు. దీనిపై 2013లో సిఐడిలో కేసు నమోదు కాగా ఈ కేసుకు సంబంధించి పలువురు నిందితులు ఇప్పటికే పట్టుబడగా ఎ12గా వున్న మోహన్ రాజ్ అప్పటి నుంచి పరారీలో వున్నాడు. ఇతగాడి గురించి వాకబు చేయగా చెన్నైలో వున్నట్లు తేలింది. దీంతో సిఐడి ప్రత్యేక బృందం చెన్నైకి వెళ్లి మోహన్‌రాజ్‌ను అరెస్టు చేసి హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించింది.



నిందితుడు
మోహన్ కాజ్

## హైకోర్టులో చంద్రబాబుకు షాక్

# మూడు కేసుల్లో పిటిషన్లు కొట్టివేత

### ముందస్తు బెయిలు అభ్యర్థనకు తిరస్కృతి

**విజయవాడ, అక్టోబరు 9, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో విపక్షనేత నారా చంద్రబాబు నాయుడుకు ఎపి హైకోర్టు షాకిచ్చింది. ఆయన ఫైబర్‌నెట్, అమరావతి ఇన్నర్‌రింగ్‌రోడ్డు, అంగళ్లు కేసులో హైకోర్టులో దాఖలు చేసిన మూడు ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టి వేస్తూ సోమవారం హైకోర్టు తీర్పును వెలువరించింది. మూడు కేసులపై హైకోర్టు ఇటీవల విచారణ పూర్తిచేసి తీర్పును రిజర్వు చేసింది. అమరావతి పరిధిలో మాస్టర్‌ప్లాన్ డిజైనింగ్, ఇన్నర్‌రింగ్ రోడ్డు, దానిని అనుసంధానించే రహదారుల ఎలైన్‌మెంట్ వ్యవహారంలో అక్రమాలలు చోటు చేసుకున్నాయని మంగళగిరి ఎంఎల్ఏ ఆళ్ల రామకృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సీఐడీ గత ఏడాది మే 9న పలువురిపై కేసును నమోదు చేసింది. చంద్రబాబును మొదటి నిందితునిగా ఈ కేసులో సిఐడీ పేర్కొంది. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ చంద్రబాబు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. ఈ కేసులో చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. సీఐడీ తరపున ఏజీ శ్రీరామ్ వాదనలువ వినించారు. ఉభయ పక్షాల వాదనలు పూర్తయిన తరువాత న్యాయస్థానం తీర్పు రిజర్వ్ చేసింది. ఈ రోజు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. ఇరువర్గాలపై నమోదైన కేసుల్లో టీడీపీ నేతలపై చంద్రబాబుతో సహా 179మందిపై కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకున్నారు. ఈ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది.

**చంద్రబాబు బెయిల్, సిఐడి కస్టడీ పిటిషన్లను డిస్మిస్ చేసిన ఎసిబి కోర్టు**

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్.సీఐడీ కస్టడీ పిటిషన్లు రెండింటిని ఏసీబీ కోర్టు



ఎసిబి కోర్టు ఉన్న విజయవాడ న్యాయస్థానాల సముదాయం ఇన్‌సెట్- చంద్రబాబు

సోమవారం మధ్యాహ్నం తరువాత డిస్మిస్ చేసింది. తీర్పు సమయంలో ఏసీబీ కోర్టు న్యాయవాది ఎటువంటి కీలక వ్యాఖ్యలు చేసినట్లు సమాచారంలేదు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి వుంది. చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే, సీఐడీ తరపున ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదించారు. గత శుక్రవారం విజయవాడ ఏసీబీ కోర్టులో వాదనలు ముగిసాయి. ఈ కేసులో తీర్పును కోర్టు రిజర్వు చేసినట్లు న్యాయమూర్తి హిమబిందు ప్రకటించారు. శుక్రవారం ఏసీబీ కోర్టు చంద్రబాబు తరపున సుప్రీం కోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే, సీఐడీ తరపున ఎఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు విన్పించారు. వారు తమపరిధిలో వివిధంశాలను ఉటంకిసూ_ కోర్టులో వాడి, వేడి వాదనలు విన్పించారు.. ఈ క్రమంలో ఇరువురి వాదనలను ఏసీబీ కోర్టు న్యాయమూర్తి విని, నమోదు చేసుకున్నారు. నేడు తీర్పును వెల్లడిస్తూ బెయిల్, సీఐడీ కస్టడీ పిటిషనులను డిస్మిస్ చేసారు.

## ఐఆర్ఆర్ కేసులో మరో ఐదుగురు నిందితులు

### వారిలో నారాయణ భార్య రమాదేవి

**విజయవాడ, అక్టోబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఇప్పటికే మాజీ సీఎం చంద్రబాబు, మాజీ మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ మరికొంత మంది నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో నారా లోకేష్, నారాయణలను తదుపరి ఆదేశాల వరకు అరెస్ట్ చేయవద్దని ఏపీ హైకోర్టు ఆదేశించింది. లోకేష్ ముందస్తు బెయిల్ పిటిషన్ న్యాయస్థానం విచారణ పరిధిలో ఉంది. తాజాగా ఈ కేసులో నిందితుడు నారాయణ భార్య రమాదేవితో సహా , నారాయణ కళాశాల ఉద్యోగి ధనుంజయ్‌కుమార్ భార్య ప్రమీల, నారాయణ బంధువు ఆవుల మణిశంకర్, నారాయణ భార్య రమాదేవి బంధువు రాపూరి సాంబశివరావు, వరుణ్‌కుమార్ కొత్తాపు పేర్లను సీఐడీ నిందితుల జాబితాలో చేర్చింది. ఈ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు సోమవారం కొట్టివేసింది. ఇక ఈ కేసులో నారాయణ, లోకేష్‌లను విచారణకు హాజరు కావాల్సింది సీఐడీ ఆదేశించింది.

## తిరుమలలో సిఎం కెసిఆర్ సతీమణి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 9:** బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సతీమణి కల్వకుంట్ల శోభ తిరుపతికి వెళ్లారు. హైదరాబాద్ నుంచి తిరుపతి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న అనంతరం ఆమె తిరుమలకు వెళ్లారు. ఈ సందర్భంగా టిటిడి అధికారి రామకృష్ణ పుష్పగుచ్ఛం ఇచ్చి ఆమెకు స్వాగతం పలికి బస ఏర్పాట్లు చేశారు. తిరుమలలో సోమవారం రాత్రికి అక్కడే ఉండి మంగళవారం ఉదయం స్వామివారిని ఆమె దర్శించుకోనున్నారు.

## తెలంగాణలో సివిల్ కానిస్టేబుల్ నియామకాలకు అడ్డంకి

### 4 ప్రశ్నలను తొలగించి మరోసారి మూల్యాంకనం చేయాలి: హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 9:** తెలంగాణలో సివిల్ కానిస్టేబుల్ కొత్త నియామకాలకు అడ్డంకి ఏర్పడింది. 4 ప్రశ్నలను తొలగించి మరోసారి మూల్యాంకనం చేయాలని, ఆ తర్వాత తాత్కాలిక ఎంపిక జాబితా ప్రకటించాలని హైకోర్టు ఆదేశించింది. ప్రశ్నలను తెలుగులోకి అనువాదం చేయకపోవడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం నిర్వహించిన రాత పరీక్షలో ఇచ్చిన ప్రశ్నలను తెలుగులోకి అనువాదం చేయకపోవడంతో తాము నష్టపోయామని పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. ఆంగ్లంలో ఇచ్చిన ఐచ్ఛికాలు వాడుకలో ఉన్నవేనని పోలీస్ నియామక మండలి తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆంగ్లపదాలను తెలుగులో అనువాదం చేసే అవకాశం ఉన్నా... పరిగణలోకి తీసుకోకపోవడాన్ని కోర్టు తప్పుపట్టింది. 4 ప్రశ్నలను తొలగించి ఆ తర్వాత మూల్యాంకనం చేయాలని, దాని ఆధారంగా తాత్కాలిక జాబితా రూపొందించి ఆ తర్వాతే నియామక ప్రక్రియ కొనసాగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను గత బుధవారం పోలీస్ నియామక మండలి విడుదల చేసింది. అభ్యర్థుల పూర్తి వివరాలను కూడా సేకరిస్తున్నారు. ప్రస్తుతం హైకోర్టు తీర్పుతో ఈ ప్రక్రియ కాస్త ఆలస్యమయ్యే అవకాశం ఉంది.

# తెలంగాణలో ఎన్నిక ఏకపక్షమే!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 9:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ సెంచరీ కొట్టి భారీ విజయం సాధిస్తుందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయి... దక్షిణ భారతంలోనే సరికొత్త అధ్యాయం సృష్టిస్తారని పేర్కొన్నారు. పదేళ్ల సమగ్ర ప్రగతి ప్రస్థానమే ఈ ఎన్నికలను శాసించబోతోందన్నారు. సమరానికి బిఆర్ఎస్ సర్వసన్నద్ధంగా ఉందని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణతో పాటు మరో నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన అనంతరం కెటిఆర్ ట్విట్టర్ వేదికగా తెలంగాణలో ఎన్నిక ఏకపక్షమేనని, భారీ విజయం బిఆర్ఎస్‌దేనని ధీమా వ్యక్తం చేశారు. యుద్ధానికి ముందే కాంగ్రెస్ అస్త్ర సన్యాసం చేసిందని. బిజెపి పోటీకి ముందే కాడి పడేసిందని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు బిఆర్ఎస్ సర్వసన్నద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఏకపక్షమేనని... భారీ విజయం బిఆర్ఎస్‌దేనని కెటిఆర్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు రెండుసార్లు నిండు మనసుతో ఆశీర్వదించారని... మూడోసారి విజయం తమదేనన్నారు. డిసెంబర్ 3న వచ్చే ఫలితాల్లో కెసిఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. దక్షిణ భారతంలోనే కెసిఆర్ సరికొత్త అధ్యాయం సృష్టిస్తారని కెటిఆర్ అన్నారు. దక్షత గల నాయకత్వానికే మరోసారి పట్టం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పదేళ్ల ప్రగతి తమ పాశుపతాస్త్రమని... విశ్వసనీయతే విజయ మంత్రమని కెటిఆర్ పేర్కొన్నారు. జన నీరాజనంతో గులాబీదే ప్రభంజనమన్న కెటిఆర్... ప్రతి ఘాతక ప్రతిపక్షాలకు మళ్లీ పరాభవం తప్పదన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వేళ.. గులాబీ శ్రేణుల సమరోత్స హాంతో కదం తొక్కుతోంది తెలంగాణ నేల అని పేర్కొన్నారు. తెలంగాణలో గాంధీ సిద్ధాంతం తప్ప... ఈ గడ్డపై గాడ్సే రాద్ధాంతం నడవదన్నారు. బిఆర్ఎస్ తన పాత రికార్డులు తిరగ రాయడం ఖాయమని, ఈసారి సెంచరీ కొట్టడం తథ్యమన్నారు.

**భారీ విజయం.. బిఆర్ఎస్‌దే: మంత్రి కెటిఆర్ ట్వీట్**

## 'రైతు బంధు సమితి' అధ్యక్షుడిగా రాజయ్య బాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షునిగా టి రాజయ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు హైదరాబాద్ వ్యవసాయ శాఖ కమిషనరేట్‌లోని రైతు బంధు సమితి కార్యాలయంలో సోమవారం పదవీని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రైతు బంధు సమితి అధ్యక్షునిగా ఎంపిక చేయడం పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈయన ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగనున్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా పోలీసు తనిఖీలు

## క్షేత్రస్థాయి పోలీసులతో ఉన్నతాధికారుల సమీక్ష

## పలుచోట్ల భారీగా నగదు, ఇతర వస్తువులు లభ్యం

## బషీర్‌బాగ్‌లో 16 కిలోల బంగారు నగలు, 300 కిలోల వెండి,

## ఫిలింనగర్‌లో రూ.30 లక్షలు,

## చందానగర్‌లో ఆరుకిలోల బంగారం జప్తు

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీకి నవంబర్ 30వ తేదీన ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పోలీసులు ఎక్కడి కక్కడ తనిఖీలు, సోదాలు చేబట్టారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్నిచోట్ల ఆయా ప్రాంతాల పోలీసులు రహదారుల పై వాహనాలను తనిఖీలు చేయడంతో పాటు అనుమానిత ప్రాంతాలలో సోదాలు నిర్వహించసాగారు. ఈ సందర్భంగా పలుచోట్ల భారీగా నగదు, 16 కిలోల బంగారం 300 కిలోల వెండి, చందానగర్‌లో 5.6 కిలోల బంగారం, ఫిలింనగర్‌లో 30 లక్షల రూపాయల హవాలా నగదు సహా ఇతర వస్తువులను పోలీసులు జప్తు చేశారు. మరోవైపు ఎన్నికల కోడ్ రావడంతో దీనిపై ఎలా ముందు కు సాగాలనే విషయమై క్షేత్రస్థాయి పోలీసులతో ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమాలోచనలు జరిపారు.

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగడంతో సోమవారం మధ్యాహ్నం నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణతో పాటు మరో నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికల తేదీలను ప్రకటించడం తెలిసిందే. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల తేదీలను ప్రకటించగానే ఎన్నికల కోడ్ అమల్లో కి వచ్చినట్లయ్యింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు యంత్రాంగం ఒక్కసారిగా అప్రమత్తమయ్యింది. ఆయా జిల్లాల ఎస్పిలు, కమిషనర్లు వెంటనే రంగంలో దిగి తమ తమ పరిధుల్లో గల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో విధుల నిర్వహణకు సంబంధించి ఉన్నతాధికారులు వివరిం చారు. దీంతో పాటు వాహనాలను తనిఖీ చేయడం, చెక్‌పోస్టుల్లో సోదాలు నిర్వహించడం, అనుమానిత ప్రాంతాలలో సోదాలు జరపడం వంటివి చేయాలని వారు ఆదే శించారు. ఇదే సమయంలో ఎలాంటి పత్రాలు లేకుండా వెళుతున్న నగదు, ఇతర వస్తువులను జప్తు చేయాలని, పత్రాలు లేకుండా వున్న వాహనాలను కూడా పట్టుకోవా లని ఉన్నతాధికారులు ఆదేశించారు.
తమ తమ ప్రాంతాలలో ఎక్కడా ఎలాంటి ఘటనలకు తావులేకుండా చూడాలని వారు ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా అన్నిచోట్ల రహదారులపై పోలీసులు వాహనాలను తనిఖీలు చేయడం మొదలు పెట్టారు. తనిఖీల సందర్భంగా బషీర్‌బాగ్‌లోని నిజాం కాలేజి వద్ద ఓ వాహనంలో 16 కిలోల బంగారం, 300 కిలోల వెండి ఆభరణాల రూపంలో వుండగా వాటిని జప్తు చేశారు. వీటి విలువ పది కోట్ల రూపాయలు వుంటాయని అధికారులు చెబుతున్నారు. దీంతో పాటు చందానగర్‌లో ఆరు కిలోల బంగారం, ఖమ్మంలో ఓ వాహనంలో 12.30 లక్షల రూపాయలు, షాద్‌నగర్‌లోని రాయికల్ వ ద్ద 11.50 లక్షల రూపాయలు, వైరాలో ఐదు లక్షల రూపాయలు, శివార్లలోని వనస్థలి పురంలో నాలుగు లక్షల రూపాయలు, ఫిలింనగర్‌లో 30 లక్షల రూపాయలు , తల్లాడలో ఐదు లక్షల రూపాయలు, కొణిజెర్లలో 2.50 లక్షల రూపాయలు, సత్తుపల్లిలో ఐదు లక్షల రూపాయలు, కల్లూరులో నాలుగు లక్షల 80 వేల రూపాయలు, కరీంనగర్ గ్రామీణ ప్రాంతంలో మూ డు లక్షల రూపాయలను, గచ్చిబౌలిలో భారీగా కుక్కర్లు వాహనాలలో తరలిస్తుండగా పోలీసు లు పట్టుకున్నారు. ఈ కుక్కర్లు ఓ రాజకీయ నాయకుడికి చెందినవిగా తేలగా దీనిపై పోలీసులు విచారణ చేబట్టారు. కాగా పట్టుబడ్డ బంగారంతో పాటు నగదు వ్యాపా రులకు చెందినవిగా తెలుస్తోంది. ఇ ందులో కొన్నింటికి లెక్కలు వుండగా ఇ ంకొన్నింటికి లెక్కలు లేకపోవడంతో వీటిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. పట్టుబడ్డ నగదు, బ ం గారానికి సంబంధించిన పూర్తి లెక్కలు చూపితే వాటిని తిరిగి ఇస్తామ ని పోలీసు అధికారులు చెబుతున్నారు. లెక్కల్లో తేడావుంటే ఐటి విభాగానికి అప్పగిస్తామని అధి కారులు చెబుతున్నారు. కాగా తనిఖీలలో భాగంగా పలుచోట్ల ఎలాంటి పత్రాలులేని వాహనాలను జప్తు చేశారు. అయితే ఎక్కడా ఎవరినీ పోలీసులు అరెస్టు చేయలేదు.

**నాయకుల విగ్రహాలకు ముసుగులు..**

**వ్యాపారులకు పోలీసుల సూచనలు**

ఇదిలావుండగా రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ నాయకులతో పాటు ఇతర నేతల విగ్రహాలకు ఆయా ప్రాంతాల పోలీసు లు ముసుగులు వేయడం మొదలుపెట్టారు. ఈ కార్యక్రమం ఇప్పటికే చాలా ప్రాంతాలలో పూర్తయ్యింది. విగ్రహాలకు ముసుగులు తొడిగే కార్యక్రమంలో పౌర విభాగం అధికారులు కూడా పాల్గొన్నారు.
మరోవైపు ఎన్నికల కోడ్ నేపథ్యంలో వ్యాపారులు ఎలా మసలుకోవాలనే దానిపై పోలీసుల సూచనలు ఇవ్వసాగారు. భారీగా నగదు, నగల తరలింపులో కచ్చితంగా రసీదులు వుండాలని సూచించారు. వ్యక్తి గతంగా ఎవరైనా సరే 50 వేల రూపాయలకు మించి నగదు తమ వెంట తీసుకుపోరాదని పో లీసులు సూచించారు. వాహనాలలో నగదు, నగలతో పాటు మద్యం సహా ఇతర వస్తువులు పరిమితికి మించి తరలించరాదని, ఇలాచేస్తే కేసులు నమోదు చేయాల్సి వు ంటుందని వారు హెచ్చరించారు.

## ఎడ్‌సెట్ మొదటి విడతలో 9,417 మందికి సీట్ల కేటాయింపు

### నేటి నుంచి 13 వరకు కాలేజీల్లో చేరాలి

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీఈడీ కోర్సుల్లో చేరడానికి నిర్వహించిన ఎడ్‌సెట్-2023 కౌన్సెలింగ్‌లో భాగంగా మొదటి విడత సీట్ల కేటాయింపు చేశారు. మొదటి విడతలో 9417 మందికి సీట్ల కేటాయింపు చేశారు. కౌన్సెలింగ్‌కు సంబంధించిన నోటిఫికేషన్‌ను గత నెల 19న జారీ చేయగా .. కౌన్సెలింగ్‌ను 20 నుంచి ప్రారంభించారు. గత నెల 20 నుంచి 30 వరకు దరఖాస్తులను స్వీకరించగా.. 25 నుంచి 29 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించారు. అర్హులైన అభ్యర్థుల లిస్టును ఈ నెల 2న ప్రకటించి కరక్షన్స్‌కు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లను అక్టోబర్ 3 నుంచి 5 వరకు అవకాశం కల్పించారు. అక్టోబర్ 6న వెబ్ ఆప్షన్లకు ఎడిట్ ఆప్షన్స్ కల్పించారు.
సోమవారం మొదటి విడత సీట్ల కేటాయింపు చేశారు. ఎడ్‌సెట్‌లో 14,267 సీట్లు కన్వీనర్ కోటాలో ఉండగా వాటిలో 9417 సీట్లను కేటాయిం చారు. 13,405 మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లను ఇచ్చారని అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ రమేష్‌బాబు ప్రకటనలో తెలిపారు. సీటు పొందిన విద్యార్థులు నేటి(మంగళవారం) నుంచి 13 వరకు కాలేజీల్లో ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో చేరాల్సి ఉంటుందని.. కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేసిన అనంతరం సీటును కన్ఫర్మేషన్ చేస్తారని అందుకు సంబంధించిన సమాచారం మొబైల్స్‌కు వస్తుందని తెలిపారు. అక్టోబర్ 30 నుంచి క్లాసులు ప్రారంభం కానున్నాయని రమేష్ బాబు ప్రకటనలో స్పష్టం చేశారు.




# 'భగవంత్ కేసరి' పండగలా ఉంటుంది: బాలకృష్ణ

నందమూరి బాలకృష్ణ హీరోగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో , ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్‌లో రూపొందుతున్న చిత్రం భగవంత్ కేసరి.. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీలీల ముఖ్యపాత్రలోకన్పించనుంది.. అక్టోబర్ 19న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంగా తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. దర్శకఉడు వంశీ పైడిపల్లి, గోపీచంద్ మలినేని, బాబీముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. బాలకృష్ణ మాట్లాడుతూ, పోరాటాల పురిటిగడ్డగా పేరొంది వరంగల్ ప్రజలు, నా అభిమానులందరికీ కళాభివందనాలు అని అన్నారు. దసరా నవరాత్రలుకు సమయం సమీపిస్తున్న తరుణంలో ఆ భద్రకాళి అమ్మవారే నన్ను ఇక్కడికి రప్పించారనుకుంటున్నానని అన్నారు., సర్వాయి పాపన్న, చాకలి ఐలమ్మ లాంటి ఎందరో పోరాట యోధులను ఈసందర్భంగా స్మరించుకుంటున్నానని అన్నారు. నేను తొలిసారి ఈసినిమాలో తెలంగా మండలికంలో మాట్లాడానని అన్నారు. ప్రేక్షకులకు వీరసింహారెడ్డిలో చేశానని, అది అనినన రికార్డులు సృష్టించిందన్నారు.. తర్వాత ఏంటని అనుకుంటున్న తరుణంలో అనిల్ రావిపూడి దర్శకత్వంలో భగవంత్ కేసరి లాంటి సరైన సినిమా ఇది అన్నారు. . ట్రైలర్‌లో మీరుచూసింది కొంతే చూడాల్సింది చాలా ఉందన్నారు. దసరాకు ముందు డబుల్ ధమాకా ఇవ్వబోతున్నామని అన్నారు. దసరాకు ముందు దంచుతాం అన్నారు. కొత్త సినిమా చేసేముందు నేను నా పాతచిత్రాల గురించి చర్చించని, బాబీతో సినిమా చేయబో తున్నానని అన్నారు.. ప్రతిసినిమాను సవాలుగా స్వీకరిస్తానని బాలకృష్ణ తెలిపారు. .చరిత్రలో నిలిచిపోయే చిత్రాలు నేను చేయగలిగానంటే అది సమిష్టి కృషి, నా అదృష్టం అన్నారు. కళామతల్లి చల్లని



దీవెనలుగా భావిస్తానని అన్నారు.. దర్శకుడు అనిల్ రావిపూడి చాలా ప్రతిభావంతుడని, సెట్స్‌లో జోకులు వేస్తూ నవ్విస్తే ఉండేవాడని అన్నారు. ఈ సినిమా ఒక ప్రయాణం, ఇక వీరసింహారెడ్డి , సింహా, లెజెండ్ , అఖండ, శ్రీరామరాజ్యం, ఆదిత్య 369, భైరవద్వీపం.. ఇలా నా సినిమాలన్నీ ఒక ప్రయాణం అన్నారు. దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ, నిర్మాతలకు థాంక్స్ అని, బడ్జెట్, మేకింగ్ పరంగా నాకు కంప్లీట్ ఫ్రీడమ్ ఇచ్చారని, దాని రిజల్ట్ అవుట్‌పుట్ అక్టోబర్ 19న ప్రేక్షకులు చూస్తారని అన్నారు. భగవంత్ కేసరి చిత్రం నా కెరీర్‌లో శానా ఏండ్లు యాదుంటుందని అన్నారు. టీం అంతా కష్టపడి పనిచేశారని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత సాహుగారపాటి మాట్లాడుతూ, ఈచిత్రాన్ని అక్టోబర్ 19న విడుదల చేయటానికి మా టీం నుంచి సపోర్ట్ ఉందన్నారు. మాకు అన్నివిధాలుగా తోడ్పాటు నందించిన బాలయ్యగారికి దర్శకుడు అనిల్ రావిపూడిగార్లకు హృదయ పూర్వక ధన్యవాదాలు అన్నారు. అభిమానులతోపాటు ఫ్యామిలీ సభ్యులందరూ కలిసి ఎంజాయ్ చేసేలా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వంశీపైడిపల్లి, గోపీచంద్‌మలినేని, బాబీ, శ్రీలీల, కాజల్ అగర్వాల్ తదితరులు మాట్లాడారు.

# 'యాత్ర-2' ఫస్ట్ లుక్



వైఎస్సార్‌గా మమ్ముట్టి, జగన్‌పాత్రలో కోలీవుడ్ స్టార్ జీవా నటించిన తాజా చిత్రం యాత్ర 2.. మహి.వి.రాఘవ్ దర్శకత్వం వహిస్తున్నారు. త్రీ ఆటమ్ లీవ్స్, వీ సెల్యూలాయిడ్, శివ మేక సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈసినిమాలో వైఎస్, జగన్ పాత్రలకు సంబంధించి ఫస్ట్‌లుక్‌ను యూనిట్ సోమవారం విడుదల చేసింది.. వైఎస్‌రాజశేఖరరెడ్డి పాత్రలో మమ్ముట్టి, వైఎస్‌జగన్ పాత్రలో జీవా నటిస్తున్నారు.. పోస్టర్ చాలా ఆసక్తికరంగా ఉంది.. దివంగత రాజశేఖరరెడ్డి పాదయాత్ర నేపథ్యంలో యాత్ర చిత్రాన్ని తెరకెక్కించారు.. ఈచిత్రానికి కొనసాగింపుగా జగన్ ప్రజానాయకుడిగా ఎదిగినతీరును 2009 నుంచి 2019 వరకు ఎపిలోజరిగిన రాజకీయ ఘటనల ఆధారంగా ఇపుడు యాత్ర 2ను తెరకెక్కిస్తున్నారు. యాత్ర2ను 2024 ఫిబ్రవరి 8న విడుదల చేయటానికి నిర్ణయించారు.. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు.

# 'కిస్మత్' ఫస్ట్‌లుక్ రిలీజ్

యూత్‌ఫుల్ ఫన్‌ఫుల్‌ఎంటర్‌టైన్లు మోస్ట్ సక్సెస్‌ఫుల్ సబ్జెక్టులు, కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అధీరా ప్రొడక్షన్స్ కలిసి మోస్ట్ ఎంటర్‌టైనింగ్ బడ్డీ కామెడీ కిస్మత్ ను రూపొందిస్తునానననరు. శ్రీనాథ్ బాదినేని దర్శకత్వం వహించారు. ఈచిత్రంలో నరేష్ అగస్త్య, అభినవ్ గోమఠం, అవసరాల శ్రీనివాస్, విశ్వదేవ్ బెస్ట్ బడ్డీలుగా కన్పించనున్నారు. రియా సుమాన్



హీరోయిన్... ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో నరేష్ అగస్త్య, అభినవ్ గోమఠం, అవసరాల శ్రీనివాస్ , విశ్వదేవ్, రియా సుమనన ఎందుకో కలవరపడుతున్నట్టు కన్పించారు. బ్యా గ్రౌండ్‌లో కరెన్సీ నోట్లు ఉన్నాయి.. కిస్మత్ అంటే అదృష్టం.. ఫస్ట్‌లుక్ ఇది ఫన్‌రైడ్‌గా సాగు తుందని భరోసా ఇస్తోంది.. రాజు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. సిహెచ్ భాను ప్రసాద్‌రెడ్డి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ మొత్తం పూర్తయింది.. సినిమా ప్రస్తుం పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉంది.

# సితార ఘట్టమనేని అందమైన సెల్ఫీ




సూపర్‌స్టార్ మహేష్ బాబు,నమ్రత ముద్దుల కూతురు సితార ఘట్టమనేని అందరికి సుపరి చితమే. సోషల్ మీడియా క్వీన్‌గా వెలిగిపోతూ ఉంటుంది.. సితార చేసిన ప్రతిపోస్ట్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతూ ఉంటుందనే సంగతి తెలిసిందే.. తాజాగా సితార మరో అందమైన సెల్ఫీతో నెట్టింటం సందడి చేసింది. మామ్ నమ్రతతో కారులోసెల్ఫీ దిగి పోస్ట్ చేసింది. తల్లి కూతురు ఇద్దరూ నవ్వుతూ తాజాగా దిగిన సెల్ఫీ ఇది.. అమ్మతో ఆదివారం ఇలా అంటూ.. సితార ఓ కామెంట్ పెట్టింది.. ఈ ఫొటో అంతర్జాలంలో వైరల్ అవుతఉంది.

# నితిన్ 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్'

టాలెంటెడ్ యాక్టర్ నితిన్, బ్యూటీ డాల్ శ్రీలీల హీరోహీరోయిన్లుగా రూపొందుతన్న అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'ఎక్స్‌టా ఆర్డినరీ మేన్'. రైటర్, దర్శకుడు వక్కంతం వంశీ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. వరల్డ్ వైడ్‌గా డిసెంబర్ 8న భారీఎత్తున విడుదల చేయబోతున్నట్టు మేకర్స్ ప్రకటించారు.. మ్యూజికల్ జీనియస్ హారిస్ జైరాజ్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.. ఇది వరకే విడుదలైన డేంజర్ పిల్లా.. సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది.. అలాగే నితిన్ లుక్స్‌కు కూడ సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది.నితిన్ ఇప్పటి వరకు చేయనటువంటి పాత్రలో ఆకట్టుకోబోతున్నారని, కచ్చితంగా ఆయన అభిమానులనే కాదు ప్రేక్షకులకు కూడ నితిన్ తన బ్రిలియంట్ పెర్ఫామెన్స్‌తో మెప్పించనున్నారు.. క్యారెక్టర్ బేస్డ్ స్క్రిప్టుతో కిక్ తర్వాత ఆ రేంజ్ జోన్‌లో తెరకెక్కుతోంది.. ఆడియెన్స్‌కి రోలర్ కోస్టర్ లాంటి ఎక్స్ పీరియన్స్ ఇస్తూ నవ్విస్తూనే, సర్‌ప్రైజ్‌లతో సినిమా మెప్పించనుందని దర్శకుడు వక్కంతం వంశీ అన్నారు. శ్రేష్ట్ మూవీస్, ఆదిత్య మూవీస్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ , రుచిర ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై సుధాకర్‌రెడ్డి, నికితారెడ్డి ఈ మూవీని నిర్మిస్తున్నారు.



# 'దేవర' సీక్వెల్ విశేషాలు



స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా రాబోతున్న పాన్‌ఇండియా మూవీ 'దేవర'.. ఈచిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. అయితే తాజాగా, దేవర సీక్వెల్‌పై ఓ క్రేజీ అప్‌డేట్ విన్పిస్తోం ది.. చనిపోయాడు అనుకున్న దేవర (ఫ్లాష్ బ్యాక్‌లో వచ్చే ఎన్టీఆర్ రెండోపాత్ర) ..క్లైమాక్స్ సీక్వెల్‌నసలో బిగ్ ట్విస్ట్ ఇస్తారని అలాగే, ఈ క్లైమాక్స్‌లోనే దేవర కథకు సంబంధించిన మిస్టరీ పాయింట్ కూడ రివీల్ అవుతుం దని అంటున్నారు. ఈ పాయింట్ వద్దే దేవర సీక్వెల్‌కు లీడ్ ఉంటుందని తెలిసింది.. ఈసినిమాలో ఎన్టీఆర్ ఓల్డ్‌పాత్ర అదిరిపోయేలా ఉంటుందని, అందుకు తగ్గట్టుగానే తన పాత్రకోసం తారక్ కూడ డిఫరెంట్ మేకోవర్‌కు ట్రై చేస్తున్నారని తెలిసింది.. ఈసినిమా కోసం దర్శకుడు కొరటాల శివ బాగా కసరత్తుచేశారని తెలుస్తోంది.. అందుకే దేవర కోసం అభిమానులు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తునారు. ఇప్పటికే ఎన్టీర్-కొరటాల కాంబినేషన్‌లో గతంలో వచ్చిన 'జనతా గ్యారేజ్' పెద్ద హిట్ కావటంతో ఈసినిమాపై భారీ అంచనాలు పెరుగుతున్నాయి.. అంతేకాకుండా సీక్వెల్ కూడ ఉంటుందని ప్రకటించటంతో ఈసినిమాపై అభిమానులుఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# ప్రపంచవ్యాప్తంగా రిలీజ్‌కు కార్తీక్‌రత్నం 'లింగోచ్చా'

టాలీవుడ్‌లో తక్కువ టైంలో నటుడిగా చాలా మంచి పేరు సంపాదించిన కార్తీక్ రత్నం హీరోగా, స్టన్నింగ్ బ్యూటీ సుప్యర్థసింగ్ హీరోయిన్‌గా పరిచయం అవుతున్న చిత్రం 'లింగోచ్చా'.. ఆనంద్ బడాని దర్శకుడిగా పరిచయం చేస్తూ శ్రీకాల ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో యాదగిరి రాజు నిర్మాతగా ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 27న విడుదల కానుంద.. ఈచిత్రానికి జె.నీలిమ సమర్పకురాలిగా వ్యవహరిస్తున్నారు.. మల్లేష్ కంజర్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. దర్శకుడు ఆనంద్ మాట్లాడుతూ, లింగోచ్చా గేమ్ ఆఫ్ లవ్ అనే ట్యాగ్‌లైన్‌తో ఈనెల 27న ప్రేక్షకుల



ముందుకు తీసుకొస్తున్నామన్నారు. నిర్మాత యాదగిరి రాజు గారు మాకు షూటింగ్‌కు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయటమే కాకుండా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా క్వాలిటీ ఫిల్మ్‌ని అందించారని అన్నారు.. మా హీరో కారీనతక్ రత్నం నటుడిగా టాలీవుడ్‌లో ప్రేక్షకుల హృధయాల్లో స్థానం సంపాదించారని అన్నారు. అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని అన్నారు.

# 'ఆంథోని' టీజర్ రిలీజ్‌కు రెడీ



ఎయిన్స్టిన్ మీడియా, వెస్టల్ స్టూడియో అండ్ అల్ట్రా మీడియా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై జోజు జార్జ్, కల్యాణి ప్రియదర్శన్, చంబన్ వనఇఒద్ జోష్, నైలా ఉష ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ఆంథోని. ఈ సినిమాకు జోషి దర్శకుడు.. ఎయిన్స్టిన్ జాక్ పాట్ నిర్మాత.. సుశీల్ కుమార్ అగర్వాల్, నితిన్‌కుమార్, రజత్ అగర్వాల్ సహ నిర్మా తలు.. బ్లడ్ రిలేషన్స్‌తోకూడిన ఎమో షన్స్ జర్నీ ఆంతోని.. ఇటీవల విడుదలైన ఈ చిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఆంథోని సినిమా ప్రపంచ వ్యాప్తంగా మల యాళం, హిందీ, తమిళ, తెలుగు భాషల్లో నవంబర్23న విడుదల కానుంది.. ఈ సందర్భంగా హీరో జోజు జార్జ్ మాట్లాడారు. గతంలో తాను ఈచిత్ర దర్శకుడు జోషి దర్శకత్వంలో వచ్చి పోరింజు మరియు జోష్ నటుడిగా మంచి గుర్తింపు వచ్చిం దన్నారు. ఆంథోని సినిమా కూడ అదే తరహాలో విజయం సాధిస్తుందని నమ్ముతున్నానని అన్నా రు.. ఈసినిమాకు జెక్స్ బిజాయ్ సంగీతం అందిస్తున్నారు.

# 'విధి' పెద్దహిట్ అవ్వాలి: విశ్వక్‌సేన్

రోహిత్ నందా, ఆనంది జంటగా శ్రీకాంత్ రంగనాథన్, శ్రీనాద్ రంగనాథన్ దర్శకద్వయం తెరకెక్కించిన చిత్రం 'నిధి'.. రంజిత్ ఎస్ నిర్మించారు. ఈమూవీకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.. నవంబర్ 3న ఈచిత్రం రాబోతోంది.. తాజాగా టీజర్‌ను సోమవారం విడుదల చేశారు. ఈమేరకు ఏర్పాటు చేసిన టీజర్ లాంచ్ ఈవెంట్‌లో యంగ్ హీరో విశ్వక్‌సేన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ మూవీ నిర్మాత రంజిత్ నాకు స్నేహితుడని , ఇలా నాకు కూడ ఓబ్రదల్ ఉంటే బాగుండనిపిస్తోందన్నారు. ప్రొడక్షన్‌లోనే సాయం చేసేందుకు ఇలా సపోర్ట్‌గా నిలిచేందుకు ఓబ్రదర్ ఉంటే బాగుండని, ఈ దర్శకుల్ని చూస్తుంటే అన్పిస్తోందన్నారు..డిసెంబర్ 3న సినిమా రిలీజ్‌కాబోతోందని తెలిపారు. సినిమా పెద్దహిట్ కావాలని అన్నారు.. నిర్మాతలకు మంచి లాభాలు తెచ్చిపెట్టాలన్నారు. కార్యక్రమంలో నిర్మాత రంజిత్ , దర్శకుడు శ్రీకాంత్, కెమెరామెన్, డైరెక్టర్ ఎనాథ్, రోహిత్ నందా, ఆనంది తదితరులు మాట్లాడారు.



# లక్ష్ చదలవాడ బర్త్‌డే స్పెషల్: 'ధీర' గ్లింప్స్

వలయం, గ్యాంగ్‌స్టర్ గంగరాజు వంటి సినిమాలోన లక్ష్ చదలవాడ ప్రేక్షకుల్లో మంచి స్థానం సంపాదించుకున్నారు.. ఇపుడు పూర్తి యాక్షన్ మాస్ మూవీతో ఆడియెన్స్ ముందుకు రాబోతున్నారు. ధీర.. అంటూ డిఫరెంట్ కాన్సెప్ట్ మూవీతోయాక్షన్ మోడ్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయ్యారు. అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఈ మూవీని చదలవాడ బ్రదర్స్ సమర్పణలో శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర బ్యానర్‌పై పద్మావతి చదలవాడ నిర్మిస్తున్నారు. విక్రాంత్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఇప్పటికే ధీర నుంచి వచ్చిన ఫస్ట్‌లుక్ పోస్టర్ నెట్టింట్లో అందరినీ ఆకట్టుకుంది.. కాగా సోమవారం లక్ష్ చదలవాడ పుట్టినరోజు సందర్భంగా ధీర నుంచి అప్‌డేట్ ఇచ్చారు.. ధీర మూవీ నుంచి గ్లింప్స్‌ను దర్శక, నిర్మాతలు రిలీజ్ చేశారు.. ఈ గ్లింప్స్‌లో లక్ష్ చదలవాడ హీరో యిజం ఆకట్టుకుంది.. ఈ గ్లింప్స్‌లో డైలాగులు, విజువల్స్, ఆర్ఆర్ అన్నీ బాగున్నాయి.. ఈచిత్రంలో లక్ష్ చదలవాడ, సోనియా భన్సాల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు..



# నిమిషంలో మెరిసిపోవడానికి..




అందంగా కనిపించాలని కోరుకోని అమ్మాయుండదు. ఉద్యోగం, వ్యాపారాలతో తీరిక లేని వారికి ముందు నుంచీ సన్నద్ధ మవడం సాధ్యం కాకపోవచ్చు. అయినా నిరుత్సాహపడొద్దు. అలాంటప్పుడు నిమిషాల్లో మెరిసిపోవడానికి ఈ ప్యాక్‌లు ప్రయత్నించేయండి.

- అరటిపండు గుజ్జుకు కాస్త తేనె, చెంచా నిమ్మరసం కలిపి ముఖానికి, మెడకి పట్టించండి. పావుగంటయ్యాక చేతిని కాస్త తడి చేసుకుంటూ రుద్ది, చల్లటి నీటితో కడిగేస్తే సరి. మృతకణాలు తొలగడమే కాదు. చర్మాన్ని మృదువుగా, మెరిసేలా చేస్తుంది.
- పావుకప్పు కలబంద గుజ్జుకు స్పూను బాదం నూనె కలిపి ముఖానికి, మెడకి రాయాలి. వీటిల్లోని విటమిన్-ఇ చర్మాన్ని ఆరోగ్యంగా కనిపించేలా చేస్తుంది. పావుగంట ఉంచుకొని కడిగేసుకుంటే చర్మానికి కావాల్సిన తేమా అందుతుంది.
- చిన్న బొప్పాయి ముక్క రెండు స్పూన్ల ఓట్స్, స్పూను పంచదార, కాస్త తేనె కలిపి మెత్తగా మిక్సీ పట్టాలి. ముఖా నికి, మెడకి పట్టించి అయిదు నిమిషాలు మర్దనా చేసి, కాసేపు వదిలేయాలి. తర్వాత వృత్తాకారంలో రుద్దుతూ కడిగేస్తే సరి.
- ముల్తానీ మట్టికి కొన్ని పుదీనా ఆకులు, కొంచెం పెరుగు కలిపి మెత్తగా చేయాలి. దీన్ని ముఖానికి రాసుకొని ఆరాక కడిగేయండి. దద్దుర్లు, యాక్నే వంటివి ఉంటే చిన్నగా అవుతాయి. ముఖమూ కాంతిమంతమవుతుంది. తరచూ రాస్తోంటే మొటిమల తాలూకు మచ్చ తగ్గుతాయి. ❑

యాపిల్స్ తరిగాక అవి త్వరగా రంగు మారిపోతాయి. అలా కాకుండా ఉండాలంటే.. వాటిపై కొద్దిగా నిమ్మరసం చల్లండి. లేదా కత్తికి కొద్దిగా నిమ్మరసం రాసి ఆ తర్వాత యాపిల్‌ను కోయండి. ❑.

చెలి చిట్కా



# వ్యాపారాన్ని వదిలి సమాజ సేవకు కదిలి..



ఆర్థికంగా ఉన్నత కుటుంబంలో పుట్టారామె.. అత్తమామలూ పేరు మోసిన వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరైనా ఏం ఆలోచిస్తారు? కొత్తగా వ్యాపారం ప్రారంభించాలనో లేదంటే కుటుంబ వ్యాపారాన్ని లాభాల బాట పట్టించాలనో అనుకుంటారు. షైఫాలికా పండా కూడా ఇలాగే ఆలోచించి ఉంటే. తన విజయవంతమైన వ్యాపారవేత్తగానే మిగిలిపోయేవారు. కానీ తను ప్రజల సంక్షేమం గురించి ఆలోచించారు. వెనకబడిన వర్గాలకు చెందిన మహిళల అభ్యున్నతిపె దృష్టి పెట్టారు. అందుకే ఓ సామాజిక వేత్తగా ఇప్పుడు దేశ వ్యాప్తంగా ప్రజల నోళ్లలోనానుతున్నారు. ఔత్సాహిక వ్యాపారవేత్తలు, స్థూల-సూక్ష్మ వ్యాపారాలు ప్రారంభించిన మహిళల్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారు. జి 20 సదస్సు నేపథ్యంలో. ఈసదస్సుకు సంబంధించిన పలు లక్ష్యాల గురించి ఇటీవలే పంచుకున్నా రామె. ఈ నేపథ్యంలో షైఫాలిక గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం.

షైఫాలికది ఢిల్లీ. ఇండియన్ మెటల్స్ అండ్ ఫెర్రో ఎలాయిస్ లిమిటెడ్ సంస్థ వ్యవస్థాపకులైన బన్సీధర్ పండా, ఇలా కోడలు ఆమె. చిన్నతనం నుంచీ వ్యాపారరంగంలోకి రావాలని కలలు కన్న ఆమె.. 2007లో ఓ సంస్థను ప్రారంభించారు. దాని అభివృద్ధికి సంబంధించిన ఫ్రేమ్‌వర్క్‌ని కూడా డిజైన్ చేసుకున్నారు. కానీ ఒకానొక సంఘటనతో తన మనసు మార్చుకున్నారు షైఫాలిక.

**అలా సేవ ఐపు అడుగు .....** అనుభవమే ఆలోచనకు బీజం వేస్తుందంటారు. తన జీవితం కూడా ఇలాగే మలుపు తిరిగిందంటున్నారు షైఫాలిక. ఓ రోజు ఒడిశాలోని ఓ గ్రామంలో ఉన్న మా దగ్గరి బంధువొకరు తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. స్థానికంగా ఆస్పత్రికి తీసుకెళ్దామంటే. అక్కడ వైదు సదుపాయాలు లేవు. దాంతో హుటాహుటిన ఢిల్లీ తీసుకు రావాల్సి వచ్చింది. మరి, డబ్బున్న వాళ్ల పరిస్థితే ఇలా ఉంటే.. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజల పరిస్థితేంటి? అన్న ఆలోచన నా మదిలో మెదిలింది. అప్పటిదాకా నా మనసులో వ్యాపారం తప్ప మరో ఆలోచన లేదు. కానీ ఈ సంఘటన తర్వాత నేను ప్రపంచాన్ని చూసే దృష్టి కోణం మారింది. వ్యాపారం చేస్తే నేనొక్కదాన్నే ఎదగగలుగుతా. అదే గ్రామీణ ప్రాంతాల్లో సకల సదుపాయాలు కల్పించి. విద్య, వైద్యం వంటి అంశాల్లో అక్కడి వారిలో కనీసం అవగాహన కల్పిస్తే నాతో పాటు నా చుట్టూ ఉన్న వాళ్లూ ఎదగగలుగుతారనిపించింది. ఈ ఆలోనే 2011లో బన్సీధర్ అండ్ ఇలా పండా ఫౌండేషన్ పేరుతో స్వచ్ఛంద సంస్థను ప్రారంభించేలా చేసింది.. అంటున్నారు షైఫాలిక. తన అత్తగారి స్ఫూర్తితో, అత్తమామల పేరు మీద ప్రారంభించిన ఈ ఎన్జీవో ద్వారా ఇప్పటివరకు ఇడిశాలోని ఐదు జిల్లాలను అభివృద్ధి చేశారు. అక్కడి మహిళల అభ్యున్నతికీ పాటు పడుతున్నారామె.

**250 గ్రామాల్లో మార్పు....** తన ఎన్జీవో ద్వారా ఒడిశాలోని మారుమూల గ్రామాల అభివృద్ధికి నడుం బిగించిన షైఫాలిక.. ఆరోగ్యం, విద్య, తాగు నీరు పరిశుభ్రత, జీవనోపాధి.. తదితర అంశాలపై దృష్టి సారించారు. ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. దేశవ్యాప్తంగా ఉన్న పలు స్వచ్ఛంద సంస్థలతో కలిసి పని చేస్తున్నారు. ఇల్లాలి చదువు ఇంటికే కాదు.. దేశానికే వెలుగు అన్న సూత్రాన్ని నమ్ముతారు షైఫాలిక అందుకే గ్రామ స్థాయిలోని మహిళలకు నాణ్యమైన విద్యను అందించడం కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాగే వారికి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూనే.. స్వయం శక్తితో ఎదిగేందుకు కావాల్సిన చేయూతను అందిస్తున్నారు. అంతేకాదు.. ఇంజినీరింగ్, మెడిసిన్, వివిధ రకాల కళల్లో ప్రావీణ్యం కనబరిచే పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం ప్రత్యేక స్కాలర్‌షిప్‌లు కూడా అందిస్తున్నారామె. ఆరోగ్యం, విద్య, నైపుణ్యాల్ని పెంపొందించుకోవడం, జీవనోపాధి.. ఇవన్నీ ప్రతి ఒక్కరి కనీస హక్కులు. అవగాహన నడుపాయాల్లేక చాలామంది గ్రామీణ ప్రజలు వీటికి దూరమవుతున్నారు. అందుకే నా ఎన్జీవో ద్వారా ఇవన్నీ వారికి దగ్గర చేస్తున్నా. గ్రామాల్లో ఉండే మహిళల్లో 90 శాతం మంది నిరక్షరాస్యులే . వారికి నాణ్యమైన విద్య అందిస్తే.. స్వయం ఉపాధి అవకాశాల్ని అందిస్తారు. తద్వారా దేశం అభివృద్ధి చెందుతుంది. అందుకే ఇలాంటి మహిళలకూ ఆయా అంశాల్లో చేయూతను అందిస్తున్నాం.. అలాగే వారికి ఆన్‌లైన్ ఉపయోగంపై పట్టు పెంచేందుకూ కృషి చేస్తున్నాం.. ఈ డిజిటల్ లిటరసీ విధానాన్ని వాళ్లు అందిపుచ్చుకుంటే వాళ్ల జీవితాల్లో ఎన్నో సానుకూల మార్పులు చోటుచేసుకుంటాయి.



అంటున్నారు షైఫాలిక. ఇలా తన సంస్థ ద్వారా ఇప్పటివరకు ఒడిశాలోని ఐదు జిల్లాల్లో.. సుమారు 250 గ్రామాలను అని రకాలుగా అభివృద్ధి చేశారామె.

**జి 20లో ప్రధాన అంశమదే !....** ప్రస్తుతం ఓ వైపు స్వచ్ఛంద సంస్థ పనులతో బిజీగా ఉన్నప్పటికీ.. తన కుటుంబ వ్యాపార మైన ఐఎంఎఫ్ఎ సంస్థలోని కార్పొరేట్ సమాజిక బాధ్యత విభాగానికి చీఫ్ ఆఫీసర్‌గానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు ఆమె. ఔత్సాహిక వ్యాపారవేత్తలు, స్థూల-సూక్ష్మ వ్యాపారాలు ప్రారంభించిన మహిళల్ని కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో పలు అవగాహన కార్యక్రాలు, వర్క్‌షాప్స్ నిర్వహిస్తున్నారు. నా దృష్టిలో మహిళలు రెండు రకాలు. ఒకటి-అవకాశాలు ఉన్నవారు, రెండోది- అవకాశాలు లేనివారు. అవకాశాలున్న వారు ఎలాగైనా ఎదగగలుగుతారు. కానీ అవకాశాలు లేని వారికి చేయూత, ప్రోత్సాహం, అన్ని విధాలుగా వారికి శిక్షణ అందించడం అవసరం. జి 20 సదస్సులో ఇదే ప్రధాన అంశం కానుంది. జి20 దేశాల్లో అవకాశాలు అందని, ప్రోత్సాహం లేని ఔత్సాహిక మహిళా వ్యాపరావేత్తల సమస్యల్ని గుర్తించి.. వారికి విద్య, జీవన నైపుణ్యాలు నేర్పించడం పైనే చర్చిస్తున్నారు. అలాగే వారికి ఆయా అంశాలపై మెంటర్‌షిప్ ప్రోగ్రామ్స్ కూడా నిర్వహిస్తున్నారు. ఇక ఆయా దేశాల నుంచి వచ్చిన మెంటర్స్ ప్రసంగాలు, వ్యాపారవేత్తల సక్సెస్ స్టోరీస్. ఔత్సాహిక మహిళలకు స్ఫూర్తినిస్తాయి అంటున్నారు షైఫాలిక . ❑

# నెయ్యి స్వచ్ఛమైందో కాదో..



దేశీ నెయ్యిలో పోషకాలతోపాటు యాంటీ ఆక్సిడెంట్ సమ్మేళనాలూ మెండు. దీని వల్ల రుచితోపాటు ఆరోగ్యమూ. ఇన్ని ప్రయోజనాలున్న ఈ నెయ్యి స్వచ్ఛమైందో కాదో తెలుసుకునేదెలా..

**నీళ్లతో పరీక్ష..** గ్లాసు నీటిలో చెంచా నెయ్యి వేయండి. నెయ్యి నీళ్లపై తేలితే అది స్వచ్ఛమైంది. అదే అడుగుకు చేరితే కల్తీ అని.

**వేడి చేయడం ..** పాన్‌లో రెండు మూడు చెంచాల నెయ్యి వేసి కాసేపు వేడి చేయాలి. ఆ తర్వాత ఓ రోజంతా దాన్ని అలా వదిలేయాలి. మరుసటి రోజు అది చిన్న చిన్న రేణువుల్లా మారి సువాసనలు వెదజల్లుతుంటే స్వచ్ఛమైందేనని. మద్దలానే ఉంటే కల్తీ అని.

**ఉప్పుతో..** రెండు చెంచాల నెయ్యిలో అర చెంచా ఉప్పు వేసి పక్కన పెట్టాలి. ఇరవై నిమిషాల తర్వాత నెయ్యి రంగు మారితే అది కల్తీ అనే అర్థం.

**ఇలా కూడా కనిపెట్టొచ్చు...**

- కాస్త నెయ్యిని అరచేతిలో వేసుకోండి. కాసేపటికి అది కరిగితే నాణ్యమైందని అర్థం.
- చెంచా నెయ్యిని పాన్‌లో వేసి వేడి చేయాలి. వెంటనే కరిగి ముదురు చాక్లెట్ రంగులోకి మారితే అది స్వచ్ఛమైంది. కరగడానిక ఇఎక్కువ సమయం పట్టి లేత పసుపు రంగులోకి మారితే మాత్రం తేడా ఉన్నట్లు. ❑

# వీటి నిల్వలో జాగ్రత్తలు

శాకాహారం, మాంసాహారం.. ఏదైనా ఘుమఘుమలాడాలంటే మసాలాలు దట్టించాల్సిందే! అయితే వాటిని నిల్వ చేయడంలో కొన్ని జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి. అవేంటంటే ! దాల్చినచెక్క, లవంగం, ధనియాలు, జీలకర్ర.. ఏ మసాలాలయినా గాలి చొరని గాజు సీసాల్లోనో, చిన్నజాడీలోనో వేసుకుంటే మంచిది. కాసిన్ని ధనియాలూ, కొద్దిగా ఎండు మిర్చీ, జీలకర్ర కలిపి వేయించి పొడి చేసి పెట్టుకోండి. మీ పని సులువవుతుంది. ఈ పొడి చల్లితే వేపుళ్ల సువాసన వస్తాయి. ఈమిశ్రమానికి కాస్త మిరియాల పొడిలో కలుపుకోవాలి. ఆ కొట్టిన మసాలాపొడిని కూడా గాజు సీసాల్లో ప్యాకెట్లు చింపి గాలికి వదిలేస్తే.. తేమ చేరి బూజు పడుతుంది. ఘాటైన వాసనలూ పోతాయి. ఫలితంగా వంటకాల్లో వాడినప్పుడు రుచిని కూడా క్రమంగా కోల్పోతాయి. దినుసుల్ని నూనె లేకుండా వేటికవే దోరగా వేయించుకుని.. అప్పుడు పొడి కొట్టుకుంటే మంచి పరిమళం ఉంటుంది. ఎండుమిర్చీ, ధనియాలూ, సోంపూ, కరివేపాకూ, జీలకర్ర వంటివాటినీ విడిగా దోరగా వేయించుకుని తర్వాత తగుపాళ్లలో కలిపి మసాలా పొడిచేర్చి చాట్ మసాలాలా వాడుకోవచ్చు. ❑



# కాజూ చికెన్



**కావలసిన పదార్థాలు:** చికెన్ (బోన్‌లెస్): ఒక కప్పు, జీడిపప్పు, పావుకప్పు, శెనపిండి రెండు టేబుల్ స్పూన్లు, కార్న్‌ఫ్లోర్, మైదా, ఒక టేబుల్ స్పూన్ చొప్పున, పచ్చిమిర్చి: రెండు , కారం రెండు టీస్పూన్లు, పసుపు: పావు టీస్పూన్, ఉప్పు తగినంత, అల్లం వేల్లుల్లి పేస్ట్ : అర టీస్పూన్, మిరియాల పొడి: పావు టీ స్పూన్, గరం మసాలా, పావు టీసూప్పన్, నూనె: సరిపడా, కరివేపాకు, కొత్తిమీర కొద్దిగా, ఫుడ్ కలర్: చిటికెడు

**తయారీ విధానం :** ముందుగా చికిన్‌ను బాగా కడిగి చిన్నచిన్న ముక్కల్లా కోసు కోవాలి. గిన్నెలో చికెన్, చికెన్, బీడి పప్పు, శెనపిండి, మైదా, కార్న్‌ఫ్లోర్, తురిమిన పచ్చిమిర్చి, కారం మిరియాల పొడి, అల్లం వెల్లుల్లి పేస్ట్ పసుపు, ఉప్పు, గరం మసాలా, ఫుడ్‌కలర్ వేసి బాగా కలిపి అరగంట పాటు పక్కన పెట్టుకోవాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి, వేడయ్యాక చికెన్ మిశ్రాన్ని విడివిడిగా వేసుకుని ఎర్రగా వేయించుకోవాలి. పై నుంచి కరివేపాకు, కొత్తిమీర తురుము చల్లుకుంటే కరకరలాడే కాజూ చికెన్ పకోడి సిద్ధం. ❑

# ఈ అలవాట్లతో ఆనందంగా..

కొంతమంది అమ్మయిలు తెల్లవారుతుందంటేనే బోరు కొడుతున్నట్లు అనిపిస్తుంది. రోజంతా ఏదో పోగొట్టుకున్నట్లు ఉంటుంది. ఈ ఆలోచన లొస్తున్నాయంటే ఈ కింది అలవాట్లు నేర్చుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

**నవ్వుతూ..** ముఖంపై చిరునవ్వు చెదరకూడదు. నవ్వడంవల్ల మెదడులో డోపమైన్ విడుదలై మరింత సంతోషాన్నిస్తుంది. అలాగని తెచ్చి పెట్టుకున్నట్లుగా కాకుండా మనస్ఫూర్తిగా నవ్వాలి. ఆ భావం మనసును ఉత్సాహపరుస్తుంది. నిద్ర లేవగానే అద్దంలో చూసుకొంటూ.. ఓసారి నవ్వి చూడడి. ఉల్లాసంగా రోజు మొదలవ్వడమే కాదు, ప్రతికూల ఆలోచనలూ.. రావు. నవ్వు ముఖ కండరాలకు వ్యాయామంగా మారి రక్త ప్రసరణ కూడా బాగా జరుగుతుంది. దీంతో మీ ముఖారవిందం మరింత అందాన్ని తెచ్చిపెట్టుకుంటుంది. మరింకెందుకాలస్యం.. ఉదయం లేవగానే కోపం, విసుగులను దూరంగా నెట్టేసి, ఓసారి హాయిగా నవ్వేయండి.


**వ్యాయామం ...** ఉదయం శరీరమంతా బద్ధకంగా అనిపించొచ్చు. కండరాలకు కాస్తంత కదలిక వచ్చేలా చిన్నచిన్న వ్యాయా మాలు చేస్తే చాలు. శరీరం ఉత్సాహాన్ని తెచ్చుకుంటుంది. లేదంటే రోజంతా ఆ బద్ధకం అలాగే ఉండి, ఏ పనీ చేయబుద్ధికాదు. నిరుత్సాహంగానూ అనిపిస్తుంది. వ్యాయామంతో రోజుని ప్రారంభిస్తే ఎంతో ఆరోగ్యం. ఒత్తిడి, ఆందోళన వంటివీ.. దూరమై సంతోషం, ఆత్మ విశ్వాసం దరిచేరతాయి. ఇవన్నీ ముఖంలో ప్రతిఫలించి అందం, ఆరోగ్యం రెండూ సొంతమవుతాయి.



**నిద్ర...** రాత్రి మంచంపైకి చేరడానికి రోజూ నిర్ణీత సమయాన్ని పాటించాలి. 6-7 గంటల సమయాన్ని నిద్ర కేటాయిస్తేనే, తెల్లారే సరికి మెదడు ఉత్సాహంగా ఉంటుంది. రోజంతా చురుకుగా పని చేయగలుగుతుంది. లేదంటే అలసటగా అనిపించి, సమయం దొరికితే చాలు.. చిన్న కునుకు వేద్దామా అనిపిస్తుంటుంది. ఏ పనిపైనా.. ఆసక్తి రాదు.

**కృతజ్ఞతగా..** మనిషిగా జీవించగలిగే అదృష్టం కలుగుతున్నందుకు కృతజ్ఞతగా ఉండాలి. ఎన్నో అనారోగ్యాలు, కష్టాలు, సమస్యలమధ్య బతుకుతున్న ఆరికన్నా మన పరిస్థితి నయం కదా అనుకోవాలి. అప్పుడే జీవితాన్ని ప్రేమించగలుగుతాం. రోజూఐ ఎవరికైనా చిన్న సహాయాన్ని చేయాలనే నియమం ఎంతో ఆనందాన్నిస్తుంది. ప్రతికూల ఆలోచనలకు దూరంగా ఉంటూ.. ప్రతి నిమిషాన్నీ సంతోషంగా మలుకోవడానికి ప్రయత్నిస్తే చాలు అంతా ఆనందమే. ❑

# దేవి పద్మాక్షి



ఆమె పద్మోద్భవ, పద్మముఖి, ఆ దేవి పద్మాక్షి, పద్మప్రియ. ఆ తల్లి పద్మహస్త, పద్మసుందరి, అంతటి మహిమా న్విత, మహామాత పద్మావతిగా శ్రీ వేంకటేశ్వరుని వక్షస్థలంపై కొలువుతీరింది. కోటి ప్రభలతో భక్తుల పాలిట కొంగు బంగారమై కరుణరసాన్ని కురిపిస్తోంది. అలమేలు మంగగా, ఆపదమొక్కులవాడికి సమంగా ఆరాధనలు అందుకుంటోంది. తిరుమలలో తండ్రి శ్రీనివాసుడు అధినేత అయితే, తిరుచానూరులో తల్లి పద్మా వతి అధినేత్రి. అయ్యవారిది సూర్య ప్రభ అయితే అమ్మవారిది చంద్రప్రభ ! అలమేలు అర్ధభాగమై లేనినాడు మంగ పతి వైభవమూ అసంపూర్ణమేనని భక్తుల విశ్వాసం. స్వామివారి తిరుమల క్షేత్రం ఎంత ప్రాచీనమో, శ్రీలక్ష్మికి నెలవైన తిరుచానూరూ అంతే ప్రాచీనం. ఒకే దివ్యశక్తి రెండు రూపాలుగా ఇరుక్షేత్రాల్లో ప్రకటితమవుతోంది. ఈ క్షేత్రానికి అలమేలుమంగపట్నమని కూడా పేరు. పూర్వం ఇక్కడ శుకమహరి ఆశ్రమం ఉన్నందున శ్రీశుకుని ఊరుగా పిలిచే వారట. అదే 'తిరుశుక నూరు'గా తిరుచ్చుకనూరు'గా కాలక్రమంలో 'తిరుచానూరు'గా మారిందంటారు. ఊరి నడిబొడ్డునున్న పద్మ సరోవరమనే కోనేటిలోనే సాక్షాత్తూ, శ్రీమహాలక్ష్మి బంగారు పద్మంలో అవతరించిందని పురాణ కథనం. ఆ దేవియే పద్మావతి, అలమేలుమంగ పేర్లతో పూజలు అందుంటోంది. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి నుంచి పద్మావతీదేవికి పసుపు కుంకుమలు, చందనం, చీరసారె, ప్రసాదాలు పంప టం ఆనవాయితీ. ఆ రోజు తిరుమల నుంచి అర్చకులు, భక్తులు కాలినడకన, ఏనుగులపై సారెను సంప్రదాయబద్ధం గా తిరుచానూరుకు మంగళ వాయిద్యాల తో తీసుకొస్తారు. వాటితో పద్మ సరోవర తీరాన పద్మావతి అమ్మవారికి, సుదర్శన భగవానునికి ఎంతో వైభవంగా తిరు మంజనం నిర్వహిస్తారు. ❑



ఆధ్యాత్మికం

# సానుకూల పెంపకం అవసరం

సానుకూల పెంపకమేపిల్లల ఎదుగుదలకు, వారు భవిష్యత్తులో పురోభివృద్ధి దిశగా అడుగులేయడానికి ఉపయోగపడిందని ఓ అధ్యయనం ద్వారా తెలిసింది. వారి పెంపకంలో ప్రధానంగా నాలుగు రకాలు కనిపించాయి. మీదే రకమో చూడండి..

**అధికార పూర్వకం..** ఈ తరహా పెంపకంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు కఠినంగా ఉంటూ తాము పెట్టిన నియమాలను శిరసావహించేలా చేస్తున్నారు. ఎదురు ప్రశ్నించడానికి తల్లిదండ్రులు అనుమతించరు. పిల్లల వల్ల పొరపాటు జరిగితే శిక్షించడానికి కూడా వెనుకాడరు. దీంతో పిల్లల్లో ఆత్మవిశ్వాసం కొరవడటం, ఆందోళన, ఒత్తిడి, భయం వంటివి ఎక్కువగా కనిపించాయి.

**అదో లోకం...** పిల్లలతో అతితక్కువ కమ్యూనికేషన్, వారి జీవనశైలితో ప్రమేయం లేకుండా తల్లిదండ్రులు బాధతారహితంగా ఉంటారు. ఈ పెంపకంలో పెరిగిన పిల్లలు ఎదుటి వారి భావోద్వేగాలకు ప్రతిస్పందించడంలో వెనకబడ్డారు. ఆందోళన, ఒత్తిడితో కనిపించారు. ఎదుటి వారిని ప్రేమించలేక పోవడంతోపాటు అనవసర ద్వేషాన్ని పెంచుకొని హింసకి కూడా వెనుకాడని ప్రమాదకరమైన స్వభావం ఈ పిల్లల్లో కనిపించింది.

**మితి మీరిన స్వేచ్ఛ..** పిల్లలు అడిగిన వాటన్నింటికీ అనుమతివ్వడం, క్రమశిక్షణ, నియమాలు లేకుండా పెంచడం కనిపించింది. పిల్లలతో తమకెటువంటి సంఘర్షణ ఎదురు కాకూడదని తల్లిదండ్రులు భావించారు. వారిపై నమ్మకతోపాటు ఎదురయ్యే అనుభవాలతో వారే పాఠాలు నేర్చుకుంటారనే ఉద్దేశంతో స్వేచ్ఛనిచ్చారు పిల్లల ప్రవర్తనలో చెడు కనిపిచినా హద్దులు గీయలేదు. ప్రతికూల పరిణామాలెదురైనా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఇలా పెరిగిన పిల్లల్లో ఆలోచన లేకుండా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం, నియమాలను, హద్దులను అంగీకరించక పోవడం, దూకుడు స్వభావం అలవాటై పోయాయి.



**సానుకూల ధోరణి...** ముఖ్యమైన అంశాల్లో మాత్రమే చిన్నారులకు నియమాలు, నిబంధనలు విధించారు. భవిష్యత్తులో అవి ఎలా ఉపయోగపడతాయో సున్నితంగా అవగాహన కలిగించి, ఇష్ట పూర్వకంగా పాటించేలా చేశారు. సమయ పాలన విలువ తెలిసేలా చేశారు. వారికి ఎక్కువ సమయాన్ని కేటాయించడం వారు చెప్పేది వినడంతో పాటు, వారి భావోద్వేగాలకు స్పందించారు. పొరపాటు జరిగినప్పుడు మరోసారి అలా కాకుండా అవగాహన కలిగించారు. సొంత నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహిం చారు. ఇవన్నీ వారిలో అందరిపట్ల గౌరవ మర్యాదలు, ప్రేమ వంటివి కలిగేలా చేశాయి. ❑

# విరాట్ కోహ్లీకి గోల్డ్ మెడల్... ఎందుకో తెలుసా..?

**న్యూఢల్లీ:** వన్డే ప్రపంచకప్‌లో టీంఇండియా శుభారభం చేసింది. ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఆరు వికెట్ల తేడాతో గెలుపొందింది. అసీస్ నిర్దేశించిన 200పరుగుల లక్ష్య చేధనలో రోహిత్, ఇషాన్ కిషన్, శ్రేయల్ అయ్యర్, విఫలమైనా కోహ్లా (85), కేఎల్ రాహుల్ (97) నిలదొక్కుకుని భారత్‌కు అద్భుతమైన విజయాన్ని అందించాడు. ఈమ్యాచ్‌లో కోహ్లా బ్యాటింగ్‌లోనే కాదు ఫీల్డింగ్‌లోనూ అదరగొట్టాడు. ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్ కూడా మంచి డ్రైవ్‌లు చేశారు.



ఈనేపథ్యంలో మ్యాచ్‌లో అత్యుత్తమ ఫీల్డింగ్ చేసిన ఆటగాడికి 'బెస్ట్ ఫీల్డర్ ఆఫ్ ది మ్యాచ్ " అవార్డుతోపాటు గోల్డ్ మెడల్ ఇవ్వాలని భారత ఫీల్డింగ్ కోచ్ దిలీప్ నిర్ణయిచారు. ఈఅవార్డు కోసం కోహ్లా, శ్రేయస్, ఇషాన్ పోటీ పడగా.. చివరకు విరాట్‌కు అవార్డు దక్కింది. బుమ్రా బౌలింగ్‌లో అసీస్ ఓపెనర్ మిచెల్ మార్ష్ (0) ఇచ్చిన క్యాచ్‌ను స్లిప్‌లో ఉన్న కోహ్లా మెరుపు వేగంతో డ్రైవ్ చేసి అందుకున్నాడు. దీంతో అతడిని బెస్ట్ ఫీల్డర్‌గా ఎంపిక చేశారు. ఇషాన్ శ్రేయస్ అయ్యర్ కూడా బాగా ఫీల్డింగ్ చేశారని దిలీప్ ప్రశంసించాడు.

గోల్డ్‌మెడల్ విజేతగా కోహ్లా పేరుతో ప్రకటించగానే భారత ఆటగాళ్లందరూ కేరింతలు కొట్టారు. అనంతరం కోచ్ దిలీప్ గోల్డ్‌మెడల్ బహుకరిస్తుంగా..కోహ్లా మెడలో వేయాలని కోరాడు. దీంతో బంగారు పతకాన్ని కోహ్లా మెడలో వేశాడు. అనంతరం ఫోటోలకు ఫోజులిచ్చారు.



# న్యూజిలాండ్ వరుసగా రెండో విజయం

## నెదర్లాండ్‌పై 99పరుగుల తేడాతో గెలుపు

## ఐదువికెట్లు పడగొట్టిన బౌలర్ మిచెల్ శాంటర్న్

## పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన కివీస్

**హైదరాబాద్:** వన్డేప్రపంచ కప్ 2023లో న్యూజిలాండ్ వరుసగా రెండో మ్యాచ్‌లోనూ గెలుపొందింది. ఉప్పల్‌వేదికగా నెదర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 99పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో ప్రపంచ కప్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని పదిలం చేసుకుంది. 323పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్ 46.3 ఓవర్లలో 223పరుగులకు ఆలౌటైంది. నెదర్లాండ్ బ్యాటర్లలో కోలిన్ అంకెర్మాన్ (69: 73బంతుల్లో, 5ఫోర్లు ) అర్ధశతకంతో రాణించగా మిగిలినవారు విఫలం అయ్యారు. కివీస్ బౌలర్లలో మిచెల్ సాంటర్నర్ ఐదువికెట్లతో నెదర్లాండ్ పతనాన్ని శాసించగా మాట్ హెన్రీ మూడు వికెట్లు, రచిన్ రవీంద్ర వికెట్ పడగొట్టారు.

అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 322 పరుగులు చేసింది. కివీజ్ బ్యాటర్లలో విల్‌యంగ్ (70: 80బంతుల్లోన్ల 7ఫోర్లు,2సిక్స్‌లు),టామ్ లాథమ్ (53: 46బంతుల్లో 6ఫోరున్ల , 1సిక్స్ ), రచిన్ రవీంద్ర (51: 51బంతుల్లో 3ఫోర్లు ,1సిక్స్ )ఆఫ్ సెంచరీలు చేశారు.

డారిల్ మిచెల్ (48: 47బంతుల్లో 5ఫోర్లు , 2సిక్స్‌లు )త్రుటిలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నాడు. డేవాన్ కాన్వే (32) రాణించగా ఆఖరి ఓవర్లో మిచెల్ సాంట్నర్ (36: 17బంతుల్లోన్ల 3ఫోర్లు ,2సిక్స్‌లు )దూకుడుగా ఆడటంతో కివీస్ స్కోర్ మూడు వందలు దాటింది. నెదర్లాండ్ బౌలర్లలో ఆర్యన్ దత్, పాల్ వాన్ మీకెరెన్, రోలోఫ్ వాన్‌డెర్ మెర్వేలు తలా రెండు వికెట్లు తీయగా బాస్‌డి లీడే ఓవికెట్ పడగొట్టాడు.

# స్పోర్టింగ్ నేషన్‌దిశగా భారత్ పయనం

## అందుకు ఆసియా క్రీడల ఫలితాలే ఉదాహరణ

### -ఒలింపిక్ గోల్డ్‌మెడలిస్ట్ నీరజ్‌చోప్రా




**హైదరాబాద్:** భారత్ స్పోర్టింగ్ నేషన్‌దిశగా పయనిస్తుందని ఒలింపిక్ గోల్డ్‌మెడలిస్ట్ నీరజ్‌చోప్రా అన్నారు. సోమవారం హైదరాబాద్ వచ్చిన నీరజ్ గచ్చిబౌలిలోని గోపీచంద్ అకాడమీని సందర్శించాడు. అనంతరం బంజారాహిల్స్‌లో జరిగిన ఓకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంతో పోలిస్తే క్రీడారంగ పరిస్థితుల్లో చాలా మార్పులు వచ్చాయన్నారు. క్రీడాకారులు, క్రీడారంగం అభివృద్ధి చెందుతుందని అనడానికి ఆసియా క్రీడల ఫలితాలే నిరద్శనం అన్నారు. గత ఆసియాకప్ కంటే ఈసారి 37పథకాలు అధికంగా సాధించడంతో పాటు 100మెడల్స్ మైలురాయిని కూడా అధిగమిచామని పేర్కొన్నారు. ఈస్ఫూర్తితో మరింత మంది క్రీడాకారులు తయారువుతారని ఇంత పెద్దదేశంలో ఇప్పటికిప్పుడు అత్యద్భుతంగా క్రీడామౌలిక సదుయాలను మెరుపర్చాలంటే కష్టమని ఇందుకు కొంత సమయం పడుతుందన్నారు. ఈలోపు యువత తమకు అదుబాటులో ఉన్న సదుయాలను ఉపయోగించి, పట్టుదల ఓపికతో లక్ష్యం దిశగా ప్రయాణం చేయాలని సూచించారు. హైదరాబాద్ గురించి మాట్లాడుతూ తాను గచ్చిబౌలి నుంచి వస్తుండగా చేస్తే ఎత్తైన భవనాలు, ఎంఎన్సీ కంపెనీలతో రూపురేఖలు మొత్తం మారిపోయాయని తెలిపారు. హైదరాబాద్‌లో స్పోర్ట్సింగ్ కల్చర్ చాలా బాగుంటుందని ఇక్కడ బ్యాడ్మింటన్, వాటర్ స్పోర్ట్స్‌కు మంచి సదుపాయాలున్నాయని నీరజ్ చోప్రా పేర్కొన్నారు.

# ఇద్దరు క్రికెటర్లపై హెచ్‌సిఎ వేటు

## మహ్మద్ బాబిల్లేవ్, శశాంక్ మెహ్రోత్రాలపై ఐదేళ్లపాటు నిషేధం

### జట్టు ఎంపిక సమయంలో తప్పుడు పత్రాలు అందజేశారని ఆరోపణ

**హైదరాబాద్:** హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సిఏ ) తాజాగా ఇద్దరు క్రికెటరన్లపై నిషేదం వేటు వేసింది. అండర్ 19, క్రికెటర్ మహ్మద్ బాబిల్లేవ్, రిజిస్టర్ అటగాడు శశాంక్ మెహ్రోత్రాలను ఐదేళ్లపాటు నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జట్టు ఎంపిక సమయంలో వీరిద్దరూ తప్పుడు పత్రాలు సమర్పించినట్లు హెచ్‌సిఏ నిర్ధారించింది. మోసపూరితంగా పత్రాలు రూపొందించి, వాటి సాయంతో జట్టుకు ఎంపికవ్వాలని భావించారని హెచ్‌సిఏ ఆరోపించింది.

దీనిపై హైదరాబాద్ క్రికెట్ సంఘం సిఈఓ సునీల్ కాంటే స్పందించారు. తమ విచారణలో సదరు ఆటగాళ్లు దోషులని నిర్ధారణ అయియ్యిందని, దాంతో వారిని జట్ల నుంచి తొలగించామని వెల్లడించారు. హెచ్‌సిఏ నిబంధనల పట్ల క్రికెట్ క్లబ్బులు, కోచింగ్ అకాడమీలు ఆటగాళ్లకు అవగాహన కల్పించాలని సూచించారు. మెరుగైనక్రికెట్ వ్యవస్థ కోసం తాము కృషి చేస్తున్నామని కాంటే పేర్కొన్నారు.

# చమురు ధరలు పైపైకి

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య భీకర యుద్ధం కొనసాగుతోంది. పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్ ఇజ్రాయెల్‌పై పెద్దఎత్తున రాకెట్ల దాడి చేసింది. ఈ దాడిలో ఇజ్రాయెల్ దక్షిణ ప్రాంతం ఎక్కువగా దెబ్బతింది. వందలాది మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి ప్రారంభించిన తర్వాత చమురు ధరలు సోమవారం 4శాతానికిపైగా పెరిగాయి. ముడిచమురు అధికంగా ఉన్న ప్రాంతంలో యుద్ధ వాతావరణం నెలకొనడంతో చమురు సరఫరాలపై ఆందోళనలు తలెత్తాయి. దీంతో ముడి చమురు ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఆసియా మార్కెట్లో బ్రెంట్ 4.7 శాతం పెరిగి 86.65 డాలర్లకు చేరుకోగా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియన్ 4.5శాతం పెరిగి 88.39 డాలర్లకు చేరుకుంది. రష్యా, సౌదీ అరేబియా ఉత్పత్తి కోతల కారణంగా సరఫరా తగ్గిపోవడంతో చమురు ధరలు ఇప్పటికే పెరిగాయి. తాజాగా ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధ సంక్షోభం ప్రపంచ ద్రవ్యోల్బణ ఆందోళనలను మరింత పెంచుతోంది. ప్రధాన చమురు ఉత్పత్తి దేశాల్లో ఇరాన్ కూడా ఒకటి. తాజాగా ఈ దేశం హమాస్‌కు మద్దతిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి ప్రతీకారంగా ఒకవేళ ఇరాన్‌పై దాడులు జరిగితే పరిస్థితులు దిగజారుతాయి. చమురు సరఫరాకు కీలకంగా ఉన్న హర్ముజ్ జలసంధిలో ఉద్రిక్తతలు తప్పవు. గతంలో ఓ సారి అమెరికా యుద్ధనౌకల్ని పంపేందుకు యత్నించిన సమయంలో హర్ముజ్‌ను మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించింది. తాజా ఉద్రిక్తతలు ప్రస్తుతం ఈ ప్రాంతానికి మాత్రమే పరిమితమైతే ఫర్వాలేదు. కానీ సౌదీ అరేబియా సహా ఇతర దేశాల వరకు పాకితే మాత్రం ప్రమాదం పొంచి ఉన్నట్లేనని నిపుణులు విశ్లేషిస్తున్నారు.





# 'షెకెల్'కు సెంట్రల్ బ్యాంకు మద్దతు

**జెరూసలేం, అక్టోబరు 9:** ఇజ్రాయెల్, గాజా మధ్య నెలకొన్న యుద్ధం, సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో బ్యాంకు ఆఫ్ ఇజ్రాయెల్ సంచలన నిర్ణయాన్ని ప్రకటించింది. బహిరంగ మార్కెట్లో గరిష్టంగా 30 బిలియన్ డాలర్ల విదేశీ కరెన్సీని విక్రయించే ప్రణాళికలను సోమవారం ప్రకటించింది. దీంతో ఆ దేశ కరెన్సీ షెకెల్ భారీ నష్టాల నుంచి కోలుకుంది. గాజాలో పాలస్తీనా తీవ్రవాదులతో ఇజ్రాయెల్ పోరు నేపథ్యంలో ఆర్థిక పరిస్థితిని స్థిరీకరించే లక్ష్యంతో సెంట్రల్ బ్యాంకు ఈ నిర్ణయం తీసుకుందని నివేదిక వెల్లడించింది. స్వాప్ మెకానిజమ్ ద్వారా లిక్విడిటీని అందించేలా కృషి చేయనుంది. అలాగే మారకపు రేటులో అస్థిరత, మార్కెట్లు సాఫీగా కార్య కలాపాలకు అవసరమైన ద్రవ్యతను నిర్ధారించడానికి రాబోయే కాలంలో మార్కెట్లో జోక్యం చేసుకుంటామని తాజాగా విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించింది. ప్రకటనకు ముందు షెకెల్ 2 శాతానికిపైగా క్షీణించింది. డాలర్ మారకంలో 3.92 వద్ద 7-1/2 సంవత్స రాల కనిష్టస్థాయికి చేరుకుంది. ఇప్పటికే బలహీనంగా ఉన్న షెకెల్ 2023లో యునైటెడ్ స్టేట్స్ కరెన్సీకి వ్యతిరేకంగా 10శాతం క్షీణతను నమోదు చేసింది. ఈ క్షీణతకు ప్రధానంగా ప్రభుత్వ న్యాయపరమైన సమగ్ర ప్రణాళిక కారణంగా చెబుతున్నారు. ఇది విదేశీ పెట్టుబడులను గణనీయంగా పరిమి తం చేసిందని కూడా తెలిపింది. ముఖ్యంగా దేశంలోని టెక్ రంగానికి విదేశీ ప్రవాహాల పెరుగుదల మధ్య 200 బిలియన్ డాలర్లకు మించిన విదేశీ నిల్వలు పేరుకుపోవడంతో, ఇజ్రాయెల్ 2008 నుంచి విదేశీ కొనుగోళ్ల ద్వారా గణనీయమైన మొత్తాన్ని సంపాదించింది. ఎగుమతిదారులను రక్షించేలా ఈ ప్రణాళిక లని బ్యాంకు ఆఫ్ ఇజ్రాయెల్ గవర్నర్ అమీర్ యారోన్ రాయిటర్స్‌కు తెలియ చేశారు. కాగా ఇజ్రాయెల్ పాలస్తీనా యుద్ధంతో గ్లోబల్ క్రూడాయిల్ ధరలు భగ్గుమంటు న్నాయి. ఇజ్రాయెల్‌పై హమాస్ మిలి టెంట్ల మెరుపుదాడి, ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు వరుస వైమానిక దాడులు అక్కడి ప్రజలకు అతలాకుతలం చేస్తున్నాయి.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, అక్టోబరు 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభ మైన మార్కెట్లు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. ఇజ్రాయెల్-హమాస్ మధ్య ఉద్రిక్తతలు మార్కెట్ సెంటిమెంట్‌పై ప్రతికూల ప్రభావం చూపాయి. చమురు ధరలు పెరగడమూ సూచీలను కలవరపెట్టింది. ఇదే కారణంతో అంతర్జాతీయ మార్కెట్లలోనూ అనిశ్చితులు నెలకొన్నాయి. చివరికి సెన్సెక్స్ 483.24 పాయింట్లు క్షీణించి 65,512.39 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 141.15 పాయింట్లు నష్టపోయి 19,512.35 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌సి ఎల్ టెక్నాలజీ, టిసిఎస్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, ఎస్‌బిఐ, ఏసియన్ పెయింట్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టైటాన్ కంపెనీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. ప్రధానమంత్రి కుసుమ్ నుంచి రూ.149.71 కోట్ల ఆర్డర్ లభించినట్లు శక్తి పంప్స్ సోమవారం వెల్లడించింది. దీంతో ఈ షేరు 1.78శాతం క్షీణించి రూ.900 వద్ద నిలిచింది. కొత్త వెబ్ ఆధారిత కమొడిటీ డెరైవేటివ్స్ ప్లాట్‌ఫామ్‌ను తెరిచేందుకు సెబి టెక్ ప్యానెల్ నుంచి తమ ఆమోదం లభించినట్లు ఎంసిఎక్స్ వెల్లడించింది. కంపెనీ షేర్లు 1.25శాతానికిపైగా పెరిగి రూ.2,065 వద్ద నిలిచింది. ఇంట్రాడేలో ఈ షేరు రూ.2,150 వద్ద యేడాది గరిష్టానికి చేరింది.


# పసిడి ధరలపై ఇజ్రాయెల్-హమాస్ 'వార్' ఎఫెక్ట్

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి. వరుసగా నాలుగు రోజుల నుంచి బంగారం ధర ఏకంగా 10 గ్రాములకు రూ.1000 వరకు పెరిగింది. 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు సోమవారం రూ.200 మేర పెరిగింది. చెన్నైలో రూ.53,650, ముంబైలో రూ.53,350, ఢిల్లీలో రూ.53,500, కోల్‌కతాలో రూ.53,350, బెంగళూరులో రూ.53,500, కేరళలో రూ.53,350, వడోదరలో రూ.53,400, జైపూర్‌లో రూ.53,500, కోయంబత్తూరులో రూ.53,650, మంగళూరులో రూ.53,500, నాసిక్‌లో రూ.53,380, బళ్లారిలో రూ.53,500గా ఉన్నాయి. ఇక 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.220 మేర పెరిగింది. ఈ క్రమంలో దేశంలో ప్రముఖ నగరాల్లో రిటైల్ ధరలనుగమనిస్తే, చెన్నైలోరూ.58,530, ముంబైలో రూ.58,200, ఢిల్లీలో రూ.58,350, కోల్‌కతాలో రూ.58,200, బెంగళూరులో రూ.58,200, కేరళలో రూ.58,200, వడోదరలో రూ.58,250, జైపూర్‌లో రూ.58,350, కోయంబత్తూరులో రూ.58,530, మంగళూరులో రూ.58,200, నాసిక్‌లో రూ.58,230, బళ్లారిలో రూ.58,200 వద్ద కొనసాగుతున్నాయి. అదేవిధంగా విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.53,350లు ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.58,200లుగా కొనసాగుతున్నాయి. వెండి ధర కేజీకి రూ.500 పెరిగి రూ.75,500 వద్ద రిటైల్ విక్రయాలు కొనసాగుతున్నాయి.



# టాప్‌గేర్‌లో రిటైల్ వాహన విక్రయాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** సెప్టెంబరులో వాహన రిటైల్ విక్రయాలు 20 శాతానికిపైగా పెరిగాయి. పండుగ సీజన్ నేపథ్యంలో విక్రయాలు ఊపందుకున్నాయని వాహన డీలర్ల సమాఖ్య సోమవారం తెలిపింది. 2022 సెప్టెంబరులో 15,63,735 యూనిట్ల విక్రయాలు నమోదైనట్లు వెల్లడించింది. అవి గత నెలలో 20శాతం పెరిగి 18,82,071 యూనిట్లకు చేరినట్లు పేర్కొంది. దేశవ్యాప్తంగా 1,352 ఆర్‌టిఓ కార్యాలయాల నుంచి సమాచారాన్ని సేకరించినట్లు వెల్లడించింది. ద్విచక్ర వాహన విక్రయాలు వార్షిక ప్రాతిపదికన 22 శాతం పెరిగి 13,79,137 యూనిట్లకు చేరాయి. క్రితం యేడాది ఇవి 10,78,286 యూనిట్లుగా ఉన్నాయి. ప్రయాణికుల వాహన రిజిస్ట్రేషన్లు క్రితం యేడాది సెప్టెంబరులో 2,79,137 యూనిట్లుగా నమోదు కాగా, ఈ సారి అవి 19శాతం పెరిగి 3,32,248 యూనిట్లకు చేరాయి. కొత్త వాహనాల విడుదల కూడా విక్రయాలు పుంజుకోవడానికి దోహదం చేసినట్లు ఫాడా తెలిపింది. ట్రాక్టర్ల విక్రయాలు మాత్రం క్రితం యేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం సెప్టెంబరులో 10శాతం తగ్గి 54,492 యూనిట్లకు పడిపోయాయి. త్రిచక్ర వాహన విక్రయాల్లో 49శాతం వృద్ధి నమోదైంది. క్రితం యేడాది 68,937 యూనిట్లు అమ్ముడు కాగా, ఈ సంవత్సరం అవి 1,02,426 యూనిట్లకు చేరాయి. వాణిజ్య వాహన విక్రయాలు వార్షిక ప్రతిపాదికన ఐదు శాతం పెరిగి 80,804 యూనిట్లకు చేరాయి.



# వాణిజ్యం

## అరేబియా పెట్రోలియం షేర్ల పతనం

**ముంబై, అక్టోబరు 9:** అరేబియా పెట్రోలియం సోమవారం మార్కెట్లో ఎంట్రీ ఇచ్చింది. మార్కెట్లోకి షేర్లు 10.57 శాతం ప్రీమియం రేటును లిస్ట్ అయ్యాయి. అయితే సోమవారం బలహీన మార్కెట్లలో అరేబియా పెట్రోలియం షేర్లు రూ.77.40 వద్ద లిస్టయ్యాయి. అయితే తర్వాత కొద్దిసేపటికే ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో 4శాతం మేర క్షీణతను నమోదుచేశాయి. దీంతో ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ ప్లాట్‌ఫారమ్‌లో కంపెనీ షేరు ధర పడిపోయి రూ.74.25కి చేరుకున్నాయి. అరేబియన్ పెట్రోలియం ఐపిఓ మొత్తం 19.91 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. కంపెనీ ఐపిఓ రిటైల్ కోటా 23.19 రెట్లు, ఇతర కేటగిరీల్లో సభ్యత్వం 15.72 రెట్లు నమోదైంది. ఐపిఓ కోసం లాట్ పరిమాణాన్ని 2వేల షేర్లుగా కంపెనీ నిర్ణయించింది. ఎవరైనా ఇన్వెస్టర్ఇందులోపాల్గొనాలంటే రూ.1,40,000 కనీస పెట్టుబడిగా పెట్టారు. సెప్టెంబరు 25న తెరవబడి ఐపిఓ సెప్టెంబరు 27న ముగిసింది. ఈ క్రమంలో ఐపిఓ ధరను రూ.70గా కంపెనీ ప్రకటించింది. దీని ద్వారా కంపెనీ రూ.20.24 కోట్లను మార్కెట్ల నుంచి సమీకరించింది.

## ఇ-ఫ్యాక్టరీ ఎక్స్‌పీరియన్సెస్ లిస్టింగ్ అదుర్స్

**ముంబై, అక్టోబరు 9:** స్టాక్‌మార్కెట్లో సోమవారం ఇ-ఫ్యాక్టరీఎక్స్‌పీరియన్సెస్ ఐపిఓ ఎంట్రీ ఇచ్చింది. స్టాక్ మార్కెట్లో 53.33 శాతం ప్రీమియంతో ఐపిఓ ఎన్ఎస్ఇలో రూ.115 ధర వద్ద అద్భుతమైన జాబితాను నమోదుచేసింది. పైగా లిస్టింగ్ జరిగిన కొద్ది సేపటికే కంపెనీ షేర్లు 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరాయి. దీంతో కంపెనీ షేరు ధర రూ.120.75 స్థాయికి చేరుకుంది. ఇ-ఫ్యాక్టరీ ఎక్స్‌పీరియన్సెస్ ఐపిఓ సబ్‌స్క్రిప్షన్‌కోసం సెప్టెంబరు 27నుంచి అక్టోబరు 3 వరకు తెరవబడింది.ఐపిఓ కోసం ప్రైస్ బ్యాండ్ రూ.71 నుంచి రూ.75గా కంపెనీ నిర్ణయించింది. తాజా ఐపిఓ ద్వారా కంపెనీ 25.92 కోట్లకు చేరింది. దీని కోంస 34.56 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. ఐపిఓలో ఒక్కో లాట్ పరిమాణం 1600షేర్ల చొప్పున విక్రయించింది. అంటే ఐపిఓలో పాల్గొనాలంటే ఇన్వెస్టర్లు కనీసం రూ.1,20,000 పెట్టుబడిగా పెట్టారు. ఈ ఐపిఓకు మార్కెట్ల నుంచి అపూర్వమైన స్పందన రావడంతో 4 రోజుల్లో 80 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.7.38 కోట్లను సమీకరించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.